మేహపొడ అండ్ బొల్లి
ఎఱుపు, నలుపు, తెలుపు రంగుల గడ్డుచర్మవ్యాధులకు నమ్మకమగు చికిత్స
శ్యాటలాగ, సలహా ఉచితం:
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు కూడా లభించును.
జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
"భాస్కరాశ్రమము"
హెడ్ ఆఫీసు: గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి ఆఫీసు: చేర్యాల, జనగామతాలూకా.

స్థాపితము 1925 నెం. A 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101339

ఉల్బణమునకు
పెంటజ్ మాల్
(కెల్డోవా లేకుండా)
1. తీవ్రతను త్వరగా తగ్గించును.
2. వాడిన తర్వాత గుండెలో మంట పోటువుండదు.
3. క్రమంగా వాడినకొద్దీ జబ్బు తిరిగిరాదు.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (హైద్రాబాద్)
పోస్టు బాక్స్ నెం: 180
హైద్రాబాద్-1. (ఆం. ప్ర.)

సంపుటి: 14 సంచిక: 41 : : హైద్రాబాద్, ఆదివారం 12-2-1961 : : 8 పేజీలు: 10 నయాపైసలు

మధ్యప్రదేశ్‌లో ప్రవేశించిన బస్తర్ మహారాజాకు డిటెన్షన్

ఈయేడు కాంగ్రెస్ సంస్థా గత ఎన్నికల వాయిదా

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో కార్యవర్గానికి సిఫార్సు

జలంధర్, ఫిబ్ర 11

రానున్న జనరల్ ఎన్నికలదృష్ట్యా యీయేడాది సెప్టెంబరులో ప్రారంభమై జరుగవలసిఉన్న సంస్థా గతఎన్నికల్ని ఒక ఏడాదిపాటు వాయిదావేయాల్సిందిగా నేడిక్కడ ప్రారంభమైన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో కార్యవర్గానికి సిఫార్సుచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

నేడిసమావేశానికి ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలనుండి మాత్రం ప్రదేశ్ కార్యకర్తలు రాలేదు.

సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సమీక్షా ప్రసంగంతో ప్రారంభమైంది. శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికలకు అభ్యర్థుల్ని ఎన్నికచేసే వివిధపద్ధతులను వివరించారు.

కాంగ్రెస్ వాదులతో సంప్రదించి అభ్యర్థిని నిర్ణయించడమేకాక నిర్ణయమైన అభ్యర్థి విస్తృత ప్రజాభిమానం పొందినవాడై ఉండేట్లుగా కూడా చూడాలని శ్రీ శాస్త్రి తెలిపినట్లు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిఖలీ విలేఖరులకు చెప్పారు. అభ్యర్థులఎన్నికకుముందు కేంద్రఎన్నికలకమిటీ రాష్ట్రఎన్నికల కమిటీలకు చెందిన రెండుజట్ల పరిశీలకులు ఆయానియోజక వర్గాల్లో పరిస్థితుల్ని పరిశీలించి నివేదిక అందజేయాలనీ అవిఆధారంగా అభ్యర్థులనునిర్ణయించాలనీకూడా సూచించబడిందట. మొత్తానికి యీ నిర్ణయాల్ని ఖాయంచేసేది కేంద్రఎన్నికల కమిటీయే అయినప్పటికీ రాష్ట్ర కమిటీకి అభిప్రాయాలకు కూడా విలువఇవ్వబడుతుందని సాదిఖలీ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రజాసేవలో కల అనుభవం, పార్లమెంటరీ వ్యవహారంపట్లఅభిరుచి, సాంఘికార్థిక దృక్పథాలూకూడా ఆలోచించి అభ్యర్థుల్ని నిర్ణయించాలని భావించబడింది.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి సూచనల నిమ్మట చర్చ జరిగింది. ప్రతిపి. సి. సి యీ చర్చలో పాల్గొన్నది.

అభ్యర్థుల నిర్ణయంలో రాష్ట్ర ఎన్నికల కమిటీల అభిప్రాయాలకే అధిక విలువ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాల నుండి, సమితులు పరిషత్తులకెన్నికైన రాష్ట్ర కాంగ్రెసు వారితోను కాంగ్రెసేతరులతోనూ కూడా సమాలోచించి అభ్యర్థుల్ని నిర్ణయించాలని కొన్ని రాష్ట్రాలనుండి అభిప్రాయాలు వెల్లడించబడ్డాయి. ఈ సమస్యపై చర్చ సాయంత్రం కూడా కొనసాగించబడింది.

కామన్వెల్తులో దక్షిణాఫ్రికా రిపబ్లిక్

ఉండరాదని లిబరల్ పార్టీ అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 11

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ప్రభుత్వం కామన్వెల్తు సభ్యత్వానికై దరఖాస్తు పెడితే నిరాకరించాల్సిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ నేడు జరిగిన ఒక లిబరల్ పార్టీ సమావేశంలో తీర్మానం చేశారు.

నింబోలిఅడ్డాయందలి భారత్ టాఫీవర్క్స్ యజమాని, శ్రీ శ్రీకృష్ణ అయ్యర్ గృహంలో ఫిబ్రవరి 18 న శ్రీ సుబ్రహ్మణ్య సమాజాధ్వర్యమున మహా శివరాత్రి ఉత్సవం జరుపబడును. మహాన్యాసం, ఏకాదశరుద్రాభిషేకం మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 6-30 గంటలవరకు; ఆతరువాత అర్ఘ్యము, సహస్రనామార్చన, దీపారాధన రాత్రి 8 గంటలవరకు జరుగును. 8 గంటలనుండి రాత్రంతయు భజన జరుగుతుంది.

కటాంగా ప్రభుత్వంచే వదంతుల ఖండన

ఎలిజబెత్‌విల్లి, ఫిబ్ర 11

లుముంబాను, ఆతని అనుచరులిరువురను ఎక్కడో కాల్చివేయడానికిగానుపన్నాగంపన్ని కటాంగా ప్రభుత్వమే వారిని విడుదలచేసినట్లు పర్వడిన వదంతులు నేడిక్కడ ఖండింపబడ్డాయి. వారికోసం గట్టిగా వెతుకుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

నగరం నుండి త్రైమాసికజ్యోతిష పత్రిక

హైద్రాబాదు, ఫిబ్ర 11

శ్రీ ధన్వంతరి హెర్బల్ రిసెర్చ్ అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతిస్సాహితి మాజీ సంపాదకులు శ్రీ వేమూరి దక్షిణామూర్తి సంస్థతరఫున 'ఎస్టోహెర్బల్' త్రైమాసటిపత్రికను ఆంగ్లంలో హైద్రాబాదు నుంచి ప్రచురించుటకు సంపాదకుడుగాను, ప్రచురణకర్తగాను, యీ నెల 10 న హైద్రాబాదు నగరపోలీసు డిప్యూటీకమిషనరు ఎదుట డిక్లరేషన్ తీసుకొన్నారు.

ఈ త్రైమాసపత్రిక ఏప్రియల్ 1 న విడుదలచేయడానికిఆయన కృషి చేస్తున్నారు

శ్రీసోమయాజుల మృతికి వాటర్ వర్క్సు కార్మికుల సానుభూతి

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

హైద్రాబాదు వాటర్ వర్క్సు కార్మికుల సంఘ సభ్యులు యీ నెల 6 న సమావేశమై ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ కె. సోమయాజులు మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి ప్రకటించారు.

జగదల్ పూర్ వద్ద అరెస్టు

అవాంఛనీయ కార్యకలాపాల్లో పాల్గొకుండా జాగ్రత్తా చర్యలు: బస్తర్ అంతటా బందోబస్తు

భోపాల్, ఫిబ్ర 11

మధ్యప్రదేశ్‌లోని ఆదివాసి ప్రాంతం బస్తర్‌లోని జగదల్ పూర్ వద్ద నేడుబస్తర్ మహారాజా ప్రవీణ చంద్ర భంజ్ దేవ్‌ను పోలీసులు అరెస్టుచేసి ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉంచినట్లు ఇక్కడ ప్రకటించబడింది. ఆయన అభ్యంతరకర కార్యకలాపాల్లో పాల్గొకుండా యీచర్య గైకొనబడిందని ప్రకటనలో ఉంది.

బస్తర్ మహారాజాస్వస్థలం జగదల్ పూర్ సమీపంలోనే యీఅరెస్టు జరిగిందట. ఇటీవలగామధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలననుసరించి అవాంఛనీయ కార్యకలాపాల్లో పాల్గొకుండా మధ్యప్రదేశ్‌లోకి రాకుండా ఉండేందుకు బస్తర్ మహారాజు కటక్‌లో ఉంటూ వచ్చారు. కానిఆయన కటక్ నుండి బయలుదేరి జగదల్ పూర్ రాగానే యీఅరెస్టు జరిగింది.

గతమాసంలో కేంద్రహోంమంత్రి పండిత్ పంత్‌ను కలవాలని బస్తర్ మహారాజా ఢిల్లీవెళ్ళారు. అప్పటినుండి ఆయన స్వస్థలానికి రానేలేదు. మధ్యప్రదేశ్‌లో అడుగుపెడితే అరెస్టుచేస్తామన్న రాష్ట్రప్రభుత్వ ప్రకటనచూసి ఆయన తాను ప్రస్తుతానికి బస్తర్‌లోకి వెళ్ళనని కటక్ నుండి ప్రకటించి వున్నారు.

గత నవంబరులో బస్తర్ మహారాజా అవాంఛనీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున కొంతకాలం బస్తర్ జిల్లా విడిచి పోవలసిందిగా ముఖ్యమంత్రి కట్జునుండిసలహా పొందిఉన్నారు. తనతో చర్చలకు భోపాల్ రావాల్సిందిగాకూడా కట్జు కోరారు. కాని మహారాజా యీసలహాను పాటించలేదు. ఢిల్లీవెళ్ళి హోంమంత్రిని కలిశారు. బస్తర్ మహారాజా(80 సం॥) స్టేట్ అంశా కోర్టాఫ్ వార్డుఅధీనంలో ఉంది. దాన్ని విడుదలచేసి తన కివ్వాలని ఆయన డిమాండు చేస్తున్నాడు.

బస్తర్ అంతటా తగు బందోబస్తు కావించబడింది.

ఎలిజబెత్‌విల్లికి సమితి పరిశీలకులబృందం

లుముంబా అసలు వ్యవహారం పరిశీలించి రావడానికి ప్రయాణం

లియోపాల్డ్‌విల్లి, ఫిబ్రవరి 11

కాంగో మాజీ ప్రథమ ప్రధాని పాట్రిస్ లుముంబా నిర్బంధం నుండి పరారీఅయ్యాడన్నవార్తను గురించి, లేదా మరణించాడన్న వదంతిని గురించిగాని ఇతమిత్థమని తెల్సుకొనేందుకై యీవేళ ప్రత్యేక విమానంలో ఐక్యరాజ్యసమితి అధికారులజట్లు బయలుదేరి ఎలిజబెత్‌విల్లికి వెళ్లింది. ఈ జట్టులో ముగ్గురున్నారు. వీరికి సమితి లోని ఇథియోపియా దళాల కమాండర్ మెంఘాసు ఇయస్సు నాయకత్వం వహిస్తున్నాడు. వీరు రేపు ఎలిజబెత్‌విల్లి చేర్తారు.

సమితి ఉన్నతకార్యదర్శి హామర్షెల్డ్ నుండి అందిన ఆదేశాల ననుసరించి సమితిప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాల్ నేడు వీరిని పంపించారు.

దేశం అధోగతిపాలవుతుందనినెహ్రూ హెచ్చరించారు. కుల మత వర్ణ వర్గ విభేదాలను పోనాడి ప్రజలంతా కలిసి శ్రమించి సమాజానికొక రూపు దిద్దవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ఈ ఉదయమే విమానంలో ప్రధాని శ్రీ నెహ్రూ యీ ప్రారంభోత్సవం నిమిత్తం శ్రీమతి ఇందిరా గాంధీతో సహా పిలానీకి వచ్చారు.

మహిళల కోసం నాల్గు పాలిటెక్నిక్‌లు

మూడో ప్రణాళికలో స్థాపనకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు విద్యామంత్రి వెల్లడి

ఏలూరు, ఫిబ్ర 11

మూడో ప్రణాళికా సమయంలో మహిళల నిమిత్తం నాల్గు పాలిటెక్నిక్‌లను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్నయిక్కడ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రకటించారు.

నిన్న సెయింట్ థెరసా మహిళా కళాశాల వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ పట్టాభిరామారావు ప్రతి చోటా పురుషులతోపాటు అన్నిరంగాల్లోనూ స్త్రీలెందుకు వ్యవహరించ రాదని మహిళలు ప్రశ్నించడం కర్దు అనీ ప్రస్తుతం మహిళలు వైద్య, న్యాయ, గుమాస్తా రంగాల్లో అధికంగానే నియమింపబడుతున్నారనీ ఇతర వృత్తుల్లో కూడా మహిళల్ని ప్రవేశపెట్టడానికి ప్రతి బంధకాలేవీ ప్రభుత్వానికి కనిపించలేదని ప్రస్తావించారు.

అందుకనే సెక్రటేరియట్ కోర్సు, డ్రాఫ్టుమన్‌కోర్సు, రేడియో ఇంజనీరింగ్ నేర్పే పాలిటెక్నిక్‌లు స్త్రీల కోసం ఏర్పాటు చేయాలని నిర్ణయించామనీ విద్యామంత్రి యీ సందర్భముగా వెల్లడించారు. ఈ కోర్సులకు బయటికి పోయి తిరిగి పనిచేయవలసిన అవసరం ఉండదు. ఒక భవనంలోనే ఉండి మహిళలు కూడా పని చేయవచ్చు. అంత మాత్రాన స్త్రీలు ఏ వృత్తి విద్యా సంస్థలోనూ చేరరాదని నిబంధనలేదు. ఉదాహరణకు ఒక కేరళ బాలిక వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీలో చేరింది అని శ్రీ పట్టాభిరామారావు తెలిపారు.

శ్రీ పట్టాభిరామారావు నూతనముగా నిర్మించినకళాశాల భవనానికి ప్రారంభోత్సవం కూడా జరిపారు. మహిళలకు ఉన్నత విద్య అవసరమని ప్రభుత్వం గమనించినదని కూడా ఆయన ప్రస్తావించారు.

రిక్షావారిపై పోలీసువారి జులుం

ట్రేడ్ యూనియన్ వర్గాల్లో విమర్శలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

రిక్షా వాహకులు తమ వృత్తిని నిర్వహించుకొనుటలో రోడ్డు నిబంధనలను అతిక్రమించకున్నా వారిని పోలీసు సిబ్బంది రిక్షాలతో సహా రోడ్ల మీద ముందు సాగనీయకుండా ఆటంకాలు కల్పిస్తున్నదని దానిని కార్మిక సంస్థలకు చెందినవారు విమర్శిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ టి. అంజయ్య, జానాబ్ యం. యం. హాషిం ప్రభృతులు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో రిక్షా వాహకులపట్లనగరపోలీసుసిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఆలోచనారహితమైనదని, నిష్కారణంగా యీ వృత్తిమీద జీవిస్తున్నవారిని హింసించటమే కాక వారి సంపాదనకు అవరోధాలు కల్పించటంకూడ జరుగుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండాశరీర కష్టంమీద ఆధారపడిజీవయాత్రచేయడానికి యీవృత్తికి దిగినపేదలు తమ ఆర్జనడబ్బునుంచి తప్పనిసరిగా పోలీసు శాఖచే కోర్టులో ఆరోపించబడే అభియోగాల దృష్ట్యా మేజిస్ట్రేట్లువిధించే జరిమానాలకు ముడుపులు వినియోగించుకోవలసివస్తున్నది. నిజంగా యేరిక్షావాహకుడైనా నగరపోలీసు చట్టవిరుద్ధంగా ప్రవర్తించటమంటూ జరిగితే వానిపేరు వానిచే కట్టబడ్డ చాలాన్ మొదలైనవాటిని కోర్టులో గుర్తుగా దాఖలు చేయటం మంచిది. అంతేకానియీవిధంగా పోలీసుసిబ్బంది ప్రవర్తించినందువల్ల సమస్య పరిష్కారంకాదు. ఇది అమానుషచర్యగా పరిగణించబడుతుందని వారు హెచ్చరించారు.

నగరానికి అమెరికా రాయబారి బంకర్ రాక

హైద్రాబాద్, ఫిబ్ర 11

భారతదేశంలోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ 12 వ తేదీ ఆదివారం సాయింత్రం హైద్రాబాద్ వస్తున్నారు ఆ సాయింత్రమే ఆయన ముఖ్యమంత్రితో తేనీరు సేవిస్తారు. అమెరికా సమాచారగ్రంథాలయానికి వెళ్తారు. హైద్రాబాద్‌లో పనిచేస్తున్న టి. సి. ఎం. నిపుణుల్ని కూడా కలుస్తారు. మరునాడు ఢిల్లీ వెళ్తారు

హయాత్‌నగర్ గ్రామపంచాయతి ఎన్నికలు

హైద్రాబాద్, ఫిబ్ర 11

నవభారత గ్రంథాలయము లో యీఉదయం హయాత్‌నగర్ పంచాయతీకమిటి అధ్యక్ష ఉపాధ్యక్షుని ఎన్నికలు జరిగినవి. అందులో అధ్యక్షుడుగా శ్రీ బి. సుదర్శన రావు ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. నర్సింహ పోటీలేకుండా ఎన్నుకొనబడినారు.

దేశాభ్యుదయానికై భారతీయుల యాత్ర

సహకారంతో ఐక్యతతోపనిచేసి ప్రభుత్వ సహాయంతో ప్రజలు ముందంజ వేయాలని శ్రీ నెహ్రూ

పిలానీ, ఫిబ్ర 11

దేశాన్ని అభ్యుదయవంతం చేసేందుకు భారతదేశస్తులు 40 కోట్లమందీ కృషియాత్ర కావిస్తున్నారని ప్రధానినెహ్రూ ఇక్కడ బిర్లా విద్యాసంస్థ వజ్రోత్సవాల్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

ఈ లక్ష్యం కోసం దేశంలోని ప్రతి వారూ పురుషుడు, స్త్రీ, బాలురు అందరూ బుజం బుజం కలిపి ప్రయాణించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశంలో అభ్యుదయాన్ని సాధించేందుకు దేశస్తులందరికీ ఆహారం, వస్త్రం నివాసం, విద్యా, వైద్య తదితర సౌకర్యాలెన్నో కల్పించాల్సినబాధ్యత ఉన్నదనీ ప్రతివారూ సహకారంతో కృషిచేస్తేనేఅదిసాధ్యమని శ్రీ నెహ్రూ తెలిపారు.

సమస్యలకు పరిష్కార మార్గాలను పర్యవేక్షించ గలదంతే, చివరకు పరిష్కార సాధన మాత్రం ప్రజలచేతుల్లోని విషయం అని ఆయన అన్నారు. ప్రపంచం వేగవంతంగా నడుస్తున్నది. ఆ వేగాన్ని గమనిస్తూ మనమూ పోవాలి. లేకుంటే వెనుకబడిపోతాం.

తెలంగాణాలో 9 వేల గ్రామాలు కలవు. అందులో 8వందల గ్రామాలలో ద్వితీయప్రణాళికాంతానికి విద్యుదీకరణ జరుపబడనున్న వాటిలో ఈ మూడు గ్రామాలు చేర్చబడుటవల్ల ఇచటి ప్రజలు చాలా అదృష్టవంతులనీ, అందుకు స్థానిక గ్రామ కార్యకర్తల కృషి ఐ.ఎన్.టి.సి. అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి తోడ్పాటు ముఖ్యకారణమని ఆయన అన్నారు.

తొలుత తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి ప్రధాన అతిథియైన వక్తకులకు పరిచయంచేస్తూ వీరు రాష్ట్ర పి.డబ్ల్యు.డి. మంత్రిగావున్నప్పుడే ఈ గ్రామాలకు విద్యుదీకరణ పథకం ఆమోదింపబడినదనీ ఆయన కరుణాంతఃకరణవల్లనే ఈ మూడు గ్రామాలకు కరెంటు వచ్చినదన్నారు. తద్వారా నీటి పారుదల వసతులు లేని ఈ ప్రాంతం వారికి యెంతయో మేలుచేకూరినదన్నారు. ఈవిషయంలో అత్యంత కృషిసల్పిన కార్మిక ప్రియతమనాయకుడు శ్రీ జి సంజీవరెడ్డి కారణాంతరాలవల్ల ఇచటికి రాజాలనందుకు తన విచారాన్ని తెలిపారు.

తరువాత జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతమైన రామన్నపేట తాలూకాకుకూడా ఈ విద్యుదీకరణ పథకం అమలుపరచుటలో ప్రభుత్వం తగు శ్రద్ధవహించాలన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన పంచాయతీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసుసంస్థను బలపరచువిషయాన్ని విశదీకరించారు.

ఈ సమావేశానికి తొలుత మూడు గ్రామాల ప్రజలు శ్రీ కె.వి. నర్సింగరావుకు మేళతాళాలతో ఘనమైన స్వాగతమిచ్చారు. ఉపన్యాసాల అనంతరం శ్రీ పాండురంగం దళం "కిసాన్ బృందం" వారిచే బుర్రకథ చెప్పబడినది.

ఈ శుభసమయమున గ్రామప్రజలలోని ఉత్సాహాన్ని ఉత్తేజపరచిన జిన్నా వెంకటరెడ్డి, రఘునాథపురం రాఘవరెడ్డి, చల్లూరు విఠల్ రెడ్డి గార్లను శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి అభినందించారు.

కొత్తగా విద్యాసంస్థలు తెరువవద్దని శ్రీ పి. వి. జి. రాజు సలహా

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

దేశంలో విద్యాప్రమాణాలు పటిష్టం కావలసిన అవసరాన్ని పేర్కొంటూ త్వరపడి కొత్తకళాశాలలు, పాఠశాలలు నెలకొల్పే పక్షంలో అది ఆత్మహత్యావిధాన మనిపించుకొంటుందని రాష్ట్ర వైద్య ప్రజారోగ్య శాఖల మంత్రి శ్రీ పి.వి.జి. రాజు నేడిక్కడ వెల్లడించారు.

ఆరోగ్యశాఖామంత్రి నేదురిద్రుశాస్త్రి వాణిజ్య కళాశాల దినోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ యింకా యిలా అన్నారు. కొత్తగా పాఠశాలలు, కళాశాలలు యింకా ప్రారంభించబడితే వాటికొరకు పెద్దపెద్ద మొత్తాల ద్రవ్యం ఖర్చుఅవుతుంది. ఇదిఖర్చుతో కూడుకొన్న వ్యవహారం. అంతేకాకదీనివల్ల మంచికన్నా చెడేయెక్కువగా కనుగూడేఅవకాశాలు కనవడుతున్నాయి అంచేమనం కోరుకొంటున్నవిద్యాప్రమాణాలు పడిపోవడానికి ఆస్కారమేర్పడుతుంది. దానివల్ల అనేక అనర్థాలు చుట్టుకొంటాయి. కనుక కొత్త విద్యా సంస్థలు తెరవాలనే ప్రతిపాదనను పూర్తిగా విరమించుకొని రాగల (చెడు) అనారోగ్యం వాతావరణాన్ని శాశ్వతంగా నిరోధించాలని కోరుతున్నాడన్నారాయన. విద్యాసంస్థలలో రోజే రోజే విద్యార్థుల సంఖ్య యెక్కువగా వున్న కారణాన యిబ్బందులేమైనా యేర్పడితే వాటిని తొలగించుకోవడానికి పిప్పుపద్ధతి ప్రకారం తరగతులు నిర్వహించటం శ్రేష్ఠం. దీనివల్ల కొత్తగా సంస్థకు భవనాలు కట్టవలసిన బాధ తొలగిపోతుంది. సంస్థా నిర్వహణకు సంబంధించిన అదనపు ఖర్చులు తప్పించుకోవడానికి వీలేర్పడుతుందని శ్రీ పి.వి.జి. రాజు సలహా యిచ్చారు.

విదేశాలలోని అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యా సంస్థలలో యెక్కువ గంటలకాలంపనిచేసి విద్యార్థులకు విద్యాబోధ చేయటం కర్దు. వారావిధంగా విద్యాబోధనలో పరాకాష్ఠ నందుకొంటున్నారు.

మైసూరులో నేడు అమలులోఉన్న వైద్యశాస్త్రమునకుసంబంధించినస్వల్ప కాల శిక్షణాకేంద్రాలు లాంటివి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలన్నఆలోచన ప్రభుత్వదృష్టిలోకి రాలేదంటూ యీప్రత్యేక శిక్షణాకేంద్రాలవల్ల విముఖత తెలుపుతూ యిప్పుడు రాష్ట్రంలో 7 వైద్య కళాశాలలున్నాయని ప్రతిదానిలోను ప్రతియేడాది 850మందికి ప్రవేశంకల్పించబడుతోందని ప్రకటించారాయన. సభకుముందు ఆంధ్రాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎ. శ్రీనివాసన్ అతిథులకుమంత్రికి స్వాగతంచెప్పారు.

నదీజలాల వివాదం: న్యాయం చేకూరగలదు

మంత్రి శ్రీ అల్లూరి ఆశాభావం: రామపాద సాగర్ ప్రాజెక్టు విరమింపబడలేదనికూడా ప్రకటన

రాజమండ్రి, ఫిబ్ర 11

1951 ఒప్పందం ప్రకారం కృష్ణా-గోదావరీ నదీజలాల వినియోగంపట్ల పంపిణీ వివాదంలో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయము చేకూరగలదన్న ఆశాభావాన్ని రాష్ట్ర పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ వెల్లడించారు.

ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్ట నిర్మాణానికి మూల పురుషుడయిన సర్ ఆర్థర్ కాటన్ స్మారార్థం నిర్మింపబడనున్న కాటన్ భవనానికి గురువారంనాడు శంకుస్థాపన చేస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు 1951 ఒప్పందం ప్రకారము నీటి పంపిణీ విభాగం ఆయా ప్రాంతాల ప్రదేశాల అవసరాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే జరిగిందిగాని భాషారాష్ట్రాలనిర్మాణందృష్ట్యా కాదని అన్నారు.

గోదావరిపై రామపాదసాగరు ప్రాజెక్టును ప్రభుత్వం వదులుకోలేదనికూడా శ్రీ అల్లూరి తెలిపారు. తగు ధన సంపత్తిచేకూరినప్పుడు ఈ ప్రాజెక్టు చేపట్టబడుతుందన్నారు. రామపాదసాగరు ప్రాజెక్టు వలన ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పెరుగుతూ దేశానికి ధాన్యం సప్లయిచేయగల పరిస్థితి వలన, ముఖ్యంగా బ్రహ్మాండముగా జరుగవలసిఉన్న దానిఖర్చు కేంద్రమే భరించగలదు కనుక రామపాదసాగరు ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా చేపట్టబడాలని కూడా ఆయన పేర్కొన్నారు.

దేశంలోని కొరత ప్రాంతాలకు యిప్పుడు ఆంధ్రప్రదేశ్ 6 లక్షల టన్నుల ఆహార ధాన్యాల్ని సప్లయి చేస్తున్నది.

సర్ ఆర్థర్ కాటన్‌కు శ్రద్ధాంజలి సమర్పిస్తూ శ్రీ అల్లూరి గోదావరి ఆనకట్ట తలుపులఎత్తు హెచ్చించే విషయమై నిపుణుల సలహాలు గ్రహించాలని కాటన్ చెప్పి ఉన్నారన్నారు.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. ధవళేశ్వరం బారేజీ రెడింగ్ ఇంజనీయరు శ్రీ కె.వి. శ్రీనివాసరావు స్వాగతం పలికారు.

'సహకార సంస్థలలోని స్వార్థపరులను తరిమివేయాలి'

శ్రీ జె. వి. నర్సింగరావు అభిభాషణ

(మా. వి.)

గౌరాయపల్లి, ఫిబ్ర 11

భువనగిరి తాలూకా, ఆలేరుబ్లాకులోని గౌరాయపల్లి, చల్లూరు, రఘునాథపురం గ్రామాలలో విద్యుదీకరణ ఉత్సవాలకు రాష్ట్ర పి. డబ్ల్యు. డి, మాజీమంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు ప్రారంభోత్సవం చేశారు. ఆయన ఆ సందర్భంలో మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణతో ప్రజాస్వామ్యం అతరాలా పల్లెపల్లెలో నెలకొల్పబడినదనీ తద్వారా గ్రామసీమల్లో వేరుతన్నుకపోయిన వంశపరంపరగా సంక్రమించే గ్రామ పెత్తందారీతనం అంతరించిందనీ అన్నారు; అయినా కొందరు స్వార్థపరులు అభివృద్ధి నిరోధకులు కాంగ్రెసునంసలోనుసహకారసంఘాల ముసుగువేసుకొన్న ప్రజా సంస్థలలో ప్రవేశించుటవల్ల వీద ప్రజానీకం అట్లే ఆయా సంస్థల ద్వారా ఆశించినంత పరిణామాన్ని పొందలేక పోవుచున్నారనీ కాబట్టి ప్రజలే అట్టివారిని ఆయా పదవుల నుండి వైతన్యమూర్తితో తరిమివేయాలన్నారు.

వైజాం కాలంలో తనబోటి వారు కూడ ఉన్నతోద్యోగాలకై ప్రయత్నించినప్పుడు ఉన్నత వంశానికి చెందినటుల సర్టిఫికేటు కావలసివచ్చేదని చెప్పుతూ అట్టియిబ్బందులు యిప్పుడేవి లేవన్నారు. ఈ రోజులలో కష్టపడి చదివినవారు ఏకులానికి చెందినవారైనా పైకిపోవుటకు అవకాశం కలదన్నారు. ఇందుకు ప్రబల నిదర్శనం విద్యావంతుడైన ఒకహరిజనుడు మన రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావడమే నన్నారు. ప్రతియొకరు కష్టించి పని చేసినవాడే మన దేశం, మన ప్రజలు అభ్యున్నతి పొందగలదని శ్రీ జె. వి. నర్సింగరావు అన్నారు.

హైద్రాబాద్ పురపాలక సంఘం

ప్రత్యేక సంఘాలకు లైసెన్స్ ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

హైద్రాబాద్ పురపాలక సంఘ ప్రత్యేక సంఘములు క్రమపద్ధతిన నిర్వహింపబడుటకై లైసెన్స్ చేయబడినవి.

ప్రతి ప్రత్యేక సంఘములో 16గురికన్నా హెచ్చు సభ్యులుండరు. ఏ కౌన్సిలర్ కూడా రెండికన్నా హెచ్చు ప్రత్యేక సంఘాలందు ప్రాతినిధ్యం వహించ వీలులేదు. ప్రత్యేక సంఘముల కమిటీ ఒక సంవత్సరము మాత్రమే ఉంటుంది. ఏ కారణము చేతనైనా ప్రత్యేక సంఘములో ఖాళీ యేర్పడినచో వీలైనంత శీఘ్రముగా ఆ స్థానములో వేరే కౌన్సిలరును నియమించుట జరుగుతుంది. అలా నియుక్తుడైన కౌన్సిలర్ ఎవరి స్థానములో నియమించబడునో వారి పదవీ కాలమువరకే ప్రాతినిధ్యంవహిస్తాడు. ప్రతి ప్రత్యేక సంఘము యొక్క మొదటి సమావేశమునకు తేది, సమయము, స్థలము కమిషనరుచే నిర్ణయింపబడుతుంది. అట్టి తేదీన సమావేశము యేకారణముచేతనైనా జరుగకున్నచో కమిషనర్ వేరొక తేదీని నిర్ణయిస్తారు. ఆ తర్వాత ప్రత్యేక సంఘాధ్యక్షులు, వారు లేకున్న ఉపాధ్యక్షులు ప్రతి మాసములో కనీసము ఒక సమావేశమును యేర్పాటుచేసుకోవచ్చును. ప్రత్యేక సంఘ సమావేశమునైనా కమిషనర్, మేయర్, సగముకన్న తక్కువ కాని సభ్యులు ప్రత్యేక సంఘాధ్యక్షులను అభ్యర్థించి ఏర్పాటు చేయవచ్చును. సగముకన్నా తక్కువ సంఖ్యలో సభ్యులున్నచో ప్రత్యేక సంఘ కార్యక్రమాలను సాగించ వీలులేదు. కోరం లేక యే సమావేశమైనా వాయిదా పడినచో ఆ సమావేశములో అసంపూర్తిగా వదలిన విషయాలు వచ్చే సమావేశంలో పరిశీలించబడాలి. దానిలో కూడ కోరం లేకున్నచో మూడవ సమావేశంలో కోరంతో నిమిత్తం లేకుండా విషయాలను నిర్ణయించవచ్చు.

గత సంవత్సరము అక్టోబరు 30 న ఏర్పాటు చేయబడిన అన్ని ప్రత్యేక సంఘాలు వసూల వారంభించినవి.

వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ రంజిత్‌సింగ్, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వి. వెంటయ్య; అక్కౌంట్స్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ కె. ఆర్. అబ్బయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ వీరేశం; విద్య, ప్రచార సంఘాధ్యక్షులుగా శ్రీ శంకర్‌సింగ్ వర్మా, ఉపాధ్యక్షులుగా శ్రీమతి ఆశాదేవి ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

ఛార్టర్డ్ బ్యాంకుకు అనుబంధించబడినది.

అధికారము పొందిన మూలధనము రు. 1,00,00,000

చందా మూలధనము రు. 60,00,000

చెల్లించబడిన మూలధనము రు. 45,50,000

రిజర్వుఫండ్- రు. 1,08,00,000

హెడ్ఆఫీసు: కలకత్తా

14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్

హైదరాబాద్ ఆఫీసు :- జవహర్‌లాల్ నెహ్రూరోడ్,

అన్ని విధములైన బ్యాంకు వ్యాపారములునిర్వహించబడును. ఇండియా అంతట బ్రాంచీలు మరియు ప్రపంచములోని ముఖ్య పట్టణములలో ప్రతినిధులు కలరు.

ఎమ్. జె. మాక్‌లారెన్ జనరల్ మేనేజర్.

SABA.

నేడే చూడండి:

రాజశ్రీ ప్రొడక్షన్స్:

శాంతి నివాసమ్

నాగేశ్వరావు, రాజసులోచన, రేలంగి.

జగత్ టాకీస్

సైదాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30.

రేపు 4 ఆటలు: 2-30, 6-0, 9-30

రాత్రి 1-0 గం॥ ప్రత్యేకఆట.

శార్వరి సం॥ మాఘ బ॥ ద్వాదశి రా. 12-19 పూ.మా. రా. 3-45 ప.వ. 2-49 మొ: 4-15 వరకు
(శాలివాహన శకము 23-11-1882)
12-2-1961 ఆదివారము
శార్వరి సం॥ మాఘ బ॥ త్రయోదశి రా. 8-51 ఉ.పా. రా. 1-0 ఉ.వ. 10-50 మొ: 12-15 వరకు తె.వ. 4-32 మొ: 5-57 వరకు
మహాశివరాత్రి
(శాలివాహన శకము: 24-11-1882)
13-2-1961 సోమవారము
శార్వరి సం॥ మాఘ బ॥ చతుర్దశి సా. 5-15 శ్రవణం రా. 10.9 రా.వ. 1-41 మొ: 3-6 వరకు
(శాలివాహన శకము: 25-11-1882)
14-2-1961 మంగళవారము

"కుడువక పెట్టక కూడుడు కడు నెక్కుడు గూర్చి నట్టి కనకముఁ గొలుచుం బుడమిపతి ధర్మ కృతులకు నిడునది సగముగొని మేది నీశ్వర వర్యా."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 12 ఆదివారము

మన దేశములో జన పరిగణన

మన దేశములో జనపరిగణన కార్యక్రమము ప్రారంభమైనది. మూడు వారాలలో యీ పని పూర్తి కాగలదు. ప్రపంచములో మిక్కిలి యెక్కువ జనాభాగల దేశాలలో భారత దేశము గణనీయమైనది. అందుచేత యీ జనపరిగణన ప్రపంచములో భారీయెత్తున జరుగు జన పరిగణనలో ప్రధానమైనది. ఈ జనపరిగణన ఫలితాలు కొద్ది కాలములో ప్రకటితము కాగలవు. ఈ ఫలితాలు భారతదేశ జనాభా మరియు తత్సంబంధమైన సమస్యలకు మంచి దర్పణముగా నుండగలదు.

మన దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత జరుగు జనాభా వివరాల సేకరణలో యిది రెండవది. ఇప్పటికి పది సంవత్సరాల క్రింద అనగా 1951 సంవత్సరమున మొట్ట మొదటి పర్యాయము స్వతంత్ర భారతములో జనపరిగణన జరిగి యుండెను. దాని ఫలితమైన వివరాలే యిప్పుడు మనకు ఆధారములై యున్నవి. ఇంగ్లీషువారు మన దేశమును పాలించిన సందర్భమున ప్రతి పదిసంవత్సరాల కొక పర్యాయము జనాభా వివరాలు సేకరింపబడుచుండెను. కాని ఆ కాలములో ప్రజలు యీ విషయమై యెక్కువ శ్రద్ధాసక్తులను ప్రకటించుట జరుగలేదు. తత్ఫలితముగా కొన్ని లోపములుగూడ జరిగియుండ వచ్చును కావున మనము యీ జన పరిగణనపట్ల యీనాడు అశ్రద్ధ వహించుట మంచిదికాదు; సరియైనవివరాలు తెలుసుకొన వలసిన అవసరము యీనాడు యెంతయో కలదు. అందుచేత యీ జనాభాలెక్కల సేకరణలో ప్రభుత్వానికి ప్రజల నుండి సంపూర్ణ సహకారము లభించగలదని ఆశించుచున్నాము.

ఈ జన పరిగణన చాల క్లిష్టమైన, అతిముఖ్యమైన కాలములో జరుగుచున్నది. త్వరలోనే మన దేశములో మూడవ పంచవర్ష ప్రణాళిక పథకాల అమలు ప్రారంభము కానున్నది ఇందు కొరకు వివిధ ప్రాంతాలలోని జనాభా వివరాలు, విశేషాలు మనకు సరిగా అందుబాటులో నుండవలసి యుండును. ఇందు వలన మనము యెదుర్కొనవలసిన సమస్యల సరియైన స్వరూపమును నిర్ణయించు కొనుటలో మంచి సదుపాయము కలుగగలదు. ఈ సమస్యల స్వరూపమును నిర్ణయించి, వాని పరిష్కారమునకు ప్రయోజనకరము కాగల యీ జన పరిగణనకు అంతర్జాతీయముగా గూడ ప్రాధాన్యము కలదని చెప్పవచ్చును. విదేశాలకు మన ఆర్థికాభివృద్ధి సమస్యలు చక్కగా యీ జనపరిగణన వలన వెల్లడి కాగలవు. కావున ఏని ప్రాధాన్యము యెన్నియోరెట్లు అతిశయించు చున్నది.

ఈ జన పరిగణన ఫలితముగా మన దేశములోని జనాభాలో స్త్రీ పురుషుల సంఖ్య మరియు దాని నిష్పత్తి మొదలైన వివరాలు వెల్లడికాగలవు. మన దేశములో చదువుకున్న వారిసంఖ్య నిరుద్యోగుల సంఖ్య వివిధ వృత్తులను అవలంబించు వారి సంఖ్య, యీ జన పరిగణన తెలియజేయగలదు. అంతేకాదు, యీనాడు మన దేశములో వృత్తి విద్యా వ్యాప్తికి అపారమైన అవకాశాలు గలవు. సాంకేతిక నిపుణుల సంఖ్యావివరాలను మనము తెలుసుకొని, మన అవసరాలకు అనుగుణముగా భవిష్యత్తులో వృత్తి విద్యావ్యాప్తి పథకాలను అమలు జేయవలసి యుండును. అందుచేత, యీ జనపరిగణన మన దేశములోని సాంకేతికనిపుణులకు సంబంధించిన సమగ్ర వివరాలను తెలుసు కొనుటకు చక్కగా ఉపయుక్తము కాగలదు. నివాస సౌకర్యాలు మొదలైన వివరాలను గూడ యీ జన పరిగణన ద్వారా తెలుసుకొన వచ్చును. గడచిన దశాబ్దములో మన జనాభా పెరుగుదల స్వరూపము యిందువలన మనకు తెలియగలదు. ఈ విధముగా యీ జనపరిగణన మిక్కిలి ఉపయోగకరమైన కార్యము కావున ప్రజలందరును యీ వివరాల సేకరణ కార్యక్రమానికి సంపూర్ణముగా తోడ్పడి, సరియైన-సమగ్రమైన వివరాలు తెలుసుకొనుటకుసంపూర్ణముగా సహకరించగలరని ఆశించుచున్నాము.

హుబ్లీ నడివీధిలో వ్యాపారి హత్య

హంతకుల పలాయనం

హుబ్లీ, ఫిబ్రవరి 11

ఒక ధార్వాడ్ వ్యాపారిని నిన్న పట్టపగలు నగర నడివీధిలో కొందరు అపరిచిత వ్యక్తులు కాల్చి చంపి పలాయనం చిత్తగించారు. పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ హెచ్. ఎస్. కృష్ణారావు యీ విషయమై అన్వేషిస్తున్నారు.

బ్రిటిష్ డీసెల్ ట్రాక్టరు

మదరాసులో తయారు చేసే ఏర్పాటు

లండన్, ఫిబ్రవరి 11

ఇంగ్లండ్‌లోని మాసీ - ఫెర్గూసన్ లిమిటెడ్ శాలూకు డీసెల్ ట్రాక్టర్లను శంచియమ్ (మదరాసు దేశవలో)లోని ట్రాక్టర్-ఫారను ఎక్విప్‌మెంట్‌పై లిమిటెడ్‌తయారుచేసేందుకు లైసెన్సు ఇచ్చారు. ప్రారంభములో మీడియమ్ హార్సు పవర్ ఎం. ఎస్-35 రకం సాలుకు 8,500 ట్రాక్టర్లను తయారు చేస్తారు. ఇందుకు కొత్తగా ఆధునిక సౌకర్యాలకు కర్మాగారము నిర్మిస్తారు. రెండు మూడు సంవత్సరాలలో - అన్న దేశములోనే తయారైన భాగాలతో ట్రాక్టర్లు తయారవుతయ్. దాదాపు 8,00 మందికి ఈ పరిశ్రమలో ఉద్యోగాలు దొరుకుతవి.

లుముంబాచనిపోయాడనిప్రకటించేందుకు ఇదినాటకమా?

పరారీ వార్తపై సమితి కార్యదర్శికి లేఖవ్రాస్తూ పది రాజ్యాల సందేహం

న్యూయార్క్, ఫిబ్ర 11

ఐక్య రాజ్య సమితిలోని పది రాజ్యాల ప్రతినిధులు నిన్ననొక పత్రాన్ని సమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డుకు అందజేస్తూ లుముంబా పరారీ అయ్యాడన్న వార్తపట్ల తమ అవిశ్వాసాన్ని వెల్లడించారు.

లుముంబా పరారీ అయ్యాడని కావాలని ఒక వార్త పుట్టించినట్లుగా వారు భావిస్తూ బహుశా లుముంబా చనిపోయాడని ప్రకటించడానికి ముందు అడబడుతున్న నాటకమని పేర్కొన్నారు. లుముంబాను హత మార్చి ఉన్నట్లయితే ఆ సంఘటన కాంగోపై తీవ్ర ప్రభావాన్ని చేస్తుందని అక్కడ సమితి కార్యక్రమాలకు భంగం వాటిల్లుతుందనీ వీరు హెచ్చరించారు.

ఈ పత్రంపై సంతకాలు చేసిన రాజ్యాలు ఇవి: సిలోన్, ఘనా, గినియా, ఇండియా, ఇండోనేషియా, లిబియా, మాలి, మొరాకో, యుఏఆర్, యుగోస్లావియా.

లుముంబా, బువా చేరాడా?

కటాంగా నుండి తప్పించుకున్న లుముంబా తన అనుచరులతో కివూ రాష్ట్రంలోని ప్రధాననగరం బుకావా చేరాడని యుగోస్లావియా అధికార పత్రిక లో బ్యా ప్రకటించింది. కివూ రాష్ట్రం ప్రధాన నగరం బుకావా కటాంగాకు ఉత్తరంగా తెల్లియం ధర్మకర్తృత్వ ప్రాంతం రువాండా ఉరుండి సరిహద్దులకు సమీపములో ఉంది.

చేవెళ్ళ ఉన్నత పారిశ్రామిక సంఘం

నూతన కార్యవర్గం

చేవెళ్ళ, ఫిబ్రవరి 11

తేది 19-10-60 నాడు మహాసభ జరిగి యుండెను. అట్టి మహాసభలో కార్యవర్గం యెన్నుకోబడి యుండెను. ఈ కార్యవర్గం చట్టరీతిగా జరుగ తేదని గోలకొండ పత్రికలో ప్రకటన చేసిరి. కార్యాయి మొదలుపెట్టిన మాతన కార్యవర్గమువారు. మాజీ కార్యవర్గము యొక్క తప్పులను రుజువు పరుచుటకు సహకార సంఘముల డిప్టి రిజిస్ట్రార్ గారితో సంప్రదింపులు జరిపిరి. అప్పుడు నూతనకార్యవర్గము దరఖాస్తు ప్రకారముగా తేది 30-10-60 నాడు శ్రీ డిప్టి రిజిస్ట్రార్ చట్టం ప్రకారం విచారించుటకు ఇ. వి. అనంతాచారి(సబ్ రిజిస్ట్రార్)ను నియమించెను. ఎసిస్టయిరీ ఆఫీసర్ గారు సంఘమునకు యెన్ని యోసార్లు వచ్చి లెక్కలను పరిశీలించి, నూతన కార్యవర్గం వారిని మాజీ కార్యవర్గ సభ్యులను అందరిని పిలిపించి సమాధానములు తీసుకొని, చట్టప్రకారముగా మాజీ కార్యవర్గము వారు నడువలేదని డిప్టి రిజిస్ట్రార్ ఆర్డర్ నెంబర్ 8918/60 తే 9-12-60 అనుసరించి తేది 21-12-60 న నోటీసులు సభ్యులకు పంపి స్పెషల్ జనరల్ బాడీ 8-1-61 నాడు జరుపుటకు నిశ్చయించి ఆరోజు సబ్ రిజిస్ట్రార్ ఇ. వి. అనంతాచారి వి. శాం. గారి సముఖమున జాలగూడెం తిర్మలి అనంతయ్య సభాధ్యక్షుల అధ్యక్షతలో నూతన కార్యవర్గము యెన్నుకొనబడినది.

శ్రీ యుతులు యం జంగయ్య అధ్యక్షులుగ, పోతుగల్ భీమయ్య ఉపాధ్యక్షులుగ, భీర్ల రామయ్య కార్యదర్శిగ, దండు భీమయ్య కోశాధికారిగ, కవ్వగూడెం రాములు, రంగకిష్టయ్య, ఓటిని వెంకయ్య, దాసరి వెంకయ్య, భీర్ల మల్లయ్య సభ్యులుగ ఎన్నుకోబడినారు.

కంబళ్ళపల్లివద్ద ఉదజని బెలూను పరికరాలు

పారాచ్యూట్ ద్వారా దిగినవైనం

మహబూబాబాద్, ఫిబ్ర 11

ఉస్మానియా యూనివర్సిటీ అవరణమునుండి ఇటీవల ప్రధాని శ్రీ నెహ్రూ సమక్షములో కాస్మిక్ కిరణాలకు సంబంధించిన పరిశోధనల నిమిత్తము విడుదల చేయబడిన ఉదజని బెలూనులోని పరికరాలు రంగుల పారాచ్యూట్ ద్వారా ఇక్కడికి 8 మైళ్ళ దూరానగల కంబళ్ళపల్లివద్ద నేలకు దిగాయి. నిన్న సాయంత్రము యీ పరికరాలను ఫారెస్టుగార్డు ఒకరు జాగ్రత్తచేసి రేంజి ఆఫీసర్‌కు అందజేశాడు. వరంగల్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ శ్రీ బాబు వాటిని హైదరాబాదు పంపారు.

పి.సి.సి. అధ్యక్ష, కార్యవర్గుల సదస్సు

జలంధర్‌లో ప్రారంభం

జలంధర్, ఫిబ్రవరి 11

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శుల 2రోజుల సదస్సు నేటి ఉదయం ఇచట లాయల్‌పూర్ ఖాల్సా మహిళా కళాశాల వసతి గృహంలో ప్రత్యేకంగా నిర్మించబడిన పామియానాలో ప్రారంభింపబడినది

వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు చాలా మట్టుకు గత రాత్రిరాయిచటికి చేరుకున్నారు. రాత్రి రావారు నేటి ఉదయం వచ్చారు. వే ఉదయం వచ్చినవారిలో కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ఒకరు.

భావనగర్ తీర్మానాలను అమలు పరచుట, రామన్న సాధారణ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యక్రమం నేటి సమావేశపు ఎజెండాలో ముఖ్యంగా చర్చించబడినవి. భావనగర్ లో కాంగ్రెస్ అధ్యక్షులు 10 యేండ్లు పదవిలో నున్నవారు యువకులకు స్థానం కల్పించాలని చేసిన సూచన కూడ యిచట చర్చించబడగలదు. వచ్చే సాధారణ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించేందుకు శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి నిపేక్షకుడు సమర్పించ నున్నట్లు తెలియుచున్నది. శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన జాతీయ సమైక్యతా సంఘం పంపించు నివేదికకూడ ఇచట చర్చలోకి రాగలదట.

ఎలెన్‌రాయ్ హత్యోదంతం

ఖాట్మాండులో మరో నేరస్తుని అరెస్టు

ఖాట్మాండు, ఫిబ్ర 11

శ్రీమతి ఎలెన్ రాయ్ హత్య సందర్భంలో భారత పోలీసులచే కోరబడుతున్న సురేష్‌చంద్ర ఛేత్రా అను హంతకుని నిన్న ఉదయం నేపాల్ పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ ఛేత్రా, డెహ్రాడూన్ లో విద్య నభ్యసిస్తున్న భారతీయుడు ఎలెన్ రాయ్ హత్య సందర్భంగా అవసరమైన నేరస్తులిద్దరిలో ఒకడు మరో వ్యక్తి యీవరకే అరెస్టు కాబడ్డాడు

పశ్చిమ బెంగాల్ మంత్రి మండలిపై అవిశ్వాస తీర్మానం ఓటమి

కలకత్తా, ఫిబ్ర 11

నిన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో 4 గంటల చర్చ అనంతరం మంత్రివర్గంపై తేబడిన అవిశ్వాస తీర్మానం ఓటింపబడింది.

పాకిస్తాన్‌కు తెరు కారిని మార్పిడి కావించే సమస్యపై యీ అవిశ్వాస ప్రతిపాదన తేబడింది. తీర్మానంపై ఓటింగ్ గైకొనగా ప్రతికూలముగా 158 ఓట్లు, అనుకూలముగా 19 ఓట్లు వచ్చాయి.

అడ్డగూడూరులో వడగండ్లవర్షం

దాదాపు రు. 78 వేలపంటనష్టం

రామన్నపేట, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి 8 న వగలు 8 గంటల సమయమున అడ్డగూడూరు సర్కిల్ గ్రామాలలో గాలి వర్షంతో కూడుకొనిన పెద్దపెద్ద రాళ్ళు పడి వరిపైరు మరియు రబ్బి పంటలు పూర్తిగా ధ్వంసం అయిపోయినవి. ఇదే ప్రకారము ఈ గ్రామములో దాదాపు 250 ఎకరములలో సేద్యము కాబడిన వరిపైర్లు, మరియు రబ్బి పంటలు పూర్తిగా ధ్వంసం అయిపోయినవి. ఇట్టి పంటల యొక్క అంచనా 78 000/- రూపాయిలవరకు వుంటుంది. ఇదియునుగాక పండ్ల తోటలు పూత, పిందెతోసహా నేలమట్టం అయిపోయినవి. ప్రభుత్వం వెంటనే ఆదుకొని వీరరైతు ప్రజానీకమునకు ఆర్థికసహాయం చేయాలని రైతులు ఒక విజ్ఞప్తి చేశారు.

వేములవాడకు ప్రత్యేక బస్సులు

హైదరాబాదు, ఫిబ్ర 11

మహాశివరాత్రిసందర్భంగా వేములవాడలో జరుగు శివరాత్రి మేలాలో పాల్గొను యాత్రికుల సౌకర్యార్థము ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ కరీంనగర్, రామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్లాలనుండి వేములవాడకు ప్రత్యేకబస్సులను నడుపుటకు ఏర్పాట్లు చేసినదని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనబడినది.

క్రీనీడల క్రింద

నిజంకాని (అ)సత్యాలు

★

పూర్వకాలంలో రాజులు వారి మంత్రులు ప్రజాభిప్రాయాన్ని గ్రహించేందుకై రాత్రిళ్ళు మారు వేషాలు వేసుకొని తిరిగే వారని, ఏవేవో కథలు ఉన్నట్టే, ఈ రోజుల లో గూడా ప్రజానురంజకత్వాన్ని పాటించడానికయి కొందరు మంత్రులు (వగలు) వేషాలలో తమను ఇతరులు గుర్తు పట్టడానికి వీలులేని విధంగా తిరిగారని వారి అనుభవాలు ఇలా ఉన్నాయని ఒక గూఢచారి చిత్రిస్తున్నాడు:

ఒకానొక రాష్ట్రఆహారమంత్రికి ధరలు తగ్గుముఖంలో ఉన్నాయని, అధికార్లు అందచేసే వివరాలు ఎంత వరకు నిజమో తెలుసుకోవాలని బుద్ధిపుట్టింది. నగరంలో ఆహారపరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం ఒక ఆహార ధాన్యాల అంగడి వ్యాపారస్తుని వద్దకు వెళ్ళి విచారించగా వివిధఆహారధాన్యాల ధరలు అతిగా కాన్పించాయి. అధికార్లు అందచేసిన ధరల వివరాలకు వాస్తవానికి భూమ్యాకాశానికి ఉన్నంత తేడా ఉండటాన్ని చూచి ఆరోజు ఉదయం పత్రికలో పెద్ద అక్షరాలలో ప్రచురించబడిన మంత్రిగారి ప్రసంగాన్ని చూపిస్తూ "ఏమయ్యా ఆహారధాన్యాలధరలు తగ్గినవేమిటి? కరువయినవారని మంత్రి అంటే, ఇక్కడ ధరలు ఇలా మండిపడ్తున్నాయేం" అని ప్రశ్నించాడు.

"వెళ్ళి ఆ మంత్రి దగ్గరే కొనుక్కోండి! పట్టణాలలో ఉంటూ సిమెంటు రోడ్లపై ట్రాక్టర్లతో వ్యవసాయం చేసే బాబు లా గా వే పండిస్తున్నాడ్లే" అన్న ఉపదేశం సమాధానం లభించింది. అక్కడి నుండి మంత్రిగారు మున్సిపాలిటీ వదిపే ఒక వరప్రధాన్యపు దుకాణానికి వెళ్లగా అన్నీపుచ్చిబుర్రలైపురుగు పట్టిన ధాన్యమే కాన్పించింది. ఉదయం బస్సులు దొరక్క ప్రభుత్వోద్యోగులు కార్యాలయాలకు, విద్యార్థులు పాఠశాలలకు సకాలంలో చేరడం కష్టమయి పోతున్నదన్న గంట్లెయింటులో ఎంత సత్యమున్నదో పరిశీలించడానికి రాష్ట్ర రవాణా మంత్రి బయలుదేరాడు. తనమీసాలను తీసివేయించి కళ్లకు గాగుల్స్ ధరించి (ఇతరులు గుర్తు పట్టకుండా) ఒక బస్‌స్టాప్ వద్ద నిలబడ్డాడు బస్సురాగానే అంతకు ముందు ఎంతోకాలంనుండి పర్చబడిన క్యూ కళానికలయిపోయి త్రోసుకోవడం, తొక్కిసలాట ప్రారంభమయినది. ఎట్లాగో అతను త్రోసుకొనివచ్చి పుట్‌బోర్డుపై దూశాడు. టికెటు కొనడానికి పది నయాపైసలిళ్ళఇవ్వగా కండక్టర్ వాణ్ణు నయాపైసలు ఇచ్చాడుగానిటికెటు ఇవ్వలేదు. టికెట్ ఏదని ప్రశ్నించగా? "పోయి ఆ ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌కే చెప్పుకో" అని ఉరిమి చూశాడట.

మద్యనిషేధ మంత్రి మారు వేషంతో ప్రజలలో ఎంతవరకు త్రాగుడు అలవాటు తగ్గిందో పరిశీలించడానికయి బయలు దేరాడు. అతను పర్యటించినవందగ్రామాలలో ప్రతి చోటా వాటుసారాభట్టీలు పుష్కలముగా కాన్పించాయి. గ్రామీణ ప్రజలు అతనిరాక్షసులు శాకువ్వాసైంటిస్టులకంటే మిన్నగా సారాత్పత్తికి కొంగ్రొత్త పద్ధతుల కనిపెట్టి నిపుణత్వాన్ని సాధించారని అతను ప్రత్యక్షంగా తెలుసుకున్నాడు. ఈ కుటీర పరిశ్రమ లాభనష్టాలను వారితో చర్చించి మద్యనిషేధ శాసనం నిస్సందేహంగా మరో రూపంలో విజయవంతంగా అమలు జరుగుతున్నదని, గ్రామీణప్రజలలో చేలాది ప్రజలకు ఉపాధిని కల్పిస్తున్నదని గ్రహించాడు. ప్రజాభిప్రాయాన్ని గ్రహించగా ఏ ఒక్కరూమద్యనిషేధాన్ని ఎత్తివేయ దలవడం లేదని వృత్తమైనందుకు అతనికి చాలాఆశ్చర్యం కలిగింది.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని పర్యవేక్షణంగా చూడడానికై బయలుదేరిన విద్యామంత్రికి పరీక్షలు లేకుండా అందర్నీ పాస్ చేయాలని, ఉద్యోగాలలోకి తీసుకోవడానికి ఎట్టి ఇంటర్వ్యూలు సెలక్షన్‌లు ఉండగూడదన్న విద్యార్థుల ప్రదర్శనల చూడటం తటస్థించినది. విద్యార్థులు అతని సమక్షంలోనే అతని పేర ఒకప్రతిమనుచేసి దానిని నగులపెట్టారు. అతనికి గూడా ఒక సిగరెట్ ఇచ్చి వెలిగించుకోమన్నారు.

శాకాలకలం:- వాణిజ్య వ్యాపారాలు (బ్లాక్ మార్కెటులో) బాగా పెరిగాయని, ఆహారోత్పత్తి కయి ఎక్కువభూమి (నిదేశాలలో మనకయి) సేద్యంలోకి తేబడిందని దేశంలో శాంతి భద్రతలకయి పోలీసు రక్షణ (మంత్రులకు) పెరిగిందని రక్షణ బలం (శత్రువులు పెరిగినందున) పెంచబడిందని రైల్వేలలో ఉద్యోగాలరిజర్వేషన్ (హరిజన సంక్షేమానికయి) పెరిగిందని, పెలిగ్రాములు ఉత్తరాల బట్వాడా పోస్టుమెన్‌ల పుణ్యమా అని (బాబిలో పారవేయక పోతే) చక్కగా సాగుతున్నదని రూఢి అయినవార్త.

[సిహెచ్]

ముత్యాల పంచాయత్ కమిటీ

జనగాం, ఫిబ్రవరి 11

జనగాంతాలూకా, వరంగల్ జిల్లా ముత్యాల గ్రామం పంచాయతీ ఎన్నికలు ఈమధ్య జరిగినవి. అందు కాంగ్రెసు పార్టికి మెజార్టీవచ్చినది. ఫిబ్రవరి 8 న సర్‌పంచ్ ఎన్నికలు నిర్వహింపబడగా కాంగ్రెసు పక్షాన శ్రీ వర్రా వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షులుగా శ్రీ ఎర్రంపల్లయ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రత్యేక పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 11

డిసెంబర్ 19.0 లో నిర్వహింపబడిన క్రిమినల్ జుడీషియల్ పార్టు 2 పరీక్షలో ఈక్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ద్వితీయ శ్రేణి: 478 79 683 86 87 94 96 701 1066 76 79 1512 20 27 2738 88 ఎ. 94 95 3908 09 14 17 22 25 28 32 33 4903 11 5709 10 15 18 21 22ఎ 24 6068 6184

క్రిమినల్ జుడీషియల్ పార్టు 2 క్రింద ఇండియన్ ఎవిడెన్స్ చట్టములో ఉత్తీర్ణులైనవారు.

ద్వితీయ శ్రేణి: 171 75 77 81 83 85 91 92 96 482 84 86 87 704 05 18 22 27 28 34 1002 1100 01 03 07 1528 32 ఎ. 34 35 36 37 38 39 41 43 44 47 53 54 ఎ. 56 59 62 63 2057 ఎ. 62 63 66 68 70 71 74 2719 97 ఎ. 98 99 2804 08 ఎ. 09 11 14 15 20 21 3936 37 43 47 48 49 55 4516 18 19 21 22 25 31 33 34 38 39 40 4918 26 29 33 5279 80 81 82 83 85 89 94 96 98 99 5727 28 31 32 33 35 37 38 41 42 43 45 46 47 48 50 52 56 61 65 6198 99 6200 6200ఎ 01 03 08 10 12 13 15 16 ఎ. 17 ఎ. 18 19 21 22 24

క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును

481 717 1515 49 2077 2807 16 5717 44 6211.

వరంగల్‌లో పొదుపుఉద్యమం

ఇంతవరకు దాదాపు రు. 14 లక్షల సేకరణ

వరంగల్, ఫిబ్ర 11

వరంగల్ జిల్లాలో జాతీయపొదుపు ఉద్యమము క్రింద 1961సంవత్సరమున రు. 82 వేలు సేకరించబడినవి ఈవిధముగా యింతవరకు సేకరించ బడిన మొత్తము రు. 13,91,790 ఉంటుందని జిల్లాకలెక్టర్ శ్రీ మొహసిన్ ఖన్ సభ్యీర్ తెలిపారు.

చండూరులో చేనేత సప్తాహం

చండూర్, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి 5 న చండూరు చేనేత సహకార సంఘ ఆధ్వర్యమున అష్టమ అఖిలభారత చేనేత సప్తాహము జరుపబడినది.

ఉ॥ 7-30 గంటలకు సంఘాధ్యక్షులు శ్రీ రాములుపతాకము వావిష్కరించారు. ఆ తర్వాత 8 గంటలకు శ్రీ శ్రీనివాసాచార్యులుగారు తమ ప్రారంభోపన్యాసములో చేనేత పరిశ్రమయొక్క విశిష్టతనుగూర్చి ఉపన్యసించుచు చేనేత సప్తాహమును విజయవంతమొనర్చాలని ప్రజలను కోరిరి. తర్వాత శ్రీ వి. లక్ష్మారెడ్డి (పంచాయతీసమితిసభ్యులు, వారాయణపురం) చేనేత పరిశ్రమకు ప్రభుత్వము చేయుచున్న సహాయము మరియు మిల్లుయజమానులు యీ పరిశ్రమకు గలిగించుచున్న నష్టముతదితర విషయాలను గూర్చి ఉపన్యసించిరి. తదనంతరము సంఘాధ్యక్షులగు శ్రీ యిడెము రాములు ప్రారంభకులకు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపిన పిమ్మట సమావేశము ముగిసినది.

దోపిడీల నిరోధం

మోటార్ కార్లలోంచి పోలీసులను పిలిచే సాధనం

లండన్, ఫిబ్రవరి 11

చాలా డబ్బు లేదా నగలు వంటి వాటితో పోతున్న మోటార్ కార్లపై దొంగలుపడి దోచుకుంటూంటే "పోలీసులను" కారునుంచే పిలిచేసాధనాన్ని బ్రిటన్‌లోని టెలివిజన్ ఇంజనీరు ఒకరు తయారు చేశారు. ఇందులో రికార్డింగ్- టేప్, 18 వాట్ ట్రాన్సిస్టర్ శబ్ద విస్తరణ యంత్రం ఉంటయ్. 10 అంగుళాల పొడవు, 8 అంగుళాల వెడల్పు, 6 అంగుళాల ఎత్తూఉండే లోహపు పెట్టెలో పడుతుంది. ఈ సాధనం కారుబ్యాటరీతో గానీ, విడిగాగానీ పనిచేయించవచ్చు. ఒకసారి పనిప్రారంభించినదా, ప్రత్యేక శాళంచెవితో తప్పితే దానిని ఆపడానికి వీలుండదు. ఆ శాళంచెవి కారులో ఉండదు. "పోలీస్-పోలీస్-ఈవానును దోచుకుంటున్నారు" అని అరుస్తుంది. రెండు విధులదాకా వినిపిస్తుంది. సాధనానికి సంబంధించిన తీగెలు బయటికి కనిపించకుండా అమర్చుతారు. శబ్దవిస్తరణ యంత్రాలు కారు చక్రాలదగ్గర ఉంటాయి. బ్రిటన్‌లో ఈ సాధనం ఖరీదు పౌ. 80.

కుటుంబ నియంత్రణానికి శ్రీ కృష్ణ మీనన్ ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

కుటుంబ నియంత్రణం జనాభా సమస్యకు పరిష్కార మౌతుందాఅనినిన్న కేంద్రరక్షణ మంత్రి శ్రీకృష్

గోలకొండ పత్రిక

వ్యాసానుబంధం

హైద్రాబాదు. 12 - 2 - 1961 ఆదివారం

పొరుగు రాష్ట్రాలవారు కన్నువేసిన

గోదావరి: వినియోగసౌలభ్యాలు

(1)

గోదావరి ఆంధ్రుల అమూల్యమైన సొత్తు; భారత దేశపు కల్పతరువు.

మిగిలిన రాష్ట్రములలో ప్రవహించుచున్నప్పటికీ దాదాపు 600 మైళ్ళవరకు ఉప్పొంగుతూ, తీవిగా మన రాష్ట్రములోనే గోదావరి ప్రవహించుచున్నది అనగా నదియొక్క రెండువంతుల పొడుగు ఆంధ్రదేశములోనున్నది ఈ నదియొక్క మైదానము 1,21,500 చదరపు మైళ్ళు. ఇది ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా రాష్ట్రములలో నున్నది.

సగం దూరంవరకూ నూటికి 6 వంతుల నీరు మాత్రమే నదిలో ప్రవహించుచున్నది. అనగా ఇంచుమించు నీరంతా ఆంధ్రదేశములోనేఉన్నది. గోదావరి ఆంధ్రులఒడిలోనున్నది.

కొండలు, అడవులు వదలి పోలవరం నుండి ధవళేశ్వరం వరకు 26 మైళ్ళ దూరం ఈనది మైదానములో ప్రవహించుచున్నది. ధవళేశ్వరంవద్ద రమారమి 4 మైళ్ళు, మిగిలినచోట్ల 2 మైళ్లు వెడల్పు కలిగియున్నది.

మొత్తం గోదావరియొక్క మైదానపు వైశాల్యము ఇంగ్లండు, స్కాట్లండు, ఐర్లండు దేశముల మొత్తం వైశాల్యమును మించియున్నది. ఈ నదిలో పడు ముఖ్య ఉపనదులు: డుడ్నా, పూర్ణ, మంజీరా, మానేరు, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి.

మహారాష్ట్ర దేశములో నాసిక్‌కు 16 మైళ్ళ దూరములో నున్న త్రియంబక్‌వద్ద గోదావరి ఉద్భవించుచున్నది. నదికి నూటికి 70 వంతులు నీళ్ళు తెచ్చిపెట్టు ఉపనదులు చాలా మట్టుకు మహారాష్ట్ర దేశములోనే ఉద్భవించుచున్నవి. ఐనప్పటికీ అది నదిని ఆంధ్రదేశములోనే కలియుచున్నది. అందుచేతనే గోదావరిని మహారాష్ట్రుల కూతురు, ఆంధ్రులకోడలు అని సామాన్యముగా అంటారు.

1789వ సంవత్సరములో అప్పుడు రాజ్యము చేయుచున్న ఈస్టిండియా కంపెనీ గోదావరి జిల్లా కోస్తాప్రదేశమును పరిశీలించవలసినదని టోపింగ్ అను వానిని ఆజ్ఞాపించినది. ఇప్పటి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు రెండూ ఒక్క గోదావరి జిల్లాగానే పిలువబడుచుండెడివి.

గోదావరి నదికి ఆనకట్ట కట్టుట మంచిదని టోపింగ్ తన రిపోర్టులో నిర్దేశించెను. ఐనప్పటికీ 1844వ సంవత్సరంవరకూ ఆనకట్ట విషయం అధికారులు తలపెట్టలేదు. గోదావరి జిల్లా పరిస్థితులు బాగుచేయుటకు మార్గములన్వేషించవలసినదని "స్పెషల్ కమిషనర్"గా నియమింపబడిన సర్ హెన్రీ మాంట్ గామెరీ గోదావరికి ఆనకట్ట కట్టినచో రైతులు కంతేని పేలు కలుగునని 1844వ సంవత్సరంలో తనరిపోర్టులో చెప్పెను. సాంకేతికముగా ఈ సలహా సాధ్యమైనదా కాదా యని తెలియజేయుటకు సర్ ఆర్థర్ కాటన్‌ను 1845 లో నియమించిరి.

ఆయన నప్పుడు కేప్టెన్ కాటన్ అని పిలిచెడివారు. మదరాసు ఇంజనీరింగు సర్వీసులో ఆయన ఇంజనీరు. ఆనకట్ట కట్టుట సాధ్యమేనని ఆయన చెప్పిన పిదప నాటి మదరాసు గవర్నరు, మార్క్విస్ ఆఫ్ ట్వీడేల్, కాటన్‌ను సమర్థించెను. అప్పుడు ఈస్టు ఇండియా కంపెనీ యొక్క డైరెక్టర్లకోర్టు 1846 వ సంవత్సరం డిసెంబరు 23 వ తేదీని గోదావరికి ఆనకట్ట కట్టవలసినదని లండను నుంచి ఉత్తరువు జారీ చేసిరి.

ఫస్టు ఆనకట్ట కట్టుటకు రు. 4 3/4 లక్షలగునని, మిగతా పనులకు రు. 7 1/4 లక్షలు, మొత్తం రు. 12 లక్షలగునని కాటన్ అంచనావేసెను. ఇది బహు స్వల్ప ధనమని కూడ ఆయన చెప్పెను. అంతనప్పటికీ పని ప్రారంభించుటకు లండనులోని డైరెక్టర్ల కోర్టు 1847 వ సంవత్సరంలో ఆజ్ఞయిచ్చినది. 1848వ సంవత్సరంలో ఆనకట్ట కట్టుట ప్రారంభించిరి.

ధవళేశ్వరం వద్ద గోదావరి వెడల్పు రెన్నర మైళ్ళకు మించియున్నది. అందు మూడవ వంతుపైగా మూడు లంకలు ఆక్రమించుకొనియున్నవి. అవి పిచ్చికల లంక, బొబ్బర్లంక, మద్దూర్లంక. ధవళేశ్వరం వద్ద అనుకూలముగా నున్నదని నాలుగు భాగాలుగా 11,849 అడుగుల పొడవు ఆనకట్ట కాటన్ నిర్మించెను.

ఈ నాలుగు భాగములూ మూడు లంకలకు ఆనుకుని నుస్థిరమైన కట్టడములతో నిర్మింపబడినవి. వీనిని ధవళేశ్వరం, ర్యాలి, మద్దూరు, విద్యేశ్వరం అని పిలుచుచున్నారు.

కార్యదీక్ష, బుద్ధి కుశలత గల మేధావి కాటన్. తు.చ. తప్పకూడదు అను అధికారుల ఉత్తరువులాయన లెక్కచేయలేదు. అందుచేత మొత్తం ఖర్చు పని ప్రారంభించినప్పటి అంచనా దాటిపోయినది.

ఆనకట్ట కట్టుచున్నప్పుడు 1850వ సంవత్సరములో గోదావరిలో విపరీతమైన వరదలు వచ్చినవి. అడుమూలమున ఆనకట్ట వాలుగోడలు క్రుంగిపోయినవి. కొన్ని స్తంభములు కూలిపోయినవి. "స్లూయిసెస్" యొక్క పునాదులు సడలిపోయినవి. మరుసటి రెండు సంవత్సరములలో కాటన్ యీ పనులన్నియును బాగు చేసెను. తర్వాత "అండర్ స్లూయిర్‌సెస్" తిరిగి కట్టెను. ఈవిధముగా 1854వ సంవత్సరములో ఆనకట్ట కట్టుట కాటన్ పూర్తి చేసెను.

1852వ సంవత్సరము మొదలు 1904వ సంవత్సరం వరకూ ఆనకట్టకు, దానికి సంబంధించిన యితర కట్టడములకు ప్రమాదములు వాటిల్లినవి. 1852వ సంవత్సరపు వరదలలో విద్యేశ్వరం హెడ్ లాకు పూర్తిగా శిథిలమైనది. మరుసటి సంవత్సరము దానిని తిరిగి కట్టిరి. దరిమిలా దానిని స్లూయిస్లుగా మార్చిరి. ఇప్పుడున్న హెడ్ లాకు 1891వ సంవత్సరములో కట్టిరి. 1853వ సంవత్సరంలో విద్యేశ్వరము హెడ్ స్లూయిస్లు పూర్తిగా పడిపోయినవి. వానిని 1854వ సంవత్సరములో తిరిగి కట్టిరి.

1857వ సంవత్సరంలో ఆనకట్టే దెబ్బతిన్నది. ఆ సంవత్సరం నవంబరు 14వ తేదీన వరదలలేని కాలములో మద్దూరు ఆనకట్ట తూర్పు కొస క్రుంగుటచే గండి యేర్పడినది. శరవేగంతో గోదావరి ఆ గండి గుండా ప్రవహించడం మొదలుపెట్టినది! అది పూడ్చడం అసాధ్యమైన పని, యనియెంది, నదిలో ఆనకట్టకు యెగువ భాగములో విపరీతమైన కష్టనష్టాలతో గట్టు వేసి, నదీ ప్రవాహమును ఆపుజేసి, పడిపోయిన ఆనకట్టను పునరుద్ధరించిరి. ఈ సంఘటన జరిగిన కొన్ని సంవత్సరాలకు చాలామట్టుకు హెడ్ లాకులు, హెడ్ స్లూయిస్లు, అండర్ స్లూయిస్లు తీసి పారవేసి, క్రొత్తవానిని కట్టిరి.

1878వ సంవత్సరంలో బ్రహ్మాండమైన వరదలు వచ్చినవి. అప్పుడు సెంట్రల్ డెల్టా హెడ్ స్లూయిస్లు పడిపోయినవి. దిగువ కాలువకు నష్టం కలుగకుండ వానిని పునర్నిర్మాణము చేయడం ఇంజనీర్లకు ఎంతో శ్రమనిచ్చినది. 1889-90 లో క్రొత్త హెడ్ లాకు కట్టిరి.

1888వ సంవత్సరంలో ఈస్టరన్ డెల్టా హెడ్ లాకు గల్లంతయినది. అప్పుడు వరదయొక్క మట్టము ఆనకట్టమీద 14న్నర అడుగులుండెను. లాకు ద్వారములు దిగువ కాలువలోనికి కొట్టుకొనిపోయినవి. 15 అడుగుల వెడల్పు గల గండి, యేర్పడినది. మరి రెండు రోజులలో ఆనకట్ట మీద వరద మట్టము 17 అడుగుల వరకు పెరిగినది. విశ్వప్రయత్నముతో గండి పూడ్చిరి. 1887వ సంవత్సరంలో క్రొత్త హెడ్ లాకు కట్టిరి.

1903,1904 సంవత్సరములలో ధవళేశ్వరంవద్ద తిప్పు విపరీతంగా పెరిగిపోవడంవల్ల ధవళేశ్వరం ఆనకట్ట యొక్క అండర్ స్లూయిస్లు తిరిగి కట్టిరి.

ఆనకట్టవద్ద యెక్కువ నీరు ఆగుటకు 1901 లో రెండడుగుల యెత్తు పట్టర్లు కట్టిరి. 1937 లో వానిని మూడడుగుల వరకు పెంచిరి. రెండు కోట్ల 74 లక్షల రూపాయల వ్యయముతో ఈ పట్టర్లను ఆరడుగుల యెత్తు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆలోచించుచున్నది. పట్టర్లు ఆరడుగులయినచో ఇప్పుడు సాగయ్యే భూమికి అదనంగా ఒక లక్ష యకరాలు గోదావరి నీటితో సాగగునని అధికారుల అంచనా.

సర్ ఆర్థర్ కాటన్ యెట్టి పని వారితో పనిచేసెను? ఆయనకు సహకరించినవారెవరు? జనరల్ జి. టి. హైగ్ అనువానికి ఆయన యిచ్చిన ప్రశంసనుబట్టి ఈ ప్రశ్నలకు మనకు సమాధానము దొరకును. ఆనకట్ట కట్టే పనివారలపై కర్ర పెత్తనం చేసిన వ్యక్తి జి. టి. హైగ్. అతనిని గూర్చి కాటన్ యీ విధంగా అన్నాడు: "ఇద్దరు ముగ్గురు ఓవర్సీళ్ళతో, ఒకడో, యిద్దరో నిపుణులైన పని వారితో సుమారు 5,000 మంది పని వారిచేత ఒక్క ఆఫీసర్, జి. టి. హైగ్, సక్రమంగా పనిచేయించడం నాకెంతో విస్మయం కలుగచేసింది".

107 యేళ్ళనాటి ధవళేశ్వరం ఆనకట్ట, చరిత్ర యిది. సముద్ర మట్టమునకు 383/4 అడుగుల యెత్తులో ఈ ఆనకట్ట ఉన్నది. దీనినుండి గోదావరి నీరు ఎన్నో కాలువలు గుండా ప్రవహించి 1,000,000 యకరములపైన సాగు చేయుచున్నది. ఐనప్పటికీ నూటికి 6 వంతుల నీరు మాత్రమే ఉపయోగించుచున్నాము. మిగిలిన 94 వంతులు వృథాగా సముద్రములోనికి పోవుచున్నది. ఇది శోచనీయము.

ఇప్పటికీ ఈ నదిమీద కట్టిన కట్టడములలో పెద్దది ధవళేశ్వరం ఆనకట్ట. రమారమి ఒక శతాబ్దం గడచినవరకు ఇటువంటి ప్రాజెక్టు యెవరూ తలపెట్టలేదు. 16 సంవత్సరముల క్రితం శ్రీ రామమూర్తి పంతులుగారు పోలవరం దగ్గర నదిమీద బ్రహ్మాండమైన ప్రాజెక్టు కట్టవచ్చునని అట్టి ప్రాజెక్టు నమూనా ఒకటి తయారుచేసిరి. దీనిని రామపాదసాగర్ ప్రాజెక్టు అని ప్రజలు వ్యవహరించుదురు.

ఈ ప్రాజెక్టుద్వారా నిర్మింపబోవు రిజర్వాయరు యొత్తు రమారమి 207 అడుగులుండునని, అందువలన కూపరం, భద్రాచలం, ఆ చుట్టు ప్రక్కల గల యితర గ్రామములు నదిలో మునిగిపోవునని, భద్రాచలాలయంలో రాముడు, సీత, లక్ష్మణుడు మునగనియు, రాములవారి పాదములు గోదావరి తాకుచుండునని, అందుచేత నే ప్రాజెక్టును రామపాదసాగర్ అనుట ఉచితమనియు అంచనాలు వేయబడెను.

దీనిని గురించి పరీక్షించుటకు పాత మదరాసు ప్రభుత్వము (అప్పటికి ఆంధ్ర రాష్ట్రము ఆవతరించలేదు) నుమారు కోటి రూపాయలు ఖర్చుచేసినది. రామపాదసాగర్ కట్టడమునకు పునాదిగా నది గర్భములో రాయి దొరకు నేమోయని పోలవరంవద్ద, పోలవరంకు ఎగువ 31 మైళ్ళ దూరములో నున్న ఇప్పూరువద్ద ఇంజనీర్లు తనిఖీ చేసిరి.

పోలవరంవద్ద నది గర్భమునకు 150 అడుగుల లోతులో కూడా రాయి కనపడలేదు. కాని ఇప్పూరువద్ద 40 అడుగుల లోతులో ఒకటవ రకమైన నల్లరాతిపు రాయి కనుపించినది. ఇక్కడ నది వెడల్పు నాలుగయిదు వందల అడుగులు మించిలేదు. నది కట్టులో ఇమిడియున్నది. ఇరుప్రక్కల యెత్తయిన కొండలు కలవు. ఇప్పూరువద్ద రామపాదసాగర్ కట్టుటకు అన్నివిధములా అనుకూలముగా నున్నదని ఇంజనీర్లు వక్కాణించిరి.

డాక్టర్ సేజ్ మున్నగు ప్రఖ్యాత అమెరికన్ ఇంజనీర్లు రామపాదసాగర్ కట్టడము ప్రపంచములో పెద్ద కట్టడములో రెండవదియగునని, భారతదేశములో మొదటిది కాగలదని ఈ ప్రాజెక్టును ఆశీర్వదించిరి. దీనికి రమారమి 200 కోట్ల రూపాయలు ఖర్చగునని అంచనా వేయబడెను. ఇకపని ప్రారంభించడం మిగతా అన్ని ప్లానులు సంసిద్ధముచేసిరి. అప్పటికి మనకంటా తమిళ సోదరుల హాయాం పోలేదు.

ఏమి కుంబకోణం జరిగినదో కాని రామపాదసాగర్ పని ప్రారంభింపబడలేదు. ప్లానింగ్ కమిషన్ కూడా దానిమీద శీత కన్నువేసినది.

ధవళేశ్వరం ఆనకట్ట సమ్రద్రమునకు సుమారు 50 మైళ్ళ దూరములోను, రాజమండ్రికి 4 మైళ్ళ దూరములోను ఉన్నది. ఇదికాక నదిమీద ఇంకొక కట్టడము కలదు. కాని అది మట్టి కట్టడము. అది నాసిక్‌కు దిగువ 7 మైళ్ళ దూరములోనున్న గంగాపూర్ వద్ద ఉన్నది. ఈ కట్టడముయొక్క పొడవు 12,500 అడుగులు, నదీ గర్భమునకు 125 అడుగుల యెత్తులో నున్నది. దీనివలన 5,500,000000 ఘనపుటడుగుల నీరు నిలువ చేయవచ్చును, ఇప్పుడు 50,000 యకరములు సాగులో నున్నవి.

నదిమీద ఇంక ప్రాజెక్టులేవు. ఉపనదులమీద నున్నవి. బొంబాయి (ఇప్పటి మహారాష్ట్ర) రాష్ట్రములో 1928 వ సంవత్సరంలో రు. 155 లక్షల ఖర్చుతో పవర కెనాల్ ప్రాజెక్టు కట్టిరి. దీనివలన 47,760 యకరములు సాగగుచున్నవి.

గోదావరికి ముఖ్యమైన ఉపనదులలో మంజీరా ఒకటి. ఈ మంజీరా పైని "నిజాంసాగర్" అను కట్టడ పాత హైదరాబాదు ప్రభుత్వము 1929 వ సంవత్సరములో కట్టిరి. అందువలన 2,75000 యకరములు సాగగుచున్నవి.

మంజీరా దేవనూర్ అనుగ్రామము వద్ద కూడ ప్రవహించుచున్నది. దేవనూర్‌వద్ద 74 అడుగుల యెత్తు కట్టడముకట్టి, దానికి నిజాంసాగర్‌కు మధ్య 14 7/10 మైళ్ళ కాలువను, 3,500 అడుగుల పొడవుగల సొరంగమును కట్టినచో విద్యుద్భక్తి ఉత్పత్తి చేయవచ్చునని పాత హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాగానే ఈ సమస్య చేపట్టబడినది.

గోదావరికి మరియొక ఉపనది కడం. ఈ ఉపనదిపై రు. 4 కోట్ల 41 లక్షల ఖర్చుతో 5 సంవత్సరముల క్రితం కట్టడముకట్టి నిర్మించిరి. అందువలన 65,000 యకరములు సాగు అగుచున్నవి. 1958 లో గోదావరి వరదల వలన యీ కట్టడం దెబ్బతిన్నది.

గోదావరి తీరమందు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటకు కట్టిన ప్రాజెక్టులలో ముఖ్యమైనది మాచ్‌ఖండ్ పవర్ ప్రాజెక్టు. మాచ్‌ఖండ్ శబరికి ఉపనది. శబరి రాజమండ్రికి 60 మైళ్ళ ఎగువలోనున్న కూనవరం వద్ద గోదావరిలో కలియుచున్నది.

మాచ్‌ఖండ్‌లో "దుదుమా" జలపాతము కలదు. దీని ఎత్తు 550 అడుగులు. ఈ జలపాతము వలనే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుచున్నది. ఈ విద్యుచ్ఛక్తి యే శ్రీశైలం, విశాఖపట్నం, తూర్పు-పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలకు సరఫరా అగుచున్నది. కర్నూలు వరకు యీ విద్యుచ్ఛక్తి పోవుచున్నది.

మాచ్‌ఖండ్ దిగువ భాగములో నీలేరు అందురు. నీలేరులో మరియొక జలపాతము సృష్టించుటకు 1,000 అడుగుల పొడవు, 100 అడుగుల ఎత్తుగల కట్టడమొకటి కట్టుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యోచన చేయుచున్నది. ఇది నిర్మించినచాడు మన రాష్ట్రమునకు మొత్తం 3,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యగును. అనగా మనకు విద్యుచ్ఛక్తి కరువు తీరును.

గోదావరి నదిపై పోచంపాడువద్ద వ్యవసాయమునకనువైన కట్టడమొకటి నిర్మింపవలెనని ఆంధ్ర ప్రభుత్వము నిశ్చయించినది. 107 సంవత్సరముల క్రితం ధవళేశ్వరం ఆనకట్ట కట్టిన తర్వాత ఆంధ్రదేశంలో నదిపై మరియొక కట్టడమునకు ప్రయత్నము చేయుట ఇదియే మొదటిసారి.

పోచంపాడు నిజామాబాదుకు 33 మైళ్ళ దూరములోను, హైద్రాబాద్‌కు 180 మైళ్ళ దూరములోను ఉన్నది. ఆంధ్రదేశములో నదిపై రోడ్డు బ్రిడ్జి ఒక్కటే కలదు. అది సోన్ అనే గ్రామం వద్ద కలదు. ఈ సోన్ హైదరాబాదు నుండి జాగ్‌పూర్‌కు పోవు రోడ్డుపై నున్నది. ఈ సోన్ బ్రిడ్జికి యెగువగా 8న్నర మైళ్ళ దూరంలో పోచంపాడు కట్టడము నిర్మించుటకు అంచనా వేయబడినది.

ఈ కట్టడముయొక్క పొడవు 39,800 అడుగులుండును. పునాది నుండి 135 అడుగుల యెత్తు ఉండును. ఈ కట్టడమునకయ్యే ఖర్చు రు. 15 కోట్లని అంచనా వేయబడినది. శాల్వలు కట్టుటకు మరియొక రు. 40 కోట్లు అగును. ఈ కట్టడము వలన నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో మొత్తం 16లక్షల యకరములు సాగగును.

ఈ అంచనాలన్నియూ బాగానే ఉన్నవి కాని, మహారాష్ట్ర ప్రభుత్వము అడ్డు తగులుచున్నది. పోచంపాడు ఆంధ్రరాష్ట్రమునకు, మహారాష్ట్రమునకు గల సరిహద్దుకు సమీపముగా నున్నది. పోచంపాడు ప్రాజెక్టుకు మహారాష్ట్రలో ప్రవహించే గోదావరియే నీరు తీసుకురావలెను.

కావలసినంత నీరు వచ్చునాయని మహారాష్ట్ర ప్రభుత్వము సంతోషము వెలిబుచ్చినది. అంత నీరు లభించదని ఆ ప్రభుత్వము ఇంజనీర్లు చెప్పుచున్నారు. ఈ విషయంలో ఆంధ్ర ఇంజనీర్ల అంచనాలు సరియైనవి కావని వారనుచున్నారు. కనుక పోచంపాడు ప్రాజెక్టును గురించి రెండు ప్రభుత్వములు చర్చలు సాగించుచున్నవి.

ఈ ప్రాజెక్టును గురించి రెండు ప్రభుత్వములు 1960 ఏప్రిల్ నెలలో చర్చించిన పిమ్మట సాంకేతిక విషయములింకా కావలెనని ఒక మహారాష్ట్రపు ఇంజనీరు పూనా నుండి హైద్రాబాదు 8 నెలల క్రిందట వచ్చి కావలసిన విషయములు సేకరించి తిరిగి వెళ్ళెను. మహారాష్ట్ర ప్రభుత్వము యొక్క జవాబు కొదురుమాస్తున్నామని శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు (ఆంధ్ర విద్యాశాఖామాత్యులు) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గత సంవత్సరము జూలై 9వ తేదీన చెప్పిరి.

ఇప్పటి చర్య ఎంతవరకు సాగునో, పోచంపాడు ప్రాజెక్టు ఎప్పుడు కట్టెదరో ఇదమిద్ధమని చెప్పలేము. ఈలోగా గోదావరీ నదీజలముల పంపకము పునర్విచారణ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వము గగ్గోలు పెట్టుచున్నది. అందుచేత పోచంపాడు ప్రాజెక్టు తగువులలో పడింది. ఈ తగువులు తీరితేనేకాని ప్రాజెక్టు కట్టుటకు ప్లానింగ్ కమిషన్ అనుమతి యివ్వదు.

(ముగింపు రేపటి సంచికలో)

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ దౌహన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించ దాని ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
బాంబల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

ఉచితము

మా డీలర్స్ అమెరికన్ బాల్ కాలాతేల్ నెం. 555ను ఉపయోగించిన మీ కేశములు ఎప్పటికి నల్లగావుచును. ఈనూనె బట్టతల వారు వాడిన వెంట్రుకలు నల్లగా పొడవుగా పెరిగి వంపులు తిరిగి, పరికాళవంతముగా వుండును. ఒక సీసా వెల రు. 2/50 పోస్టేజి రు. 1/50 అదనము పూర్తికోర్సు 3 సీసాల ఖరీదు రు. 7/- పోస్టేజి ఉచితము.

మా బాల్ కాలాతేల్ ప్రఖ్యాతి కొరకు ఒక సీసాకు అందమైన గడియారము, 5 సం॥ గ్యారంటీగలది మరియు ఒక బంగారు వుంగరము ఉచితముగా యివ్వబడును 3 సీసాలకు 3 గడియారములు 4 వుంగరములు యివ్వబడును

నోటు:- మీ అడ్రసును ఇంగ్లీషులో పెద్దఅక్షరములతో వ్రాయవలెను

Navjivan Pharmacy
(G.P.HJ
Adarsh nagar.
Azadpur Delhi

శ్రీ గోపరాజు రాజన్న

చేనేత గేయం

రచన:
చెరుకుమిల్ల భాస్కరరావు

కన్నారా బాబూ-మీరు
కొన్నారా బాబూ
నాడెమైన చేనేత బట్టలను
వాటమైన మా నేతబట్టలను
"కన్నారా"

ధోవతులూ మఱి పావడలూ
లుంగీలూ మఱి అంగీలూ
ఆడామగయను తేడాలేకను
వాడండి చేనేతబట్టలను "కన్నారా"
రంగు చెడని వీచీరలూ
హంగు చెడని జలతారులూ
అందానికి ఆనందానికి మీ
సుందరతను శాపాడేటందుకు
"కన్నారా"

నేత బట్టలను కొన్నారంటే
పేదలకలది మేలవుతుందీ
ఆదరించి చేనేత బట్టలను
గ్రామ సేవకై తరలండి" "కన్నారా"

శివస్తుతి

శ్రీ చివుకుల సీతారామశర్మ

శ్రీశైలపతివి నీవై
వాసిగడించితివి దేవ! వసుధన్ నకా
గరులను రక్షించుటకు
సియు — నీవు హిం చేతఁ శివ!లోకేశా॥

భోళాశంకర! దివ్యత్
ఫాలా! రుద్రాక్షధారి! భవ్యచరిత్రా!
బాలేందుశేఖరా! నట
లోలా! మముఁ బ్రోవుమయ్య!లోకేశ! శివా! ॥

కామితవరదా! లోక
వ్యామోహా విదారకా! శుభంకరమూర్తీ!
కామారీ! శ్రీపార్వతి
కామార్ధము లెల్లఁదీర్చు కైలాసపతీ! ॥

శంకర! గంగాధర! హర!
ఓంకార సుమంత్రరూప! యున్నతతేజా!
సంకట హారణా! భక్తప
శంకర! మముబ్రోవుమా! ప్రసన్నుడవగుచున్ ॥

కడునిక్కట్టుల కోర్చి యెవ్వడయినన్ కానీ సమీ
పమ్ము నన్
బడునా-యాతని కబ్బునీ శిఖర సంభావ్యైక పావి
త్ర్యముల్
జడతావృత్తి నశించు, మానసమునన్ శాంతమ్ము
దీపించుఁగ్రా
న్నడకల్ జీవితరేఖలో వెలయు నానందాంబురాశీ!
శివా!

ఈశ్వర! భక్తపోషక! మహేశ్వర! ఆశ్రిత పక్షపాత! సర్వేశ్వర! మల్లికాసుమ పరివృతకాయ! జగద్విలోల! గౌరీశ్వర! శ్రీగిరిన్ వెలసితీవు; భవత్కృపచేతఁగాదె! విశ్వేశ్వర! నీదుమూర్తిఁదరిశించుట—ధన్యతఁ గాంచుటల్ ప్రభూ!

యుగపురుషుడు అబ్రహాం లింకన్

"ఎనభైయేడు సంవత్సరాలనాడు మన పితామహులు స్వేచ్ఛ, సమానత్వాలు ఆదర్శాలుగా ఒక నూతన రాజ్యాన్ని నిర్మించారు" గెటిస్‌బర్గు యుద్ధరంగంలో మహోద్వేగంతో గద్గదస్వరంతో ప్రెసిడెంటు లింకన్ ఈమాటలు అంటునప్పుడు యూనియన్ సైన్యాలు కాన్ఫెడరేట్ సేనలమధ్య జరగిన సంకుల సమరంలో ప్రాణాలర్పించినవారి ఆహోకారాలతో ప్రతిధ్వనించిన ఆ గెటిస్‌బర్గు భయంకర సమరదృశ్యం అయన కళ్ళెదుట మెదిలింది. ఈదృశ్యం అయనహృదయాన్ని కలచివైచింది. 1863 నవంబరు ఉపయాన అన్న ఈమాటలు త్వరలోనే మరుగున పడిపోతాయని ఆయన అనుకొన్నాడు. తన ఈ గెటిస్‌బర్గు ఉపన్యాసం ఎల్లప్పుడూ దేశదేశాలకు ఒక అమరవాణిగా వినవడుతుందన ఇది సమస్త మానవుల ఆశాచిహ్నంగానూ స్వేచ్ఛా ప్రజల ప్రజాస్వామ్యానికి అర్థభరితమైనదిగానూ ఉంటుందనీ ఆనాడు ఆయన ఊహించి ఉండరు.

అమెరికా 16వ ప్రెసిడెంటు అబ్రహాం లింకన్ 1809 ఫిబ్రవరి 12న కెంటకీ రాష్ట్రంలో హాడ్జన్‌విల్‌లో జన్మించారు. బాల్యమంతా కర్రల కుటీరంలో గడిచింది. సవతితల్లి సారాకు ముద్దుబిడ్డగా, ఆమె శిక్షణ క్రింద లింకన్ ప్రాథమిక చదువులు పూర్తి చేశారు. సవతితల్లిపట్ల ఆయనకుగల ఈ ప్రేమప్రభావం ఆయనలో జీవితాంతంపనిచేసింది. ఆయనఅత్యున్నత స్థితిలో ఉన్నప్పుడు అన్న మాటలివి: "ఈనాటి నా యీ స్థితికి నా భావి ఆశలకు మూల కారణం మా అమ్మ. ఆమెకు నేనెంతో రుణపడిఉన్నాను.

అమెరికన్ ఇండియన్ తెగలు నివసించే ప్రాంతాలను అందరికి వాసయోగ్యం చేసిన వీరులలో లింకను ఒకరు. ఆయన శక్తి సాటిలేనిది. ఎంత శక్తిమంతుడో అంత నిజాయితీపరుడు. అందుకే ఆయన్ను అందరూ "అనెస్టు ఏల్" అని పిలుచుకునేవారు.

లాయరుగా లింకను పేరు ప్రఖ్యాతులు గడించారు. అందరి నోళ్ళలోను ఆయనపేరు నానుతుండేది. లింకను నాలుగుసార్లు ఇతినాయి శాసనసభకు ఎన్నికైనాడు. ఆయన గొప్ప వక్త. వీధి మానసిశాఖలో ప్రసంగించే వక్త. చెప్పేదలచుకొన్నది అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లుచెప్పేవాడు. ఆయన లోని హుందాతనం ఆయనశక్తికి ప్రతిబింబం.

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత లింకను పత్రికల దూషణలకు, విమర్శలకు, అపహాస్యానికిగురైనాడు. తనను పౌరాణ్యమెరుగని "నియంత" "నిరంకుశుడు" గా చిత్రించి దూషించిన న్యూయార్కు "వరల్డు"పత్రికను సైతం మన్నించారు లింకన్.

లింకను ఎంతో జాలి హృదయము కలిగిఉండి ఎందరి అపార్థాలకో గురైనాడు. ఆయన జాలిగుణాన్ని దౌర్బల్యంగా పరిగణించారు.

లింకను బద్ధవిరోధులు ఆయన్ను "నియంత" అన్నారు. అందుకు కారణాలు: 1861 లో యుద్ధం ప్రకటించడము, తిరుగుబాటుదార్లను అణచటానికి సైన్యాన్ని ప్రయోగించటము, కాంగ్రెసు (పార్లమెంటు) తో సమాలోచించకుండా దాని అనుమతి లేకుండానే కోశాగారంలోనిడబ్బును అంతరుద్ధ్యానికి ఖర్చుచేయటం.

జానిసలకు లింకను మెసయ్యవంటివాడు. జానిసల దాస్యనిముక్తి కలి

(6 వ పేజీ చూడుడు)

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదిలేహ్యము

లోహపుపుకపిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బధ్గే మధ్గలు మూత్రారక్తము శుక్రపరిధి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన అయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ్ వైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

సీరియల్ నవల

శ్రీమతి వి. ఎస్. రమాదేవి

పంకజం

6

"పంకజం.....నీకు నా పట్ల గల భావాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నాను. అది నీ శ్రేయస్సుకు కాని, నా శ్రేయస్సుకు కాని మంచిదికాదు.....నీవూ వృద్ధిలోకి రావలసినదానివి. మంచివాడి నెవరినైనా చూచి మీఅక్కలాగే పెండ్లిచేసుకో.....ఇంకా చిన్న దానివి. నీకు ప్రపంచం సరిగా తెలియదు..... నీకు నేను ఇవ్వగలిగిన సలహా ఇదే.....నా సహాయం ఎప్పుడు అవసరమయినా తెలియజేయి. ముఖ్యంగా ఆర్థిక సహాయమవసరమయితే సంకోచపడకు"—నారాయణ. అని ఉంది.....పంకజానికి ఏదో తెలియని కసిపుట్టింది.....సహాయమట ఆర్థిక సహాయం చేస్తాడట. కావాలంటే తాను డబ్బే సంపాదించలేడూ! స్లేబాక్ పాటలు పాడుకున్నాచాలు.....తనకి గొప్ప నటినవుదామనిగాని గాయకురాలినవుదామని కాని కోరిక ఎప్పుడూలేదు.....ఇంకా ఎవరికో పెళ్లిచేసుకోవాలట" అని కసిగా పళ్ళు కొరుక్కుంది. మళ్ళీ.....చీటీ చదవడం మొదలుపెట్టింది..... "నీ శ్రేయస్సుకు, నా శ్రేయస్సుకూ కూడా మంచిదికాదు".....అని."నిజమే నీ జీవితమెలాగూ నాశనమయ్యింది. నాకు శ్రేయస్సేమిటి?.....అవును ఆయన జీవితానికి ఆయన శ్రేయస్సుకు భంగమేగా. కాని నేను ఆయన శ్రేయస్సే కోరుతానే...ఆయన సుఖమే కోరుతానే.....అయినా నేనాయనకు ఆటంకమే" అని పసిపిల్లలా ఏడ్చి చీటీ చింపేసింది. ఆ ఉంగరం పెట్టెకుగుచ పడేసింది.

మీరు వెళ్లేలోపున ఎలాగైనా నారాయణను ఒక్కసారి కళ్ళారా చూచి వెళ్లిపోదామనుకుంది. తను ఆయనకి కనపడటానికి సిగ్గుపడింది. ఆ సాయంత్రమే డ్రైవరుతో చెప్పి స్టూడియోవైపుకు తీసుకెళ్ళమంది, కారులో తనని అక్కడ కనపడనాడేమోనని. తన అదృష్టంకొద్దీ ఎదురుగా ఏదో సెట్టింగ్సు వేస్తూంటే ఏమిటో చెబుతూ నుంచున్నాడు. కారు పక్కకి ఆపుచేయించి దానిలోనే కూర్చోంది పంకజం. పంకజానికి నారాయణ కనపడుతున్నాడు కాని, పంకజం నారాయణకు కనపడటంలేదు. ఇంతలో ఎంగుంగో నారాయణ బిగ్గరగా నవ్వాడు. ఆ నవ్వు ఎంత ఇష్టమో పంకజానికి.....నారాయణ ఎవరితోనో కలసి ఎదురుగా ఉన్న గదిలోకి వెళ్లిపోయాడు. పంకజం డ్రైవర్ని....."ఇక వెళదాం పదా.....తమేళ ప్రొడ్యూసర్ గారు వస్తాగో రారో" అంది. తాను ఆయనతో పనుండి వచ్చినట్టుగా..... "ఎప్పుడు వస్తాగో కనుక్కొస్తా నుండండమ్మా అన్నాడు" డ్రైవరు.....అక్కడ్లేరులే ..... అక్క ఫోనులో మాట్లాడుతుందిలే ఇంక ఇంటికి పోనీయ్"మంది.

రెండవరోజున అనూరాధ రావులకన్నా ముందు తన ప్రయాణం పెట్టుకుంది పంకజం. ఇద్దరూ స్టేషనువరకూ వచ్చారు. "నీ ఆరోగ్యం జాగ్రత్త, సాయంత్రంపూట వొళ్ళు జేడిగా ఉంటోంది" అంది అనూరాధ. "మేము మళ్ళీ నెలలో తిరిగి వచ్చేస్తాం మళ్ళీ అప్పుడు తప్పకుండా రావాలి" అన్నారు అనూరాధ,రావు...బెయిలుకుదిలింది. రమ్ ఎక్కువలేదు. బెడ్ వరచి దానిమీద కూర్చోంది. కాంతమ్మ; తన యిల్లు, దానికెదురుగా నారాయణ ఇల్లు గుర్తుకొచ్చాయి.....తన యింటికి వెళుతున్నానని ఏమీ సంతోషం కలగటంలేదు. ఎక్కడా తనకమీలేదనిపిస్తోంది..... ఏదో క్రొత్త లోకంలోకి తనకి సంబంధంలేని చోటుకి వచ్చినట్టుగా ఒంటరిగా ఉంది. తన బాధ; తన సంగతులు ఎవరికో చెప్పుకుంటుంది... కాంతమ్మతో చెప్పుకోలేదు. బహుశా కాంతమ్మకు అర్థంకావు తాను చెప్పినా. అర్థమయినా ఎందుకో తనకి చెప్పుకోవాలనిలేదు..... వీరపరెడ్డి గుర్తుకొచ్చాడు....."పాపం. ఎంత బాధపడ్డాడో తాను వెళ్లిపొమ్మన్నప్పుడు.....బహుశా తానిప్పుడు బాధపడుతున్నట్లుగానే అతనూ బాధపడ్డాడేమో! కాని తాను చేసింది తప్పా. అటు వీరపరెడ్డి భార్య-కాపురం చెడిపోతోంది. పోనీ ఇటు తనైనా ప్రాణానికి ప్రాణంగా ప్రేమించలేకపోతోంది. వీరపరెడ్డిని మోసంచేసినట్టుగాలేదు... మంచి పనే చేశాను వెళ్లిపొమ్మని" అనుకుంది.....ఇకముందు గడపటం ఎలాగా.....నగలు అమ్మితే బహుశా రెండు మూడు వేలు రావచ్చు. మేడ, దొడ్డి అమ్మితే 10 వేలు రావచ్చు. అమ్మేసి ఒక ఎకరం తోటకొని, దాంట్లో రెండు మూడు గదులు చిన్న ఇల్లు వేసుకుంటే..... చూడాలిఈగ వెళ్ళాక" అనుకుంది.

ఇంటిముందు జట్కా చప్పుడువిని కాంతమ్మ తలుపు తెరచుకొని యింత మొఖం చేసుకువచ్చింది. "కాస్త ముక్కయినా వార్నియకుండా వచ్చేశావ్" అంది. "ఇంత చిక్కిపోయావేమే అమ్మా.....!"అని లోపలికి తీసుకెళ్లింది, ఇల్లంతా బోసిగా వుంది. పడిసీళ్ళ పొన్నా నాంతరము కాంతమ్మ తెచ్చిన కాఫీ తాగుతూ "కబుర్లేమిటి?" అని ప్రశ్నార్థకంగా అడిగింది పంకజం. "ఇక్కడ కబుర్లేముంటయ్.....అనూరాధ పెళ్ళని వార్నిశాళు. ఇక యిప్పుడప్పుడే రావనుకొని వెంటనే రమ్మనమని వ్రాశాను. అది సరేగాని ఎలా చిక్కిపోయినావో చూడు. ఎవరన్నా దగ్గర కూర్చొని పెడితే కాని ఏమీ నుట్టవ్" అంది కాంతమ్మ తన ప్రేమరసాన్ని ఒలకబోస్తూ. "నేనెంతతిన్నా ఏమీ తినలేదనే అంటావ్ నువ్వు" అంది పంకజం నవ్వుతూ.....నీతిండి నాకు తెలియదా! కళ్ళచుట్టూ చూడు నల్లగా కళ్ళేమనుకుపోయింది. ఏమైనమ్మ.....నీ ధోరణి చూస్తూంటే నాకేమిటోగా వుంది. ఏ రోగమన్నా రాకూడదేగాని, వచ్చిందంటే ఇల్లూ, వళ్ళూనుల్లే" అంది కాంతమ్మ కాస్త భయంగా. "సాయంత్రంపూట జ్వరం తగులుతున్నట్టుంది. చలి చలిగా వుంటుంది. మలేరియాగాని వస్తుందేమో" అంది పంకజం. మామూలుగా సాయంత్రం డాక్టరుగార్కి కబురు పెడతాననుకుంటూ కాంతమ్మ హడావుడిగా లోపలికెళ్ళింది.

"మలేరియా కాదు. ఎందుకైనా మంచిది కాస్త జాగ్రత్తగా వుండడం" అన్నాడు డాక్టరు పంకజంతో. కాంతమ్మ డాక్టరువెంట గుమ్మంవరకు వెళ్లింది. "కాస్తేదో జ్వరంలా అనుమానంగా వుంది. దగ్గుకూడా వస్తోందా.....!" అన్నాడు. "అంతలేదు గాని రాత్రి ఒకటి రెండుసార్లు దగ్గింది. వేడిచేసి దగ్గుతోందేమోననుకొన్నా"నంది కాంతమ్మ. భయపడనవసరంలేదనీ, అయినా కాస్త జాగ్రత్తగా వుండాల్సిందిగా హెచ్చరించి డాక్టరు వెళ్లిపోయాడు. పంకజం ముఖం చూచేటప్పటికి కాంతమ్మకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కానీ కన్నీళ్ళు కనబడకుండా ప్రక్కకు తిరిగి వంటింట్లోకి వెళ్లిపోయింది. పంకజం మేడపైకి వెళ్లింది. భోజనాల మధ్యలో దగ్గు తెప్పించింది పంకజానికి. ఇక అన్నం సయించక పడుకొంటానని లేచి వెళ్లింది. తాళంవేసివున్న నారాయణ యింటివంకే చూస్తూ కిటికీదగ్గర నిలబడింది పంకజం. కళ్ళు అశ్రు పూరితాలైనాయ్. "చూడమ్మా! యీ పాలైనా త్రాగు" అన్న కాంతమ్మ పలుకులను కూడ అర్థంచేసుకోలేక ఎందుకో బాధగా ఏడ్చేసింది పంకజం. కాంతమ్మ జాగ్రతతో పంకజాన్ని మంచంమీద కూర్చోబెట్టి యిదేం పెద్ద జబ్బుగాదనీ, వేడిచేస్తే వచ్చేపొడి దగ్గని సానుభవంగా వూరడించింది. కాని తాళంవేసివున్న నారాయణ గృహాన్ని తలచుకొని మదిలో మెదిలిన గత స్మృతులని పాపం కాంతమ్మకేం తెలుస్తుంది! నిజంగా తనకుమాటుకు తనకు జబ్బువచ్చిందంటే చాలా సంతోషం పొందింది పంకజం. దోమ తెరసరిచేసి కాంతమ్మ క్రిందకు వెళ్ళింది. బడలికగా వుండటంవల్ల పంకజం నిద్రపోయింది.

రోజు సాయంత్రంపూట టెంపరేచర్ వస్తోంది. దగ్గు కూడా అప్పుడప్పుడు బాగా సేవస్తోంది. డాక్టరు రోజూవచ్చి చూచిపోతున్నాడు. ఎక్స్‌రే తీయిస్తే బాగుంటుందని కాంతమ్మతో తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు ఓరోజు. ఒక రోజున డాక్టరు రాగానే "ఏమండీ! మీతో యీరోజు ఓ విషయం మాట్లాడాలి" అంది పంకజం. "ఏమిటమ్మా అది" అన్నాడు డాక్టరు "ఇల్లూ, దొడ్డీ అమ్మేద్దామని! ఎవరికైనా కావాలంటే చెప్పండి కర్చును అనుకోక" అంది పంకజం. "దానికేంలే అమ్మా! అట్లాగే. అయినా ఇటువంటి ఆర్థిక విషయాల్ని గురించి మనస్సుకు ఎక్కువ ఆలోచనలతో శ్రమపెట్టకండి" అన్నాడు డాక్టరువెళ్తూ. మూడోనాడు పంకజంపైన పడుకొని వుంది. కాంతమ్మవచ్చి "నరసింహాచారి ఏదో మాట్లాడాలని వచ్చాడమ్మా" అంది. "వద్దులే బాగుండక పడుకునివుందని చెప్పు" అంది పంకజం. కాని ఏదో యింటి అమ్మకపు విషయాలు మాట్లాడటానికని కాంతమ్మ చెప్పేటప్పటికి పంకంజ లేచి తల సర్దుకుని క్రిందకు దిగివచ్చింది." ఏమమ్మా మరీ చిక్కిపోయావ్! ఒంట్లో బాగుండటం లేదని డాక్టరు రామ్మూర్తి చెప్పాడనుకో.....అయినా యింత చిక్కిపోయావనుకోలేదు" అన్నాడు చారి. పంకజం ఏం మాట్లాడలేదు. "మేడ, దొడ్డి బేరం పెట్టావని చెప్పాడు రామమూర్తి—తెలుసుకు పోదామని.....ఆధీ కాక నేనెట్లాగో యిల్లు కట్టిద్దామనుకొంటున్నాను. సరే యిదే తీసుకోవచ్చునుగదా.....అని యిటొచ్చాను" అన్నాడు మాట మాటకీ మధ్య ఆగుకూ నానుస్తూ చారి. "పదిలేలా, రిజిస్ట్రేషను ఖర్చులు మీరే పెట్టుకోవాల్సి వస్తుంది కదా! అలా అయితే మీకివ్వడానికి నాకేమీ అభ్యంతరంలేదు" అని పంకజం ఖచ్చితంగా చెప్పింది. "సరే! రామమూర్తిని కూడ తీసుకొస్తాను రేపు. దొడ్డీ అదీ ఎంతవుందో చూచుకొని మనం ధర నిర్ణయించుకొందాం" అన్నాడు నరసింహాచారి.

పంకజం సరేనని లేచి నుంచుంది. చారి ఇక తప్పనిసరిగా లేచి "వీరపరెడ్డి వచ్చి చూసైనా వెళ్ళాడా?" అన్నాడు. పంకజానికి చిర్రెత్తుకొచ్చింది. "అవన్నీ మీ కనవసరం" అని చర్రున లోపలికెళ్ళింది.

రెండురోజులలో కొలతలూ అన్నీ చూసుకోవడం అయింది. చివరకు 9 వేలకు ఖాయమైంది. నరసింహాచారికొన్నాడు. ఇక నగలు కూడా అమ్మించేద్దామనుకొంది. ఎందుకో చారి చేతికిచ్చి అమ్మించాలని పించలేదు తనకి. కాంతమ్మకు చాలా దిగులుగా వుంది. బుచ్చిరెడ్డి దగ్గరుండి అన్ని సదుపాయాలతోనూ కట్టించుకున్న యిల్లది. వీరపరెడ్డి వెళ్లిపోయిన దగ్గరనుంచే ఏదో శని పట్టుకొందనుకొంది కాంతమ్మ. అన్నిటికీమించి పంకజం జబ్బు విషయమే మరీ బెంగగావుంది. కాంతమ్మకి. ఎక్స్‌రే విషయం పంకజానికింకా తెలియలేదు. పంకజానికాయింట్లో ఏదో వెలితిగావున్నట్టు బాధపడింది. అమ్మకం అయిపోయాక ఆ యింట్లో వుండాలంటే ఏదో ముళ్ళుమీద ఉన్నట్టుంది తనకి. ఎంత త్వరలో వీలయితే అంత త్వరలో వెళ్లిపోవాలనుకొంది. ఎక్కడైనా ఒక ఎకరం తోటకొని దానిలో ఒక పూరింటిలాంటిదేదైనా వేసుకొంటే బాగుంటుందనిపించింది. కాంతమ్మవచ్చి ఒకరోజున, "అమ్మా! సోమయ్యగారి భార్య జబ్బుపడితే వేయించాడే ఆ యింటినిఅమ్ముకొంటారట. తోటతోకూడ ఒక ఎకరం వుందట" అంది. ఎంతలో వస్తుందో అన్నది పంకజం. "ఆ యిరువేలు చెబుతున్నారట, బేరంచేస్తే నాలుగువేలిస్తారని మన రామయ్య చెబుతున్నాడు" అంది కాంతమ్మ. ఆ బేరం ఎమిటో రామయ్య ద్వారానే కానీయ్. సోమయ్య గారు కూడా చాలా పెద్దమనిషి, అంది పంకజం.

ఆ రోజు సాయంత్రపు మునిరూపువేళ పంకజం ఆ యిల్లు చూడటానికి కాంతమ్మతో కలిసి వెళ్ళింది. రెండు గదులు, ఒక చిన్న వంటగది వుంది, స్నానానికి అంతే పేరే దొడ్డివుంది. చిన్న వరండావుంది. తోటలో నాలుగయిదు మామిడి మొక్కలూ, సపోటా మొక్కలూ వున్నాయి. సరిగా పోషణా అదీలేదు వాటికి. జబ్బుపడ్డ తన భార్యకోసం విశ్రాంతి తీసుకోడానికి యీ తోటలో చిన్న కుటీరాన్ని సోమయ్య నిర్మించాడు. తరువాత నాలుగేళ్ళకుఆమెకు జబ్బు పూర్తిగా నయమై పోయింది. మద్రాసులో వ్యాపారంపెట్టిన కొడుకుదగ్గిరకు వెళ్ళిపోయారు, పొలాలు కౌలుచ్చి.

బేరం అవీ వారంరోజులలోనే జరిగింది. నాలుగువేలకు ఖాయమైంది. పంకజం రెండు జతల గాజులు, ఒక్కపేట గొలుసు, చెవులకున్న తెల్ల రాళ్ళ దుద్దులు, అనూరాధ యిచ్చిన నెక్లెసు అవీ వుంచుకొని మిగతా పెద్ద నగలన్నీ సోమయ్యగారితో అమ్మించింది. రెండువేల ఆరువందలువచ్చింది. మరిషిని పెట్టించి కొత్తగా కొన్నయింటిని బాగుచేయించడం మొదలు పెట్టింది. "ఇక అవలెల్లుండి ఆ యింటిలోకి మారువచ్చు" అంది పంకజం చాకలితెచ్చిన గుడ్డలను లీరువాలో కాంతమ్మ పెడుతూవుండగా. కాంతమ్మ వూకొట్టి వూరుకొంది. పోస్టుమన్ కేకవిన్న కాంతమ్మవెళ్ళి కవరుతెచ్చి పంకజానికిచ్చింది. "మేము కాశ్మీర్ వెళ్ళలేదు. బెంగుళూర్, ఊటీ మాత్రంవెళ్లి తిరిగొచ్చా వచ్చే సంవత్సరంలో కాశ్మీర్‌కు వెళుతుంటాం. ఇంకా రెండు కొత్త సినిమాలకు కాంట్రాక్టు వచ్చింది. నీవు వెంటనే బయలుదేరి వచ్చిన యెడల రెండు, మూడు నెలలు సరదాగా గడుపవచ్చును" అని అనూరాధ వ్రాసిందని కాంతమ్మతో చెప్పింది పంకజం. "సరే యిద్దరము బయలుదేరుదాం" అంది కాంతమ్మ. ఏవిధంగానైనా పట్టణంలో పంకజానికి ఎక్స్‌రే తీయించవచ్చునని కాంతమ్మ ఆశ. అంతేగా అవసరమైతే మదనపల్లికూడ తీసుకెళ్ళాలనుకుంది. "సరేనం"ది పంకజం.

ఇంటి పనులన్నీ అయిపోయినయ్. మూడోనాడు కొత్త యింటిలో ప్రవేశించారు. కాంతమ్మ పాలు పొంగిస్తానంది. "నీ యిష్టం" అంది పంకజం. వరండా ముందు గదిలో కుర్చీలు వేయించింది. దక్షిణవేపున్న గదిలో కిటికీదగ్గర గామంచం వేయించుకుంది. కిటికీ ప్రక్కనే ఒకమల్లెపొక్క వుంది. పొంగించిన పాల పాయసం వెండి గిన్నెలోవేసి తెచ్చింది కాంతమ్మ.

(ఇంకా వుంది)

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

12-2-1961 ఆదివారము నుంచి 18-2-1961 శనివారము వరకు

గ్రహగతి: మిథునములో కుజుడు - సింహములో రాహువు మకరములో శని, గురులు - 12 వరకు రవి - కుంభములో బుధ, శేషువులు 12 నుంచి రవి - మీనములో శుక్రుడు - ధను, కర్కాటక, కుంభ, మీనములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. విశ్వర్య యోగము కొనసాగుతుంది. కాని వైరము, ధనవ్యయము, హాని సంప్రాప్తమవుతవి. 12 వరకు జయము 12నుంచి ఆరోగ్యము. 13, 14 తేదీలు మంచివి. అశ్విని- 15 వరకు సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి 16 నుంచి సంగీత సాహిత్యాది కళల యందు అభిరుచి. 13 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 17 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రవేశంగము ఇష్టమిత్ర గోష్ఠి క్రియవస్త్రధారణ. భరణి-15 వరకు పరిస్థితులు మారుట 16 నుంచి సంగీత సాహిత్య సరససల్లాపముల యందు ఆసక్తి. 13 బంధుదర్శనము, ధనలాభము. 17 బంధుదర్శనము నాట్య దర్శనము 18 ఇష్టమిత్రగోష్ఠి, చిత్ర వస్త్రధారణ. కృత్తిక - 15 వరకు వరకు వంచకులైన మిత్రులవల్ల మోసము 16 నుంచి మిత్రజన సల్లాపము. 14 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూలత. 18 బంధుదర్శనము అన్యస్థలనివాసము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంతాన యోగజేయములు మేలుగా వుంటవి. శత్రువులు నశించిపోతారు. కాని కుటుంబపీడ, విడువని వ్యయము, కలహము సంప్రాప్తమవుతవి. 12 వరకు దరిద్రదశ 12 నుంచి జయము. 15, 16 తేదీలు మంచివి. రోహిణి- 15 వరకు విచిత్రవస్తులాభము 16 నుంచి ఆకస్మిక ధనవ్యయము 14 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము. 18 బంధుదర్శనము మానసోల్లాసము. మృగశిర- 15 వరకు యత్నీకృత కార్యాలస్యము. 16 నుంచి ఈప్సిత కార్యవిఘ్నము. 15 ఇష్టమిత్రగోష్ఠి, నీచ కార్యప్రీతి.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని, హాని, భేదము, కలహము, అవమానము, విఘ్నములు, దుఃఖము సంప్రాప్తమవుతవి. 12 వరకు ఆరోగ్యము 12 నుంచి దరిద్రదశ. 12, 17, 18 తేదీలు మంచివి. ఆర్ద్ర- 15 వరకు రాజకీయ వ్యవహారాటంకము 16 నుంచి రాజకీయ వ్యవహార భీతి. 15 బంధుదర్శనము, చంచల మనస్సు ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. పునర్వసు- 15 వరకు జూటకాది చిత్ర విచిత్రమలయందు ఆసక్తి 16 నుంచి రాజకీయ వ్యవహారాటంకము. 15 బంధుదర్శనము, చపలత్వము 16 ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. స్త్రీ లాభము ఒనగూడుతుంది. కాని అనారోగ్యముకూడా వెన్నంటి యుంటుంది. హాని దండుగలు, కలహము, సంతాపము సంప్రాప్తమవుతవి. 12, 13, 14 తేదీలు మంచివి. పునర్వసు- 15 వరకు ఆకస్మిక రాజసమ్మానము 16 నుంచి రాజకీయ వ్యవహారజయము 12 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 16 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవల్ల శ్రమ. ఆశ్లేష- 15వరకు మహామహుల మైత్రి 16 నుంచి రాజకీయ వ్యవహార జయము. 12 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన. 16 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము. 17 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము, సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని వ్యసనము, త్రిగుణీకృత భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 12 వరకు శత్రునాశము 13 నుంచి ఆరోగ్యము. 13, 14, 15, 16 తేదీలు మంచివి. 15 వరకు నూతన కార్యనిర్మాణము 16 నుంచి యత్నీకృత కార్యసాధనము 13 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు. పుబ్బ- 15 వరకు ప్రయత్నముతో కార్యసాధనము 16 నుంచి నూతన కార్యనిర్మాణము. 13 బంధుదర్శనము, ధనలాభము. 17 బంధుదర్శనము, క్రయ విక్రయ నైపుణ్యము. 18 ఇష్టమిత్రగోష్ఠి, శిల్పిలాసము. ఉత్తర- 15 వరకు ఆకారణ శత్రుత్వము 16 నుంచి స్వప్రజ్ఞా కార్యాలోచనము. 14 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము, 18 బంధుదర్శనము, సంగీత సరస సల్లాపములు, ఇష్టమిత్రగోష్ఠి, శిల్పిలోలత్వము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆభరణప్రాప్తి యుండగలదు. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని హాని, క్లేశము, పీడ, ధనవ్యయము సంప్రాప్తమవుతవి. 12 వరకు చిత్తచాంచల్యము. 12 నుంచి శత్రునాశము. 15, 16, 17, 18 తేదీలు మంచివి. హస్త- 15 వరకు కించిద్ధనలాభము. 16 నుంచి ఆకారణ శత్రుత్వము. 14 బంధుదర్శనము, అధిక వ్యయము. 18 బంధుదర్శనము: ధన లాభము. చిత్త- 15 వరకు రాజకీయ వ్యవహార భీతి. 16 నుంచి కించిద్ధనలాభము. 15 ఇష్టమిత్రగోష్ఠి, అన్య కుల జులతో పరిచయము.

తులు:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని క్లేశము ద్విగుణీకృతముగా ఉంటుంది. వ్యయముకూడా ద్విగుణీకృతముగానే ఉంటుంది. ఆనారోగ్యము, దరిద్రదశ సంప్రాప్తమవుతవి. 12 వరకు లాభము 12 నుంచి చిత్తచాంచల్యము. 12, 17, 18 తేదీలు మంచివి. స్వాతి- 15 వరకు చిత్తవిభ్రాంతి 16 నుంచి మనస్సునకు ధైర్యము. 15బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ, ! ఇష్టమిత్రగోష్ఠి. కలసివచ్చిన పని చెడుట. విశాఖ- 15 వరకు మిత్రజనవశ కార్యానుకూలత 16 నుంచి చిత్తవిభ్రాంతి. 15 బంధుదర్శనము, పుణ్యకార్యశ్రవణము. 16 ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారములు.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆపద, హాని, వైరము, భీతి సంప్రాప్తమవుతవి. 12 వరకు ఇనుమడించిన సంపద. 12 నుంచి లాభనము. 13, 14 తేదీలు మంచివి. అనూరాధ- 15 వరకు నష్ట ధనప్రాప్తి. 16 నుంచి మిత్రజనవశ కార్యానుకూలత. 12 ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము. 16 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి, శరీర పీడ. జ్యేష్ఠ- 15 వరకు యత్నీకృత కార్యసాధనము. 16 నుంచి నష్టధనప్రాప్తి. 12 బంధుదర్శనము, ధన నిక్కచ్చి. 16 బంధుదర్శనము, సత్కార్యశ్రవణము. 17 ఇష్టమిత్రగోష్ఠి, శ్వేతవస్తులాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆనారోగ్య

గోలకొండ సాహిత్యం

సత్యత్వ దృక్పథాల్లో ఒకటైన "మానసిక వృద్ధికరణము" అను ఫ్రాయిడ్ మహాశయుడురూపొందించడంతో బాలుర ప్రాధాన్యత బాగా గుర్తించబడింది.

మానవుని జీవితంలో శిశు దశ చాలా ముఖ్యమైంది. వయోజన దశలో మానవుని ప్రవర్తన, శిశు దశలో పొందిన అనుభవాలపైనే వుంటుంది అనేది నేడు అందరూ గమనించిన పరమ సత్యం. బాల్యం నుండి చైతన్యతలో, అచైతన్యతలో ఏర్పడే భావ పరిణామాలు, వారి జీవితాలలో పెద్దయ్యాక ప్రతిబింబిస్తాయి. ప్రత్యేకముగా అణగార్చబడిన కోరికలు అచైతన్యతలో అవ్యక్తంగా వున్నా చేస్తూ, పిల్లల్లో ఎన్నో "క్లిష్టతల్ని" ఏర్పరుస్తాయి. ఇవి చైతన్యతలోకి తేబడి, ధైర్యంగా పరిష్కరించే మార్గము చూపకపోతే వారు అసాధారణ మనస్తత్వ వ్యక్తిత్వాల్ని పొందుతారు. శిశు దశయొక్క ప్రాధాన్యతను ఫ్రాయిడ్ తెలుగులోకి తెచ్చాక పిల్లల విద్యా విధానాన్ని గురించిన దృక్పథమూ, వారి సాహిత్య రంగముపై త్రత్యేకమైన శ్రద్ధా రూపొందించబడసాగే యీ బాల్య దశ ఆకృతి పొందించే కాలం. బాల బాలికల సాంఘిక, మానసిక, సాంస్కృతిక, భౌతికాభివృద్ధులన్నీ యీ కాలంలోనే మార్చబడతాయి. బాల సాహిత్యం పిల్లలను సరైన వ్యక్తులుగా తయారు చేయడంలో అత్యంత ప్రధాన స్థానం ఆక్రమిస్తుంది.

బాల సాహిత్యంవల్ల వాళ్ళ భాషాభివృద్ధి, భావనాభివృద్ధి, మానసిక అభివృద్ధి కలుగుతాయి. గొప్ప విషయాలను సులభంగా తెలుపుతూనే విజ్ఞానవంతులవుతారు. దేశంయొక్క సాంస్కృతిక వారసత్వం, బాల సాహిత్యద్వారా పొందగలుగుతారు. బాలుర "సాంఘికీకరణం"లో బాల సాహిత్యంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. సంఘంలో వారి పాత్ర, స్థానం తెలుసుకోగలుగుతారు. ముందు జీవితములో వివిధ పరిస్థితుల్లో ఎట్లా మెలగవలసివస్తుందనేది గ్రహిస్తారు.

ఆయా పాత్రలతో "సర్వమానవత్వం" చెంది ఆనందిస్తారు. నాయకీ నాయకుల జయాపజయాలు తమవిగా భావించి అనుభూతి పొందుతారు.

వాళ్ళ దివాస్వప్నాలకూ, సాంఘిక వాస్తవికతకూ అనుబంధాన్ని ఏర్పరచి, యాదార్థ్య దృక్పథాలను బాల సాహిత్యం రూపొందిస్తోంది. దేశ నాయకుల గాథలూ, వీర గాథలూ వాళ్ళను తేజవరిచి ఉన్నతాశయులుగాతీర్చుతాయి.

విదేశీ బాల సాహిత్యాన్ని పరిశీలిస్తే, మన బాల సాహిత్యం ఎంతో వెనుకబడిందని తెలుస్తుంది. అందులోనూ ఆంధ్ర బాల సాహిత్యం మరీ బాల్య దశలో ఉంది. గత కొలది సంవత్సరాల నుండి క్రొత్త అభివృద్ధి నందుకుంటోంది.

ప్రాచీనాంధ్ర బాల సాహిత్యము తల్లుల జోల పాటల్లోనూ, పిట్టకథల లోనూ నెల్లివిరిసింది. కథలన్నా, పాటలన్నా చెవి కోసుకోని బాలురుండరు. కథ లేని పాట, పాట లేని ఆట మన దేశంలో అరుదే!.

ఆధునిక యుగంలో మానవుల జీవిత విధానాలు రోజురోజుకీ క్లిష్టతమవుతున్న దినాల్లో మానవుల విధులు కూడా మారుతున్నాయి. అందుకనే ఆధునిక మాతలకు అంతగా కథాకథన నైపుణి లేదు; తీరుబడీ లేదు. ఆధునికీకరణం పొందిన జీవిత బాధ్యతలు వారికి కల కాలాన్ని పరిమితము చేస్తున్నాయి. కాని ఏనాటికైనా పిల్లలకు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగించే బాధ్యత గృహిణిదే! తల్లి తండ్రులదే!. పిల్లలు జీవ సంబంధమైన శక్తులతో పుట్టిన ముద్దలు; సంఘమూ, సంస్కృతీ ఇచ్చిన సంపదలకనుగుణంగా వాళ్ళ వ్యక్తిత్వాల్ని రూపొందించే కర్మశాలలు తల్లితండ్రులు.

వారి తర్వాత సాంస్కృతికరణానికి, సాంఘికీకరణానికి తోడ్పడే సాధనాలు పత్రికలూ, పుస్తకాలు. ఇక్కడే బాల సాహిత్యపు ప్రసక్తీ, అవసరమూ కలిగేది. అవి చేసే కథనం మీదే వారి వ్యక్తిత్వాలు ఏర్పడడము ఆధారమైఉంటుంది కనుక బాల సాహిత్యపు ప్రాధాన్యతయే మరువరానిది!

ఆధునిక బాలసాహిత్యాన్ని ఈ క్రింది రకాలుగా విభజించవచ్చును:-

1. శ్రవ్యసాహిత్యం:- ఇది ఏ సంవత్సరములలోపు పిల్లలకు ఉద్దేశింపబడవచ్చును. నర్సరీ స్టేజ్‌లోని వారికి చదువురాదు కనుక వారికి కథలను తెల్పుకొనే పద్ధతి విడదండ్వారానే.

కథ వినాలన్నప్పుడల్లా పిల్లలు "కథ చెప్పమ్మా!" అని అమ్మదగ్గరో, అమ్మమ్మదగ్గరో, నాన్న దగ్గరో చేరుతారు. "అనగా అనగా రాజు..." అనే కథలన్నీ ఇట్లా చెప్పబడేవే. వాళ్ళభాషలో వాళ్ళ మానసిక స్థితికి అనుగుణంగా చెప్పాలి. ఊహాగానానికి ఉద్ధృతి నిచ్చేవిగా నుండాలి. వాళ్ళ భావనా పటిమకు అనుగుణంగా వుండాలి. అప్పుడే వాళ్ళు దీనివల్ల తగిన అనుభూతి పొందుతారు.

పిల్లల కేడియోసాహిత్యం ఈరకంలోకి వస్తుంది.

2. దృశ్యసాహిత్యం:- ఇది 6 నుండి 10 వరకూనున్న బాలురకు ఉపయోగపడుతుందనవచ్చును ప్రాథమిక విద్యా దశలోనున్న వారికి పనికివస్తుంది.

సచిత్ర గ్రంథాలన్నీ ఈ తరగతిలోకి వస్తాయి. ఇవి దృశ్యేంద్రియం ద్వారా విషయ గ్రహణానికి తోడ్పడుతాయి. కేవలాలోచనాశక్తి లేనివారికి ఇవి చాలా ఉపయోగకరం.

శైలిలో వ్రాయబడవచ్చు. ఈ రకమైన కృషిలో శ్రీ పేమరాజు భానుమూర్తి గారిని పేర్కొనవచ్చును.

గద్యసాహిత్యపు అతిముఖ్యమైన రూపం కల్పనాసాహిత్యం. ఇది కథా సాహిత్యం, నవలాసాహిత్యం అనే రకాలుగా ఉంటుంది.

(1) కథాసాహిత్యం:- బాలసాహిత్యంలోకల్లా విస్తరణాధిక్యత కలది కథాసాహిత్యం.

కథలు పలు రకాలుగా, పలు రసములను ఒలికిస్తూఉంటాయి. పిల్లలకు ముఖ్యంగా వీర రసం, అద్భుత రసం, హాస్య రసం అంటే ఇష్టం. కొంత మందికి కరుణ రసమన్నా ఇష్టమే. పిల్లల కథలు ఈక్రింది రకాలుగా ఉంటాయి:-

(1) పౌరాణిక కథలు: రామాయణము, భారతము, భాగవతము మొదలగు పురాణాల నుండి సేకరించి, వారికి వారి భాషలో చెప్పిన కథలు ప్రాచీన సంస్కృతిని చాటుతాయి.

(2) వీరగాథలు:- దేశ నాయకులు, వీరులను గురించి చెప్పిన కథలు. ఝాన్సీ లక్ష్మీ, శివాజీ, గాంధీజీ మొదలగువారి జీవిత గాథలు. ఇవి జాతిలో వారు సమైక్యతా భావము పొందడానికి సహకరిస్తాయి.

(3) కార్యాదరణగల కథలు:— సాహస కృత్యాలు, వీరోచిత చర్యలు, యాత్రలకు సంబంధించిన గాథలు. ఉదా:- గలివర్ యాత్రా కథలు, సిందుబాద్ నావికుని కథలు, కాశీ మజిలీ కథలు మొదలైనవి.

(4) అద్భుత కల్పనా కథలు:- రాక్షసులు, దెయ్యాలు, భూతాలు, మొదలగువానిని గురించిన భయానక కథలు. ఇవి పిల్లలకు ఉద్రేకాభివృద్ధిపై చెడు ప్రభావాన్ని కలిగివుంటాయి. దేవతలు, యక్ష కన్యలు మొదలగువారిని గురించిన కథలైతే, అవి వారిని దివాస్వాప్నికులుగ మార్చే ప్రమాదం ఉంది.

(5) పక్షులకు, జంతువులకు చెందిన కథలు:- ఈగ కథ, చీమ కథ, చేప కథలు అందరూ ఎరిగినవే. పంచతంత్రం, యీసబు కథలు ఈ కోవకు చెందినవే. పిల్లలు మనుషుల పాత్రలతోకన్న జంతు పాత్రలలో "తదేకత్వం" పొందుతారని ఆధునిక మనస్తత్వ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఈ కథలు ప్రజాదరణ పొందడానికి యిదే కారణం. ఈ కారణంవల్లనే పిల్లల "వొకేషనల్ టెక్నిక్" యందు జంతువులు, పక్షులు గల చిత్రాలను ఉపయోగిస్తున్నారు.

(6) హాస్య కథలు:— హాస్య ప్రియులుకాని మనుష్యులే లేరు. పిల్లలూ హాస్యాన్ని ఆనందిస్తారు. తెనాలి రామలింగని కథలు, పరమానందయ్య శిష్యుల కథలూ యీ రకానికే చెందుతాయి.

"దుంబు" కథ "బుడుగు చిచ్చుల పిడుగు" కథ హాస్యాన్ని చాటేవే!

(7) వైజ్ఞానిక కథలు:- రైలుకథ, కారుకథ, విమానంకథ, ఆకుస్కాంతం కథ మొదలైనవన్నీ విజ్ఞానాభివృద్ధిని నులభశైలిలో పిల్లలకుఅందించేవి.

చిత్రగ్రహం మొదలైనవి వైజ్ఞానిక కల్పనా సాహితికి చెందిన వనవచ్చు.

(8) పొడుపుకథలు:- ఇవి కూడా మన సంస్కృతిలో ఒక భాగంగా ఉంటున్నాయి. ఇవి మెదడుకు మేత బెట్టేవి. ఆలోచనలను రేకెత్తిస్తాయి. పొడుపుకథల్ని కనిపెట్టడంలో వాళ్ళ ఊహాశక్తి బాగా పదును దేరుతుంది.

బాలసాహిత్య రచన; ప్రచురణ:- నేడు ప్రతివారు బాలసాహిత్య రచనకు, ప్రచురణకు ఉపక్రమిస్తున్నారు. క్రొత్తగా రచనా వ్యాసంగానికి పూనుకునే వారికి ఇదే రంగం సాధన మార్గమవుతోంది.

కాని పిల్లలకు న్యాయం చేకూర్చాలన్నా వారి అభివృద్ధికి సహకరించాలన్నా బాలసాహితిని రచించడం అంత సులభమైన పనికాదు. తగిన కృషి, బాల మనస్తత్వ మననం బాగా చేయందే వ్రాయరాదు. వారి భాషలో వారి మేధస్సుకు అందేటట్లు వారి చిత్త ప్రవృత్తులకు అనుగుణంగా వ్రాయవలెనేది నిర్వివాదాంశం. మనం అందించే భావాలు వాళ్లకు సులభంగా గ్రహించేటట్టుగా ఉండాలి.

అంతేకాని వట్టి వ్యాపారదృష్టి ఏదో వ్రాయాలనే ఆకాంక్షలతో తరమబడి వ్రాయగా వెలువడే సాహిత్యం పిల్లలకు మేలుకన్న కీడెక్కువ చేస్తుంది.

ప్రచురణ విషయంలోకూడా తగిన ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఏ దశలోని బాలురకు రచనల నుద్దేశిస్తున్నామో నిర్ణయించుకుని, వారికి తగిన టైపూ, రంగురంగుల చిత్రాలూ ఎంచుకోవాలి. ఒక్క టైటిల్ పేజీ చక్కగా అచ్చొత్తించి "బొమ్మల" పుస్తకం అని అచ్చువేస్తే చాలదు.

అదీగాక బాలసాహిత్యం వ్యాపారస్తుల చేతుల్లోంచి సాహితీ సంస్థల చేతుల్లోకి వొచ్చినప్పుడే బాలల శ్రేయోభివృద్ధి కనుకూలమైన సాహిత్యం వెలువడుతుంది.

ప్రభుత్వంకూడా ప్రత్యేకము బహుమతులు ఇవ్వడమనే పరోక్ష రూపంలో సీగాక, ప్రత్యక్షంగా కొన్ని ఉత్తమ గ్రంథాలను నిపుణుల ద్వారా వ్రాయించి ప్రకటింపజేయడముద్వారా బాల సాహిత్యాభివృద్ధికి చేయూతనివ్వాలి.

ముగింపు:- బాలలే భావి ప్రపంచ పౌరులు; రాబోయే సమాజం నేటి వారి స్థితిగతులపైన ఆధారపడుతుంది. వారి మానసిక, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధిపైన దేశాభివృద్ధి ఆధారపడి వుంది.

వారి జీవితాన్ని రూపొందించే సాధనాల్లో అతిముఖ్యమైంది సాహిత్యము. కనుకనే తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, బాల సాహిత్య రచయితలూ వహించాల్సిన బాధ్యత కూడా చాలా పెద్దది.

* శ్రీ శాంతి కృష్ణమూర్తి *

మన భారత దేశంలో బాల సాహిత్యానికి పునరుజ్జీవనం కల్పించింది శ్రీ రవీంద్రనాథ్ టాగూర్ అనవచ్చు. ఆయన "రాగం, తాళం కలిస్తే పిల్లలు నర్తిస్తారు; రాగం, తాళం కలిస్తే వారి గానాలాలాపాలు" అంటూ పాందీ ప్రస్తావన చేశాడు.

బాల సాహిత్యం ఎక్కువ భాగం గేయ రూపంలోనే వుంటుంది. ఆ గానాలాపనలోనే పసిడి హృదయాలు స్పందనంజెంది, ఆనందముతో నర్తిస్తాయి.

బాల సాహిత్యాన్ని పెక్కు తరగతులుగా విభజించవచ్చును.

1. ప్రాచీన బాలసాహిత్య :- ఇది లాలిపాటలు, జోలపాటలు, పిట్టకథలు కట్టుకథలు, పురాణగాథలు, వీరగాథలు మొదలగు రూపాలలో అనుశ్రుతంగా వొస్తోంది. పొడుపు కథలు కూడా సాంస్కృతిక వారసత్వ ప్రసాదితాలేనవచ్చు.

2. ఆధునిక బాల సాహిత్యం:- ఆధునికాంధ్ర బాలసాహిత్యం పుస్తకాల రూపంలోనూ, పత్రికలరూపంలోనూ ప్రత్యక్షమవుతుంది.

మొదటిసారిగా "బాల" పత్రిక ద్వారా బాలసాహిత్యాన్ని పత్రికా రూపంలో సమర్పించినఖ్యాతి న్యాయపతి దంపతులకు దక్కుతుంది. తర్వాత చక్రపాణిగారి "చందమామ" పెక్కు భాషల్లోనూ, "బాలమిత్ర" మొదలగు పత్రికలు బాల సాహిత్యానికి పట్టం కట్టాయి.

నేడు ప్రతి దినపత్రిక, వారపత్రిక బాలసాహిత్యపు శీర్షికను కలిగివుండకుండా వెలువడడంలేదు. ఆంధ్రప్రభలోని "బాలప్రభ", ఆంధ్రవారపత్రికలోని "బాలసాహితి", గోలకొండ పత్రికలోని "బాలవిహార్", ప్రజామతలోని "బొమ్మరిల్లు" ఇంకా విశాలాంధ్ర మొదలగు పత్రికలలోని శీర్షికలు దీనికుదాహరణలు.

శ్రీ "కవిరావు", శ్రీ బి. వి. నరసింహారావు మొదలగు "బాల సాహిత్య"కులుకూడా బయలు దేరారు.

ఆకాశవాణివారు వివిధ కేంద్రాల నుండి బాలల ప్రోగ్రాములు తరచు వినిపింప జేస్తున్నారు. ప్రభుత్వము బాలసాహిత్యానికి ప్రత్యేకం బహుమతులు ప్రకటించి ప్రోద్బలమిస్తోంది. శ్రీ గిడుగు వేంకటసీతాపతి మొదలగు వారి ఆధ్వర్యాన కొన్ని "పర్యాపాపు"లనుకూడా నడిపింది.

బాలలకోసం ప్రత్యేకం చలనచిత్రాలు నిర్మించబడుతున్నాయి.

ఇదంతా దేశం బాలసాహిత్య ప్రాముఖ్యాన్ని గుర్తించడాన్ని పేనోళ్ళ చాటుతుంది.

బాలసాహిత్య రచనారీతులు ఈ క్రింది విధంగా ఉంటాయి:-

(1) పెద్దలు పిల్లలకోసం వారి భాషలో పెద్దల్ని గురించి నులభ శైలిలో వ్రాసినవి;

(2) పెద్దలు పిల్లల్ని గురించి పిల్లల కోసం వ్రాసినవి;

(3) పిల్లలేతమకోసం తామువ్రాసుకొన్నవీని.

పిల్లల భారతం, పిల్లల భాగవతం బొమ్మల రామాయణం, మిత్రలాభం, మిత్రభేదం మొదలైనవి ఉదాహరణములు.

అన్నింటిలోనూ ఆంధ్రవారపత్రిక వారి కృషి ప్రశంసనీయం.

మిగతా పుస్తకాలు "సచిత్ర"మని పేరు పెట్టుకున్నా అవి పూర్తిగా బొమ్మల పుస్తకాలుకావు. వాటికి వ్యాపారదృష్టితప్ప సాహిత్యకాంక్ష లేదు.

ప్రస్తుతం ప్రజామతలో వస్తున్న "మహామాంత్రికుడు మాండ్రేక్" అనే కథ మాదిరిగా ఉండాలి. బొమ్మల పుస్తకాలు "వరల్డు క్లాసిక్స్ ఇల్లస్ట్రేటెడ్" వారి పుస్తకాల మాదిరిగా ఉండాలి. అల్లా రంగుల్లో ఉంటే పిల్లల్ని బాగా ఆకర్షిస్తాయి.

రంగుల చిత్రకథలివ్వడం "చందమామ"ది అగ్రతాంబూలం. కాని అందులో కథలుకూడా స్టీరియోటైపుగా, పుక్కిటి పురాణాల పునర్కథనాలుగాఉంటున్నాయి. కొన్ని పేజీలైనా ఆధునిక సమస్యలకు నేటి సాంఘిక సాంస్కృతిక వాతావరణాన్ని ప్రతిబింబించే కథలకూ వారు వినియోగిస్తే గొప్ప సాహిత్య సేవ చేసిన వారవుతారు.

పిల్లల నాటకాలు, పిల్లల చలనచిత్రాలనూబాలసాహిత్యపు ప్రయోగపూర్వక రంగాలనవచ్చును. ఇవి రెండు రకాలుగా ఉంటాయి. (1) పిల్లల కథలను ప్రతిబింబించేవి: వీటిలో పిల్లలు; వేషధారులూ పిల్లలే! (2) పిల్లల సమస్యలకు సంబంధించినవి. వీటిలో పిల్లలూ, పెద్దలూకూడా పాల్గొంటారు. సమస్య మాత్రం వారికి చెందినదై ఉంటుంది. వారి నిజజీవితానికి అనుకూలమైనవి బాగా జయప్రదమవుతాయి. అంతేగాని వయోజన దృక్పథంతో వారి సమస్యల నెదుర్కొన్న నాటికలూ, చిత్రాలూ జయప్రదమవవు.

నాటకాలైతే వారికి ఎక్కువగా పాల్గొనే వీలుండడంవల్ల నిర్వహణలోను, వివిధ విషయాలలో పాల్గొంటూరు కనుక వారి పెక్కు తరితర శక్తుల అభివృద్ధికికూడా తగిన దోహదం లభిస్తుంది.

నాటకాలు, చిత్రాలయందు శ్రవ్య దృశ్య విధానాలు మేళవించబడినందువల్ల పిల్లలకు ఎక్కువ మనోరంజకంగా ఉంటాయి. నులభంగా నేర్చుకుంటారు.

3. పఠన సాహిత్యం:- ఇది పదకొండు సంవత్సరములు పైబడిన వారి నుండి వయోజన దశ చేరబోతున్న వారివరకూ పనికొస్తుంది. వారికి వారే చదువుకుని ఆనందించ కలిగిన దశలో ఇవి ఉపకరిస్తాయి.

గేయసాహిత్యం, గద్యసాహిత్యం అనేవి ముఖ్యరూపాలు. నాటకాలు రెండు రూపాల్లోనూ ఉండవచ్చును; రెండు రూపాలూకలిపి రూపొందింపబడవచ్చును. వైజ్ఞానికశాస్త్రం, గద్య సాహిత్యపు భాగంగా పిల్లలకు సులభ శైలిలో వ్రాయబడవచ్చు. ఈ రకమైన కృషిలో శ్రీ పేమరాజు భానుమూర్తి గారిని పేర్కొనవచ్చును.

గద్యసాహిత్యపు అతిముఖ్యమైన రూపం కల్పనాసాహిత్యం. ఇది కథా సాహిత్యం, నవలాసాహిత్యం అనే రకాలుగా ఉంటుంది.

(1) కథాసాహిత్యం:- బాలసాహిత్యంలోకల్లా విస్తరణాధిక్యత కలది కథాసాహిత్యం.

కథలు పలు రకాలుగా, పలు రసములను ఒలికిస్తూఉంటాయి. పిల్లలకు ముఖ్యంగా వీర రసం, అద్భుత రసం, హాస్య రసం అంటే ఇష్టం. కొంత మందికి కరుణ రసమన్నా ఇష్టమే. పిల్లల కథలు ఈక్రింది రకాలుగా ఉంటాయి:-

(1) పౌరాణిక కథలు: రామాయణము, భారతము, భాగవతము మొదలగు పురాణాల నుండి సేకరించి, వారికి వారి భాషలో చెప్పిన కథలు ప్రాచీన సంస్కృతిని చాటుతాయి.

(2) వీరగాథలు:- దేశ నాయకులు, వీరులను గురించి చెప్పిన కథలు. ఝాన్సీ లక్ష్మీ, శివాజీ, గాంధీజీ మొదలగువారి జీవిత గాథలు. ఇవి జాతిలో వారు సమైక్యతా భావము పొందడానికి సహకరిస్తాయి.

(3) కార్యాదరణగల కథలు:— సాహస కృత్యాలు, వీరోచిత చర్యలు, యాత్రలకు సంబంధించిన గాథలు. ఉదా:- గలివర్ యాత్రా కథలు, సిందుబాద్ నావికుని కథలు, కాశీ మజిలీ కథలు మొదలైనవి.

(4) అద్భుత కల్పనా కథలు:- రాక్షసులు, దెయ్యాలు, భూతాలు, మొదలగువానిని గురించిన భయానక కథలు. ఇవి పిల్లలకు ఉద్రేకాభివృద్ధిపై చెడు ప్రభావాన్ని కలిగివుంటాయి. దేవతలు, యక్ష కన్యలు మొదలగువారిని గురించిన కథలైతే, అవి వారిని దివాస్వాప్నికులుగ మార్చే ప్రమాదం ఉంది.

(5) పక్షులకు, జంతువులకు చెందిన కథలు:- ఈగ కథ, చీమ కథ, చేప కథలు అందరూ ఎరిగినవే. పంచతంత్రం, యీసబు కథలు ఈ కోవకు చెందినవే. పిల్లలు మనుషుల పాత్రలతోకన్న జంతు పాత్రలలో "తదేకత్వం" పొందుతారని ఆధునిక మనస్తత్వ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఈ కథలు ప్రజాదరణ పొందడానికి యిదే కారణం. ఈ కారణంవల్లనే పిల్లల "వొకేషనల్ టెక్నిక్" యందు జంతువులు, పక్షులు గల చిత్రాలను ఉపయోగిస్తున్నారు.

(6) హాస్య కథలు:— హాస్య ప్రియులుకాని మనుష్యులే లేరు. పిల్లలూ హాస్యాన్ని ఆనందిస్తారు. తెనాలి రామలింగని కథలు, పరమానందయ్య శిష్యుల కథలూ యీ రకానికే చెందుతాయి.

"దుంబు" కథ "బుడుగు చిచ్చుల పిడుగు" కథ హాస్యాన్ని చాటేవే!

(7) వైజ్ఞానిక కథలు:- రైలుకథ, కారుకథ, విమానంకథ, ఆకుస్కాంతం కథ మొదలైనవన్నీ విజ్ఞానాభివృద్ధిని నులభశైలిలో పిల్లలకుఅందించేవి.

చిత్రగ్రహం మొదలైనవి వైజ్ఞానిక కల్పనా సాహితికి చెందిన వనవచ్చు.

(8) పొడుపుకథలు:- ఇవి కూడా మన సంస్కృతిలో ఒక భాగంగా ఉంటున్నాయి. ఇవి మెదడుకు మేత బెట్టేవి. ఆలోచనలను రేకెత్తిస్తాయి. పొడుపుకథల్ని కనిపెట్టడంలో వాళ్ళ ఊహాశక్తి బాగా పదును దేరుతుంది.

బాలసాహిత్య రచన; ప్రచురణ:- నేడు ప్రతివారు బాలసాహిత్య రచనకు, ప్రచురణకు ఉపక్రమిస్తున్నారు. క్రొత్తగా రచనా వ్యాసంగానికి పూనుకునే వారికి ఇదే రంగం సాధన మార్గమవుతోంది.

కాని పిల్లలకు న్యాయం చేకూర్చాలన్నా వారి అభివృద్ధికి సహకరించాలన్నా బాలసాహితిని రచించడం అంత సులభమైన పనికాదు. తగిన కృషి, బాల మనస్తత్వ మననం బాగా చేయందే వ్రాయరాదు. వారి భాషలో వారి మేధస్సుకు అందేటట్లు వారి చిత్త ప్రవృత్తులకు అనుగుణంగా వ్రాయవలెనేది నిర్వివాదాంశం. మనం అందించే భావాలు వాళ్లకు సులభంగా గ్రహించేటట్టుగా ఉండాలి.

అంతేకాని వట్టి వ్యాపారదృష్టి ఏదో వ్రాయాలనే ఆకాంక్షలతో తరమబడి వ్రాయగా వెలువడే సాహిత్యం పిల్లలకు మేలుకన్న కీడెక్కువ చేస్తుంది.

ప్రచురణ విషయంలోకూడా తగిన ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఏ దశలోని బాలురకు రచనల నుద్దేశిస్తున్నామో నిర్ణయించుకుని, వారికి తగిన టైపూ, రంగురంగుల చిత్రాలూ ఎంచుకోవాలి. ఒక్క టైటిల్ పేజీ చక్కగా అచ్చొత్తించి "బొమ్మల" పుస్తకం అని అచ్చువేస్తే చాలదు.

అదీగాక బాలసాహిత్యం వ్యాపారస్తుల చేతుల్లోంచి సాహితీ సంస్థల చేతుల్లోకి వొచ్చినప్పుడే బాలల శ్రేయోభివృద్ధి కనుకూలమైన సాహిత్యం వెలువడుతుంది.

ప్రభుత్వంకూడా ప్రత్యేకము బహుమతులు ఇవ్వడమనే పరోక్ష రూపంలో సీగాక, ప్రత్యక్షంగా కొన్ని ఉత్తమ గ్రంథాలను నిపుణుల ద్వారా వ్రాయించి ప్రకటింపజేయడముద్వారా బాల సాహిత్యాభివృద్ధికి చేయూతనివ్వాలి.

ముగింపు:- బాలలే భావి ప్రపంచ పౌరులు; రాబోయే సమాజం నేటి వారి స్థితిగతులపైన ఆధారపడుతుంది. వారి మానసిక, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధిపైన దేశాభివృద్ధి ఆధారపడి వుంది.

వారి జీవితాన్ని రూపొందించే సాధనాల్లో అతిముఖ్యమైంది సాహిత్యము. కనుకనే తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, బాల సాహిత్య రచయితలూ వహించాల్సిన బాధ్యత కూడా చాలా పెద్దది.

బాల్జాక్ కథ:

అతడు - ఆమె

దూరాన్నుంచి దగ్గరవుతున్నది, టకటక" మనేశబ్దము. సర్వసాధారణంగా ఆప్రాంతాలలో ఆ పరిసరాలలో వినబడే శబ్దమేఅది. విరిగిన కాలువల్ల అశక్తుడైన ఓ మాజీ సైనికోద్యోగి కర్రను ఊతగా తీసుకు నడుస్తుంటాడు, అక్కర నేలకు తాకినపుడు అయ్యేశబ్దమే "టకటక".

మనిషి యౌవనంలోవున్నా నేడు మాత్రం యౌవనపు పొలిమేరలుదాటి కౌమారదశలో కాలుపెట్టిన ఖాడీలా కనిపిస్తున్నాడు. కరకుదేలిన మొహం నల్లగా ఎర్రగా కమిలినట్లుంటుంది. ఆమొహంలో కరుణ, వాత్సల్యం, ప్రేమ మానవత ఒకనాడుండేవేమో?- ఈనాడుమాత్రము వాటి జాలూకు ఛాయలైనా కంచుకాగడాకు కనుపించటములేదు. విశాలమైన నుదురు, ముడుతలుపడి ఎండి వీటలువారిన భూమిలా ఉంటుంది. తలమీద చవిటి భూమిలోని పంటలా వెంట్రుకలు అస్తుబిస్తుగాఉంటాయి. కోపేదులాంటి ముక్కుకిరువైపులా నిశితంగా, తీక్షణంగా వాడిగాచూస్తూ నాగుపాములా కదిలేకళ్ళు. ఆనేత్రాల వేడి వాడి తనమే ఎదుటిమనిషిని భయపెట్టేది. కాలునిరగటంవల్ల అతనికక్తి సాముద్రాయిలు ఆ నేత్రాలలో చేరినవా అనిపిస్తుంటయ్.

ఒకానొకనాడు అతడూ సామాన్యుడే! యువకుడు, ఆనాడు ఏనుగంత బలం, నక్కకున్నన్ని జిత్తులున్నాయి, భుజబలం, బుద్ధిబలం ఏకమయి అతడికి ఆనాడు సాధించలేనిదంటూ ఏమీ లేదనిపించేది. ప్రపంచంలో అసాధ్యం, చేతగానితనం, మానవుడిలోని బలహీనత అశక్తతవల్ల పుట్టినయ్‌అని, సృష్టిలో మానవశక్తే అతీతమైనదని అతడి దృఢనమ్మకం. ఆనమ్మకమే అతడికి రెట్టింపు ఉత్సాహాన్ని చ్చింది.

మనిషన్నతరు వాతఅశయాలుండకపోవు. ఆశయాలు నెరవేర్చుకోటానికి ఆశలుంటాయి, ఆశలు మానవుడిని భవిష్యత్తుకు పడిపిస్తుంది, వజ్రదేహుడిని చేస్తుంది. ఎన్నోవిధాల ఎన్నో మార్గాలఆశయసాఫల్యంకోసం అందిన అధారం పట్టుకు ప్రాకులాడాడు. ఆశయాల ఫలితాలు ఎండమావులైనా చలించలా!

యుద్ధంలో సైనికుడిగా చేరాడు. మానవుడిని మానవుడు అకారణ వైరముతో చిత్రహింస, మారణహోమం, ప్రారంభమైనాయి. మానవ స్వాతంత్ర్యంకోసం, మానవులహక్కులకోసం మానవుల మర్యాదకొరకు గాదు ఈ సైన్యం పోరాడేది, కొందరి అధికార తృష్ణ చల్లార్చుటంకోసం తన యావత్ శక్తినిఆహుతిచేసి అధికార్లనుమెప్పించి తన అగోచర భవిష్యత్ జీవితాన్ని సుగమం చేసుకోవాలని వార్ధక్యంలో పిల్లాపాపతో సుఖమయంగా గడపాలనే ఆకాంక్షే, ఈయుద్ధంలో అతడిని పనిచేయించినయి. ఫలితం ఏదైనా, ప్రస్తుత కర్తవ్యతనుండి భాధ్యతనుండి విముఖుడుగాక విధిని నెరవేర్చాడు. ప్రతియుద్ధంలోనూ ప్రాణాలుతెక్కుచేయక అజేయులైన శత్రు సైనికులు తుపాకీగుండ్ల కుంభవృష్టికితట్టుకుంటు, ముందుకుసాగాడు. చలిలో, వానలో, ఎండల్లో, అరణ్యాలలో, కొండలలో. శత్రువుల యుక్తి ప్రయుక్తులనుండి తట్టుకుంటూ, అధికార్లమెప్పు పొందుతూ పురోగమించాడు.

ఒక్కొక్కసమయంలో గాఢనిద్ర లోంచి లేచి తుపాకీసర్దుకుని బాయినెట్ సరిచేసుకుని అకస్మాత్తుగా మీద పడేశత్రువును నిర్జించాలి, మరో సమయంలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని శత్రువులబారినుండితప్పుకుంటూ ప్రాణరక్షణ చేసుకోవాలి.

యుద్ధం లో పనిచెయ్యటమంటే సామాన్యమైనపనిగాదు. రెండుజయాపజయాలనే పర్వతాలమధ్య విధనే తాడుమీద నడవటం లాంటిది.

ప్రతియుద్ధంలో జయాపజయాలు బేరీజువేసి అసలుతేలిస్తే మొత్తంమీద విజయం వీరిదే అయింది. అతడుపనిచేసిన ప్రతిచోట అతనే విజయకారకుడయ్యాడు. ప్రతివారికి అతనంటే గౌరవం, మన్ననా, ఆదరణ, అభిమానముపర్వడ్డాయి, వాటితోపాటే పెరిగింది. ఓ పదాతిదళానికి నాయకుడయ్యాడు.

యుద్ధవ్రత తగ్గింది కొన్ని రోజులకు. శత్రుసైన్యాల చిల్లరదాడులు తప్ప, ప్రధానదాడులు మానేశారు. ఆసమయంలో ముఖ్యసైనికదళాన్ని ఉపసంహరించివేసి కొద్దిపాటి సైన్యాన్ని ఈతని నాయకత్వంలో వుంచారు.

ఆసమయంలోనే ఈతడు తనభార్యను దరిచేర్చుకున్నాడు. ఆమె చక్కటిది. చదువు సంధ్యలేలా ఆమె వాడరకురాలు.

ఉప్పొంగే యౌవనాన్ని కలవరపెట్టే పడుచుదనాన్ని క్రూరంగా అణచివేసే యావత్ శక్తిని తన కర్తవ్య పరాయణతపై కేంద్రీకరించిన ఇతడు మెరుపులాంటి స్త్రీ సౌందర్యాన్ని గుర్తించకుండాఆరాధించకుండా వుండలేకపోయాడు. అది సాధ్యంగాదేమో "ఊరంతా ఆయనకి లోకువ, మా ఆయన నాకులోకువ" అన్నదిట ఓ ధీలాసాగల యిల్లాలు. అందుకే "ఎంత వారలైనా కాంతదాసులే" ఎప్పుడో ఒకప్పుడు!

కవ్వించే ఆమె పక్షస్థలాన్నీ, మెరిసే ఆమె దేహాన్నీ, అర్ధనిమీలితాలైపురుషుడిలో కామాన్నీ, పశువాంఛనీ రేపే ఆ మేనే త్రాల్ని క్షణక్షణం అనుక్షణం ఆశగా కసిగా తీయగాచూసేవాడు. అదేధ్యాస!! అదే కర్తవ్యం!! అదేభాధ్యత!! ఆమెఅందానికి, సౌందర్యానికి యితడు లాలసుడైనాడు. వివశుడైనాడు. ఆత్మనిగ్రహాన్ని మనోస్థయిర్యాన్నీ కోల్పోయాడు. మధించినకొద్దీ తనివి తీరని సుఖం! "ఇన్నాళ్ళూ మూఢుడనై ఎంతటిసుఖాన్ని, ఆనందాన్నిపోగొట్టుకున్నాను." లనేబాధకలిగింది.ముందు ముందైనా అలాంటి తప్పిదం చేయకూడదని తలపోశాడు, అదేదీక్షతో ఆమెని ఆరాధించాడు.

అర్ధరాత్రి సమయంలో ఓనాడు దాడిజరిగింది.

పురావస్తు పరిశోధన:

చారిత్రక అవశేషాలు

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు

భూగర్భశాస్త్రం తెలిసిన పండితులు సృష్టి పరిణామం క్రమంగా జరిగిందనీన్నీ, భూభాగం కరగబడిన ముద్దలవి పెక్కు సంవత్సరాలు మొట్ట మొదలు ఉండేదనీన్నీ, వేడిగాలులు చల్లారి జీవితోటికి వాసయోగ్యంగా అయినదనీన్నీ చెప్పినారు. సృష్టి ప్రారంభకాలానికి ఆజాయిక్ యుగ మనియు, తరువాత సిలూరియన్ కాంబ్రియన్, లారెంషియన్ యుగ ములు వచ్చినవనియు చెప్పినారు. ప్రాచ్య, పాశ్చాత్య పండితుల వివిధ సిద్ధాంతాలనుబట్టి సృష్ట్యాది ఇప్పటికి 196 కోట్ల, 8 లక్షల, 55 వేల 56 సంవత్సరములయినట్లు తెలుస్తూ వున్నది. గత ముప్పది లక్షల సంవత్సరాలలో మూడు హిమప్రళయాలు సంభవించి ప్రపంచం నాశనమయి పోయింది. కడాపటి హిమప్రళయం 80 వేల సంవత్సరాల క్రిందట జరిగిందట! వీటికి తోడుగా భూకంపాలు, అగ్నిపర్వతాలు, ఉప్పెనలు ఇతర కాలవైపరీత్యాలు అప్పుడప్పుడు సంభవిస్తూ వుండేవి. వీటివల్ల పట్టణాలు, పల్లెలు నశించినవి. ప్రజలు మరణించారు. మృగాలు, పక్షులు, ఇతర జంతుజాలము, చేతన, అచేతన పదార్థాలు రూపుమాసిపోయినవి. భూమి క్రుంగిపోయి అచ్చట సముద్రాలు ఏర్పడినవి. సముద్రభాగం మేటవేసి భూభాగంగా మారింది. ఇదంతా భూగర్భం తొలిచి పరిశోధించటంచేత తెలిసింది. హిమప్రళయానికి ముందు మానవులున్నట్లు భూమినుండి త్రవ్వి తీయబడిన శిలారూపకమైన జంతు సంబంధములగు వస్తువులందు మానవ కళేబర చిహ్నాలు కనబడినవి. ఈ చిహ్నాలనుబట్టి ఇది 2 లక్షల 40 వేల సంవత్సరాల క్రిందట జరిగిన విషయమని ప్రొఫెసరు జె. డబ్ల్యు. డేవరు పండితుడు తెలిపియున్నాడు. ఇట్లే మనము పురాణాలలో చదివే కరభ, సాళ్వములు, వింత వింత మృగాలు, పక్షులు పెంచలగుళాని కంకాళములు భూగర్భంలో దొరికినవి. ఇట్లు మనకిప్పుడు అసలు రూపములు కనబడక, భూగర్భంలో దొరకే వాటి చిహ్నాలను "అవశేషాలు" అంటాయి, దీనినే ఇంగ్లీషులో "రిలిక్స్" అంటారు. "ఈ రిలిక్సుల ఆధారంతో ప్రాచీన ప్రజల శేష భాషలు, ఆచారములు, పరికరములు, వృత్తులు, రుచులు మొదలగు వాటిని గ్రహించి చరిత్రలు నిర్మిస్తున్నారు. ఈ విషయంలో పురావస్తు పరిశోధన శాఖవారు ఎన్నో మట్టి దిబ్బలను త్రవ్వి అదు దాగియున్న రిలిక్సును అనగా మిగిలియున్న వస్తువులను బయటికితీసి శ్లాఘనీయంగా పని చేస్తున్నారు. అట్లు దొరికిన అవశేషాలను గూర్చి కొంత కొంత తెలిపి మన ప్రాచీన లయిన మానవుల సంగతి కొంత మనవి చేస్తున్నాను. ఈ అవశేషాలలో మన కంటికి నచ్చని ఎంతటి అల్పవస్తువయినప్పటికీనీ, చరిత్ర దృష్టిలో ఎంతో మహత్తు కలిగియున్నది.

భారత సర్కారు అర్షశాఖవారు సాగించినత్రవ్వకాలలో, మోహెంజోదారో" మహా ఘనమయినది. ఈ ప్రాంతము సింధుదేశములో నున్న . ఈ ప్రాంతాన్ని త్రవ్వి నప్పుడు గొప్ప పట్టణమే బయట పడ్డది. అంతా శిథిలాలలో కూడుకొని ఉన్నప్పటికీ మంచి పథకంతో నిర్మాణము అయిన పట్టణముగా వున్నది; లాంకషైరు పట్టణ మధ్యలోవున్నా నా అనిపించిందట ఒక ఇంగ్లీషువానికి. మోహెంజోదారో అనగా "మృతుల పట్టణము" అనియో, మోహనుని పట్టణము అనియో అర్థము. ఇది సుమారు ఐదు వేల సంవత్సరాల క్రిందట ఉండియుండెనని నిశ్చయించినారు.

మోహెంజోదారోలో ఉత్తర దక్షిణముగా పెద్ద వీధి వున్నది. పెద్ద పెద్ద భవంతులున్నవి. ఇప్పట పెద్ద మూపురం గల ఆంబోతు, దున్నపోతు, గొర్రె, ఏనుగు, పంది, ఒంటెల యొక్క అస్థిపంజరములు కొరకినవి. ఆ పట్టణంలో యీ జంతుజాలము వుండేవన్నమాట. కాపెనుము, ఖడ్గమృగము, పెద్దపులి, కోతి, కుక్క, ఛల్లూకం, దుప్పి మొదలగు వాటికి సంబంధించిన మట్టి బొమ్మలు దొరకినవి. ఈ జంతువులనుగూర్చి వారికి తెలిసినట్లు స్పష్టమగుచున్నది.

ఇప్పట ఒక్క బట్ట ముక్కగూడ కొరకకపోయినప్పటికి, అచ్చట దొరకిన గచ్చు విగ్రహాలనుబట్టి మనము కొంత గ్రహించవచ్చును. ఆ జనులు నడిముకు పైభాగమున ఉత్తరీయము, క్రింది భాగమున అంతరీయము- ఇట్లు రెండు వస్త్రములను ధరిస్తూవుండిరి. పురుషుల దుస్తులలో, స్త్రీల దుస్తులలో అంతగా భేదం లేదు. నూదులు కనబడ్డవి. కాబట్టి వారికి కుట్టు పని కూడ తెలియును.

సొమ్ములు, ఉంగరాలు, కంకణములు, గాజులు, వడ్డాణములు, అందెలు, పూసలు, దండకడియాలు మొదలగునవి బంగారు, వెండి, రాగి, కంచు, దంతము, మట్టితో చేయుచుండిరి. చేతులకు పెట్టుకునే కంకణం గుండ్రని పూసలు గల ఆరు కుచ్చులతో నిండియుండి ఎంతో పనితనం చూపుతున్నది. నిపుణులయిన కంసాలురు ఉండిరి.

విలాస వస్తువులలు పెట్టుకునే దంతపు, లోహపు, మృణ్మయ, రాతి బరిణెలు కనబడినవి. విలువగల సువాసన ద్రవ్యాలను ఉంచుకునే నాలుగు అరల డబ్బీలున్నవి. దంతపు బరిణలలో కుంకుమ, కాటుక, పెంగ మనుకు పూసుకొనే తెల్లని చిన్నవంటి పదార్థము, పచ్చని మట్టి ముద్దలు కనబడినవి. వీటినిబట్టి ప్రాచీన సింధు దేశములో పసుపు నందరులు సౌందర్యాలంకార పరిపోషణమందు చాల శ్రద్ధ వహిస్తూ వుండిరని తెలుస్తున్నది.

గృహోపకరణాలు పెక్కు దొరకినవి. వీరు బాగా జాదమాడుతూ వుండేవారనుటకు భూగర్భంలో ఎన్నో జూదపు పాచికలు దొరకినవి. ఈ పాచికలలో కొన్ని మూడు పలకలు గలవి. కొన్ని నాలుగు పలకలు గలవి. పాచికలమీద అంకెలున్నవి. పిల్లల ఆట బొమ్మలు చాలా దొరకినవి. బండ్లు, గురాళ్లు, పక్షులు గొర్రెలు మొదలగునవి యీ పట్టికలో గలవు.

గొడ్డండ్లు, బల్లెములు, చురకత్తులు, ధనుర్బాణములు, గదలు, పడిసెలు, కత్తులు మొదలగునవి. దొరకినవి. ఇందు కొన్ని రాగివి. కంచుతో కొన్నియున్నవి. కాబట్టి వీరికి యుద్ధ విద్య కూడ తెలుసును. ఉలులు, అంపాలు దొరుకుటచేత వడ్రంగులుండిరి.

ఇచ్చట దొరకిన ముద్రికలమీద "నాలా చిహ్నాలు" కడటంచేత, వీరికి ఓడల విషయం బాగా తెలుసునని చెల్లడియగుచున్నది.

రాట్నాలు, మగ్గా కనబడటములు చేత వీరు బట్టలు నేయుచుండిరని తేలుచున్నది. ఒక పెండి పాత్రకు అంటుకొనిన్నన్న బట్ట ముక్కను పరీక్షించగా అది ముతక నూలు బట్ట అని తేలింది. నూలు, ఉన్ని బట్టలు అందరు ధరిస్తూవుండిరి. స్త్రీలు నూలు చీరలు, నార చీరలు ధరిస్తుండిరి.

కుంభకార విద్య ఇచ్చట అత్యుత్తమ దశలో నుండేను. కుండలమీద చిత్రాలున్నవి. ముద్రికలమీద పురాణాలలో వర్ణితమైన మానవ ఆకార జంతువులు, వృషభాకార మానవులు, కుండలమీద పావురాలు చిత్రితమయి ఉండటంచేత జంతు పూజలున్నట్లు తోచుచున్నది. ఈ జంతువుల ముందర తిండి పెట్టు తిట్టల చిహ్నాలు కలవు. వాటికి నైవేద్యము పెట్టుట కాబోలు. ముద్రికల మీద వృక్షాల బొమ్మలున్నవి. వృక్ష పూజకూడ వారు గావిస్తూ వుండిరనవచ్చును. ఇది రావి చెట్టువలె నున్నది.

మానవ కళేబరముల అస్థిపంజరములు ముప్పయి వరకు కనబడ్డవి. జనులు శవాలను సమాధి చేస్తుండిరి. కొన్ని సమాధులలో కొన్ని బొమికలు మాత్రమే కనబడుచున్నవి. శవాలను బయలు ప్రదేశాలలో పెట్టి, వాటిని కాకులు, గ్రద్దలు, మృగాలు తిన్న తరువాత ఆ బొమికలను ప్రోగు చేసి సమాధి చేస్తుండిరని తోస్తుంది. దహనము తరువాతి కాలంలో వచ్చినటులు ఉన్నది. సమాధులలో పెద్ద మూతి గల కుండలు, వాటిలో చిన్న కుండలు, వాటిలో జంతువుల, పక్షుల, చేపల ఎముకలు, పూసలు, గాజులు, బొమ్మలు మొదలగునవి పెట్టుచుండిరి. బూడిద కూడ ఉన్నది.

ఒక వేయి సంవత్సరాల వరకు మోహెంజోదారో గొప్ప నాగరికతా వైభవంతో విలసిల్లినట్లు అచ్చటి అవశేషాలనుబట్టి చరిత్రకారులు నిశ్చయించినారు.

సింధులోయలోని హరప్పా ప్రాంతంగూడ మోహెంజోదారోతో సభ్యతయందుసమాన ప్రతిభ కలదిగా గనుపడుచున్నది. ఇచ్చట కూడ త్రవ్వకాలు జరిగినవి. ఎన్నో అవశేషాలు బయటపడినవి. హరప్పా పంజాబు దేశంలో నున్నది. మోహెంజోదారో కంటె ఎక్కువ వైశాల్యము కలదిన్నీ, ఎక్కువకాలము జీవిత పరిమాణం కలదిన్నీ అయివున్నది. మోహెంజోదారోలో వున్నట్టి గుణవిశేషాలనుకలిగియున్నది. గొప్ప గొప్ప మందిరాలు కలవు. వీటిలో గదులు, నడవలు, చవికెలు చావడులు పెక్కు ఉన్నట్టి ఒక ధాన్యాగారము కనబడినది. బావులు తీర్చి కట్టిన పాటకపు జనుల గృహాలు కనబడినవి. ఈ గృహాలను ఇటుకలతో కట్టినారు. ఇటుకలు కాల్చి నుమ్మరి అవమబున్నవి. ఇటుకలు పెక్కు రూపాలలో రంగుల్లోనున్నవి. స్నానం చేసే గొప్ప కోనేరు ఉన్నది. దేవ విగ్రహాలు పొగబారి యుండుటచే ధూపాలువేస్తూ వుండిరి కాబోలు.

హరప్పాలో ఒక విచిత్రమైన ముద్రిక దొరకింది. ఆ ముద్రికమీద ఒక నగ్న స్త్రీ తలక్రిందుగా నున్నది. కాళ్ళు పంగగా చాచి యున్నది. ఆమె గర్భకోశములోనుండి ఒక చెట్టు మొలక బయటకు వచ్చి యున్నది. ముద్రిక కడవపైన ఒక మనుష్యుడు కొడవలివంటి కత్తితో నిలుచుండి యున్నాడు. ఒక స్త్రీ భూమిపై మోకరిల్లి కూర్చుండి పంగి చేతులెత్తి నమస్కరించుచున్నది. మొదటివైపు చిత్రితమయిన భూదేవతకు ఈ స్త్రీని బలి యిస్తున్నట్లుగా తోస్తున్నది. ఆకాలంలో నరబలి ఉండేనుకాబోలు. ఇట్టి విగ్రహమే ఉత్తరప్రదేశంలో కూడ దొరకినది. ఇది సుప్తరాజుల కాలమునాటిది. అయితే ఈ దేవతా విగ్రహము కడతమునుండి తామర పుష్పము పుట్టినట్లున్నది. దేవతా విగ్రహపు గర్భమునుండి నదీ ప్రవాహము బయలుదేరినట్లు తెలుపు సాంకేతిక చిహ్నమని అర్థము చెప్పుతున్నారు.

మూడు శిరస్సులుకల శివుని విగ్రహంగల ముద్రిక దొరకింది. సత్తి మీద కృంగసహితమయిన పొగ కలిగి పద్మాసనం వేసికొని సింహాసనంమీద కూర్చుండియున్నాడు ఈ దేవుడు. ఈతనిచుట్టు ఏనుగ, వ్యాఘ్రము, దున్నపోతు, ఖడ్గమృగము ఉన్నవి. సింహాసనం క్రింద జింక వున్నది. శివుడు త్రిముఖుడనిన్నీ, పశుపతి అనిన్నీ, యోగీశ్వరుడు లేక మహాయోగిఅనిన్నీ సాధారణంగా చెప్పే మూడు భావనలను తత్చిత్రం సూచిస్తూ ఉన్నది. త్రిముఖుడు, పశుపతి అనే భావనలను ముద్రిక మీది చిత్రమే నిరూపిస్తూ వున్నది. ఇక మూడవ భావన విషయంలో దేవత తన చూపులను నాసికాగ్రమునకు నిగుడించి యుండటంచేత యోగీశ్వరుడను భావనకు అవకాశం కలుగుతున్నది.

మోహెంజోదారోలో 500 పైగా ముద్రికలు దొరకినవి. వాటిమీద చిత్రాలున్నవి. వాటి అర్థం యింకా తెలియలేదు. ముద్రికలమీద, నాణెములమీద ఉన్న చిత్రాలయొక్క గుర్తులయొక్క భావము వారికి తెలిసి ఉండవచ్చును.

బళ్ళారి జిల్లా భాగోళికంగాను, సంస్కృతియందును ప్రాముఖ్యస్థానం వహిస్తూవున్నది. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతముల కూడలి తమిళ ప్రాంతమునకు ముఖద్వారము. ఈ ప్రాంతము నవీన శిలాయుగ సభ్యతా విశేషాలనుదెలుపు ప్రాంతము అని భావింపబడుచున్నది. బళ్ళారి నగరము కేంద్రంగా చుట్టూ 60 మైళ్ళ ప్రాంతంలో త్రవ్వకాలు జరిగినవి. బళ్ళారికి 40 మైళ్ళ దూరానఉన్న బ్రహ్మగిరిలో నవీన శిలాయుగము చివరి భాగంలో అద్భుత మానవులు నివసిస్తూ ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతము మూడు దశావస్థలను పొందినట్లు అవశేషాలు తెలుపుతున్నవి. ఇచ్చట దొరకిన జాదపు పరికరాలు, పచ్చని రంగులో అడ్డ డిడ్డముగా గీతలు గలిగి కుంకుమ రంగు చిలకరించిన, పూసిన కుండలు పైపైన నున్నవి. ఇవి మూడవ దశను సూచించును. ఇది ఆంధ్ర సంస్కృతికి సంబంధించినది. దీని క్రింది రెండవ దశ భాగంలో క్రీస్తుకు పూర్వము మొదటిశతాబ్దమునకు చెందినరాతిని స్మారకాలు కలవు. అందు శవములను పూడ్చుచున్నట్లు అవశేషములు తెలుపుతున్నవి. అచ్చట రాళ్ళ పలకములు, ఎరుపు, నలుపు రంగులలో కుండలు వగైరాలుకలవు. రెండవ దశాభాగంక్రింద మొదటిదశ చిహ్నాలు కలవు. ఇచ్చట రాతి గొడ్డండ్లు ఇతర విధములయిన కఠిన పరికరాలు, రాగి, కంచులోహాలతో చేసిన అపురూపపు వస్తువుల ముక్కలు కనబడినవి.

బళ్ళారికి మూడు మైళ్ళ దూరాన సంగనకల్లు గ్రామంకలదు. ఈగ్రామానికి ఉత్తరంగావున్న గుట్టల సమూహాయంలో ఆదిమానవులు నివసిస్తూ ఉన్నట్లు గుర్తులు కనబడుచున్నవి. బ్రహ్మగిరికిన్నీ సంగనకల్లుకున్నూ సమానమైన పోలికలు గలవు. అయితే సంగనకల్లులో కంచు నీరు పోసిన త్రుప్పుపట్టిన పనిముట్లు, సూది, బూడిద కుప్పలు కనబడటం ఒక విశేషం. ఇచ్చట ముఖ్యంగా ఒక ఫ్యాక్టరీ ఉండేదనిన్నీ, రెండు విధములయిన పరిశ్రమలు సాగుతూ వుండేవనిన్నీ కనుగొన్నారు. సంగనకల్లు త్రవ్వకాలు ఇంకా చాలా విషయాలు తెలుపుతున్నవి. ఇంక ఎన్నో పట్టణాల అవశేషాలనుగూర్చి మీకు తెలుపవలసియున్నది.

పురావస్తు పరిశోధన విషయం చాలా గొప్పది. అవశేషాలనుబట్టి మన ప్రాచీన మానవుల సంగతి సంపూర్ణాలు తెలిసికొనటం మనకు అవసరం.

(ఆలిండియా రేడియో హైదరాబాదు వారి సౌజన్యముతో)

రష్యన్ జానపద కథ:

కుందేలు - రైతు

అనగా అనగా ఒక రైతు. ఒకనాడా రైతు పొలాల్లోంచి పోతుండగా ఒక పొదమాటున కుందేలొకటి కనబడింది. అబ్బ యేమదృష్టం! రైతు ఆనందంతో ఈవిధంగా తలపోయసాగాడు.

"ఈకుందేలునుపట్టి అరరూబుల్‌కు అమ్ముతాను. ఆ అరరూబులుతో చిన్న పందిపిల్లను కొంటాను.

"ఆపందిపిల్ల పెద్దదై పన్నెండు పందిపిల్లల్ని పెడుతుంది. ఆ పందిపిల్లన్నీ పెరిగి మళ్ళీ పన్నెండేసి పందిపిల్లల్ని పెడతాయి. వాటినన్నిటిన్నీ అమ్మితే బోలెడంత ఆలడబ్బువస్తుంది. డబ్బుతో చక్కని యిల్లుకట్టిస్తాను. ఇల్లుంటుందిగా అప్పుడు పెళ్ళి చేసుకుంటాను. భలే అందమైన పిల్లను పెండ్లాడుతానులే. మాకు పిల్లలు పుడతారు. అడపిల్లలంతా వాళ్ళమ్మలాగా మొగ పిల్లలంతా నాలాగ ఉంటారు. మొగ పిల్లలుమాత్రం నాలాగే కిల్లాడిలై ఉండాలి.

"నాకొడుకులు పెరిగి పెద్దవాళ్ళయి సేద్యంచేయటం మొదలుపెడతారు. డబ్బుకాగా ఉంటుందిగాబట్టి కోతల సమయంలో కూలీల్నికూడా పెడతాను.

నా పెళ్ళాం ఇంటిపనులలో మునిగిపోయిఉంటుంది. నేను కిటికీదగ్గర కూర్చుని అన్నీ ఒక కంట కనిపెట్టి చూస్తూవుంటాను. సంసారం పెద్దదయినప్పుడు పెద్దదిక్కు వుండాలిగా. నా కొడుకులికి దారిద్ర్యంలంటే ఏమిటో తెలియదుగాబట్టి తలపొగరుగా వ్యవహరిస్తుంటారు. పొలంలో కూలీలను వేధింపుకుతింటారు. అందుకునేనక్కడే ఉంటాను.

"ఒరే వాంకా, వాస్కా, కోల్కా కూలీలను వేధించకండి. ఇకప్పుడు నేనూ వాళ్ళలా బీదవాడినే. అందువల్ల నాకు బీదతనమంటే యేమిటో తెలుసు అని వాళ్ళను కూకలేస్తాను" అంటూ రైతు నిజంగానే గట్టిగా కేకవేసేసరికి కుందేలుశాస్తా తుర్రున పారిపోయింది.

1961 లో ఆహార సంబంధం

పటం

శ్రీ ఎ. ఎమ్. థామస్

(భారత ప్రభుత్వ ఆహార శాఖ ఉపమంత్రి)

ద్వితీయ ప్రణాళిక ఆఖరవుతోంది కనగా, భారతదేశంలో ఆహార పరిస్థితి గత సంవత్సరాలలో లేనంత ఆశాజనకంగా వుంది. అనేక ప్రాంతాలలో అధికోత్పత్తి, 1961 లో దిగుబడి బాగా వుండే అవకాశం, ఆహార ధాన్యాల సరకు పంపిణీ, పెద్ద ఎత్తున దిగుమతులూ-వీటన్నింటి కారణంగా. భారత ప్రభుత్వం లోటు రాష్ట్రాల అవసరాలను తీర్చగలగడమేగాక, పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలు నిలవలను కూడా యేర్పాటు చేసుకోగలిగింది.

బియ్యం ధరలు తగ్గుతున్నాయి. గోధుమ ధరల పరిస్థితి బాగానేవుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు కారణంగా, దేశంలో కొన్ని ప్రాంతాలలో ఖరీఫ్ పంటలకు నష్టం కలిగినా, 1960 ఆగస్టు రెండవ వారం నుంచి బియ్యం ధరల ఆభిలభారత సూచిక తగ్గుతూ వుంది. కొన్ని ప్రాంతాలలో వరదలవల్ల, అనావృష్టివల్లా పంటలకు దెబ్బ తగిలినప్పటికీ, 1960-61 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1958-59 నాటి స్థాయిని అంటే 7న్నర కోట్ల టన్నులను మించగలదని తొలి వార్తలవల్ల తెలుస్తోంది.

నిలవలు

దేశం ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు కృషి జేస్తూనే, స్వదేశ ఉత్పత్తినుంచీ, దిగుమతులనుంచీ ఆహార ధాన్యాల నిలవలు యేర్పాటుచేసుకోవడం అవసరం. అత్యవసర సమయాలలో సహాయపడడానికి, ధరవరలలో విపరీత వ్యత్యాసాలను నివారించడానికీ యివి అవసరమవుతాయి.

గత పది సంవత్సరాలలోనూ ఎన్నడూ లేనంత ఎక్కువగా, యిప్పుడు ప్రభుత్వంవద్ద ఆహార ధాన్యాల నిలవవున్నాయి. పది లక్షల టన్నుల బియ్యాన్నీ, మరో 40 లక్షల టన్నుల యితర ఆహార ధాన్యాలనూ నిలవచేయడానికి యేర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నిలవలూ, దిగుమతులూ ఆహార రంగంలో సంతృప్తికరమైన పరిస్థితిని కలిగిస్తున్నాయి.

నిరుడు, రాష్ట్రాల అవసరాలకు యించుమించు పూర్తిగా భారత ప్రభుత్వం తీర్చగలిగింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆహార రంగంలో అసలు ఆందోళనేలేదు. సరసమైన ధరలకు బియ్యాన్నీ, గోధుమనూ త్వరితంగా పంపిణీ చేయడం ద్వారా ఆహార ధాన్యాల కొరత యేర్పడకుండానూ, ధరలు పెరగకుండానూ నివారించ వీలయింది. బియ్యం పంపిణీకి సంబంధించి తూర్పు మండలాన్ని యేర్పాటు చేయడంవల్ల, ఎప్పటికప్పుడు బియ్యం అందేవి, పశ్చిమ బెంగాలులో బియ్యం ధరలు తగ్గాయి. అవి నిరుటి ధరల స్థాయికంటే చాలా తక్కువగా వున్నాయి. పైగా, మిగులు రాష్ట్రమైన ఒరిస్సాతో రైతులకు మంచి ధర గిట్టింది.

పశ్చిమ మండలంలో బియ్యం, గోధుమ రవాణాలపై నిర్బంధాలు రద్దు చేయబడ్డాయి. మధ్య ప్రదేశ్ మిగులు ధాన్యాలు గుజరాత్, మహారాష్ట్రాలలో విక్రయించబడుతున్నాయి. ఈవిధంగా మధ్యప్రదేశ్ రైతుకు మంచి ధర పలకడమేగాక, గుజరాత్, మహారాష్ట్రాలలోని వాడకందార్లకు సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు లభిస్తున్నాయి.

ఆహార రంగంలో యిదివరకు అందోళన ఎక్కువగా వుండే ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లో నేడు పరిస్థితి చాలా మెరుగయింది. ఆ రాష్ట్రంలో పల గోధుమ రవాణాపై అన్ని నిర్బంధాలూ సడలించడం ఆహార ధాన్యాల నిలవలు చాలినంత వున్నాయనడానికి నిదర్శనం.

బాగా లోటు రాష్ట్రమైన కేరళకు కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆహార ధాన్యాలు అందజేసింది. కేంద్ర నిలవలనుంచి 1959 లో కేరళకు 1,23,000 టన్నుల బియ్యం అందజేయగా, నిరుడు అందజేసిన మొత్తం 2,08,000 టన్నులూ.

దిగుమతి చేయబడిన గోధుమను దేశంలోని రోలర్ పిండి మరలకు అందజేయడానికి సంబంధించిన నిబంధనలను సడలించారు. కేంద్ర నిలవల నుంచి వాటికి అవసరమైనంత గోధుమను తీసుకునేందుకు అనుమతించబడింది.

1960 (నవంబరువరకూ)లో కేంద్ర నిలవలనుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు 694 వేల టన్నుల బియ్యం, 1176 టన్నుల గోధుమ సప్లయి చేశారు.

దిగుమతులు

దిగుమతుల కార్యక్రమంలో అత్యంత గణనీయమైనది 1.7 కోట్ల ఆహార ధాన్యాల దిగుమతికి సంబంధించిన ఒప్పందంపై గత మే నెలలో వాషింగ్టన్‌లో సంతకాలు జరగడం. ఆ ఒప్పందంపై, భారతదేశం తరఫున ఆహార, వ్యవసాయ మంత్రి, శ్రీ ఎస్. కె. పాటిల్, యునైటెడ్ స్టేట్స్ తరఫున ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం క్రింద 1960 నుంచి 1964 వరకూ 1.6 కోట్ల మెట్రిక్ టన్నుల గోధుమ, 10 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యమూ దిగుమతి అవుతాయి. దిగుమతుల విలువ సుమారు రూ. 607 కోట్లు.

తగినంతగా ఆహార ధాన్యాల నిలవలను యేర్పాటు చేసుకునేందుకు తీసుకునే చర్యలలో యీ ఒప్పందము కుదుర్చుకోవడం మొదటిది. ఈ ఒప్పందము క్రింద దిగుమతి అయ్యే బియ్యం మొత్తాన్నీ, గోధుమలో జాలుగో పంతు (అంటే 40 లక్షల టన్నులు)నూ నిలవ చేస్తారు. అంటే 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిలవ చేయ వీలవుతుందన్న మాట. ఈ ఒప్పందము క్రింద సరుకు రవాణా ప్రారంభమయింది.

యునైటెడ్ స్టేట్స్‌లో యిదివరకు కుదుర్చుకున్న పి. ఎల్. 480 ఒప్పందముల క్రింద నిరుడు చెప్పుకోదగిన మొత్తాలతో ఆహార ధాన్యాలు అందాయి.

ఈ భారీ దిగుమతులవల్ల భారత దేశపు ఆహార సమస్య పరిష్కారమవుతాయి. ఈ సప్లయిల వల్ల లభించే వ్యవధిలో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించుకునేందుకు దృష్టిని కేంద్రీకరించాలి.

దేశంలో ఆహారోత్పత్తి పెరుగడము, పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల దిగుమతి గిడ్డంగుల సౌకర్యాన్ని విస్తృతం చేసుకోవలసిన అవసరము యేర్పడుతోంది. సుమారు 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిలవ చేసుకోడానికి యిప్పుడు గిడ్డంగి సౌకర్యాలున్నాయి. ఇది అవసర అవసరాలకు సరిపోయినా, వాటిని యింకా పెంపొందిరచడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

మధుపు ఆహారాలు

కొన్ని ప్రాంతాల ప్రజలు కొన్ని రకాల ఆహార పదార్థాలను మూర్ఛపాడవంవల్ల, ఆహార ధాన్యాలు కొరత యేర్పడే ప్రమాదం వుంది. ఇతర ఆహార ధాన్యాల వాడకాన్ని కూడా ప్రోత్సహించడంవల్ల ఈ సమస్యను నివారించవచ్చును. గ్రామీణ ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకురావడానికి కృషి సాగుతోంది. పూర్తిగా బియ్యం జాడే ప్రాంతాలలో గోధుమ, తదితర ఆహార ధాన్యముల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు, కిణ్వాదిన యిప్పుడు గోధుమ పాడు, సజ్జవంటి యితర ధాన్యాల వాడకం ఎక్కువయింది.

భారతీయుల భోజనంలో ధాన్యాల పాలు ఎక్కువుంటుంది. అది సమతుల ఆహారం కాదని శాస్త్రపరిశోధనవల్ల తేలింది. దేశంలో వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా మైసూరు కేంద్ర ఆహార విజ్ఞాన పరిశోధన సంస్థలో సమతుల్యమైన ఆహారం గురించి పరిశోధనలు జరుగుతున్నాయి. తృణ ధాన్యాలను ప్రత్యామ్నాయంగా వాడదగు పదార్థాలను బంగాళా దుంపలకడ దుంపలూ, కర్రపెండలం నుంచి తయారు చేస్తున్నారు. చాలా చవుకకూడాను. కర్రపెండలం నుంచి ఒక సమతుల్యమైన పిండినికూడా తయారు చేసేందుకు దానిని గోధుమ పిండితోనూ, పేరుశెనగ పిండితోనూ కలిపి మైదాకు బదులు వాడవచ్చును. మాంసకృత్తులు పుష్కలంగా వుండే రుచికరమైన పేరుశనగ పిండిని కూడా తయారు చేస్తున్నారు. తాజా చేపలనూ, పండ్లనూ అందజేస్తున్నారు.

ఆహార రంగములో ప్రగతి సాధింపబడినా, సామాన్య ప్రజలు ఆహారంలో తృణ ధాన్యాల భాగాన్ని తగ్గించి సుపోషకం చేసేందుకు యింకా ఎంతో కృషి సాగిలవలసి వుంది.

కావలెను

పోస్టల్ - రైల్వే టెలిగ్రాఫి, సిగ్నలింగ్, వైర్లెస్, టెలిఫోన్ ఆపరేటర్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ కోర్సులలో శిక్షణ పొందుటకు పురుషులు, స్త్రీలు కావలెను అర్హతలు: హెచ్. ఎస్. సి. లేదా ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైనవారే లేక తప్పినవారైనవారే.

వివరములకు 38 న. పైసల స్టాంపుతోపాటు దరఖాస్తుపంపండి.

ప్రిన్సిపాల్, భారత్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్
తిలక్ రోడ్, హైదరాబాద్.
(Excellent)

కోర్కెలు కొనసాగించును!

ఇప్పుడు మీకు విచారించవసరములేదు. మీ సమస్యలు పరిష్కారమునకు వచ్చి కోరిన ప్రకారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ వేలికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన సమస్యగల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు ఎంతటి దూర ప్రదేశమునున్న స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము పరిహరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుకొనుట మున్నగు విషయముల పరిష్కారమునకు తగియున్నది. మరియు మీ వ్యవహారములు, పరీక్ష, వ్యాపారము మున్నగు జీవిత సమస్యల విజయవంతముగాచేయు వరప్రసాది. దుష్టగ్రహములు తొలగిపోవును. అదృష్టము మిమ్ముల వరించి జీవితాంతము వరకు సుఖముగా వుంచును. ప్రశాంతత, పురోభివృద్ధికి తోడ్పడు యీ ఉంగరము వెల రు 1/15- ప్రత్యేకమైనది రు. 8/- మరియు ప్రత్యేకశక్తి గలది రు. 8/15- ఇది విద్యుత్ మెరుపువంటిది. కోర్కెల నెరవేర్పని యెడల డబ్బు వాపసు.

Raj Jyotishi Pt. Devdutt Shastri Tantrik [G. P. H.]
JULLUNDUR CITY [Pb]

వేదనాలహరి

[illegible] వ్యయించి
"అమ్మ" అని పోట తెనుగున నవగ
విడియ
[illegible] కుష్కాగువుల భూమి
బరువు గాగ
నింక నెందరి గనెద వాంధ్రీ!
పురంధ్రి!

భరమై తోచు కుటుంబ రక్షణకునై
ప్రారబ్ధమున్ దిట్టు కు
ర్వర స్వాత్మాభి మతాభి మాన
ముల నిర్దాక్షిణ్య చిత్తంబుతో
యెర గావించక యెట్టి వారలను
గానీ యీప్రజాస్వామ్య పుణ్య
ధరణీగర్భ మనజాలరంచునిక
నిర్ధారింపనో మాతరో!

అమ్మ! నీ స్వర్ణముగర్భనందు బుట్టి
ఐక్యత-అహింస-అనసూయ లాడు
విద్ద
లగుటనా, పుట్టినిల్లువీడిఅరిగినారు?
కాక-యెందులకీనాడు కానరార్రు
అకట శాస్త్రిక బ్రహ్మలైనట్టి వారు
మతిని మతిదప్పియున్నారు అతివ
యనుచు
అందుకేనే మొ? ప్రాథ, యైనంత
నరిగె
పుట్టినిల్లగు భారతభూమి వదలి
అమృత మధురాన హృదయాన
హాలాహలము
ఆడువారికె సృష్టించినాడు బ్రహ్మ
అనుచు రోషాన మా ప్రజా
స్వామ్య నేత
లటులె నటియింత్రు ఫలితము
లరయలేక.

-శ్రీ గొట్టిముక్కుల
కృష్ణమూర్తి.

యుగపురుషుడు

(8 వ పేజీ తరువాయి)

గించి స్వేచ్ఛ, న్యాయం. సమానత్వం సమానావకాశం కలిగించినవాడు లింకను. "రాజ్యాంగ రీత్యా ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య ప్రయోజనాలను పొందటమే న్యాయం" అని లింకను తన జాతీయత్వ విమోచన ప్రకటనలో ఉద్ఘాటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం

హరిజనులకు ప్రాతినిధ్యము కలిగించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల సంఘంలో కనీసం ఒక హరిజన అభ్యర్థికి స్థానం కల్పించాలని ఫిబ్రవరి 4 న ఇచట తెలంగాణ పెడ్యూల్డు కులాల లీగ్ (హైదరాబాద్) కార్యవర్గం శ్రీ జె. హెచ్. కృష్ణారావు అధ్యక్షతన సమావేశమైనపుడు అభ్యర్థించినది.

అఖిల భారత పెడ్యూల్డు కులాల, తెగల శాసన సభ్యుల సదస్సు సందర్భముగా యిచటికి విచ్చేసిన కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగజీవనరాం, ఇతర రాష్ట్రాల మంత్రులు కూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

9 గురు సభ్యులుగల ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఒక్క హరిజన అభ్యర్థి నైనా స్థానంలేదని, రాష్ట్రములో హరిజనులు 25 శాతము ఉన్నారని, వారికి ఎన్నికల సంఘంలో ప్రాతినిధ్యము కలిగించుట అవసరమని తీర్మానమును ప్రతిపాదిస్తూ శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

జంట నగరాలందలి జిల్లా కాంగ్రెస్ కమిటీలలో హరిజనులను కోఆప్టు చేసుకోవాలని యింకో తీర్మానంలో కోరబడింది.

రిజర్వుబ్యాంక్ ఉద్యోగులు

జీవనభృతి పెంచాలని నిరసన ప్రదర్శనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాదు సబ్ ఆఫీసు ఉద్యోగులు నిన్న గన్‌ఫౌండ్రీయందలి బ్యాంక్ భవనము ముందు ప్రదర్శనలుచేశారు. బొంబాయి జాతీయ పారిశ్రామిక ట్రిబ్యూనల్ (బ్యాంకు వివాదాలు) ప్రతిపాదించిన యింటేరియా రిలీఫ్‌ను తృణీకరించినందుకు తమ నిరసనను తెలియ జేయుటకు, జీవన భృతిని పెంచాలని అభ్యర్థించుటకు అఖిల భారత రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల సంఘము యిచ్చిన పిలుపు నందుకొని పై ప్రదర్శనలు చేయబడినవి. ఇతర బ్యాంకుల ఉద్యోగులుకూడ యీప్రదర్శనలందు పాల్గొన్నారు. ప్రదర్శనల అనంతరము సభ నిర్వహించుట జరుగబడినది.

సరోజినీదేవి జన్మదినము

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమము

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

కీ. శే. శ్రీమతి సరోజినీనాయుడు 82వజన్మదినోత్సవసందర్భంగా ఫిబ్రవరి 13న హైద్రాబాద్ ఆకాశవాణి కేంద్రం నుండి యీ క్రింది ప్రత్యేక కార్యక్రమము ప్రసారము చేయబడును:

మధ్యాహ్నము 1-30 గంటలకు శ్రీమతి సరోజినీనాయుడు కవితలను శ్రీ హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ చదువుతారు. సాయంత్రం 7-30 గంటలకు "నాటి హైద్రాబాద్" అను సంగీత కార్యక్రమమును శ్రీ డి. వి. కృష్ణమూర్తి నిర్వహిస్తారు. రాత్రి 9-30 గంటలకు ఇంగ్లీషు ఫీచర్ ఢిల్లీ నుండి రిలే చేయబడుతుంది. దీనిని హైద్రాబాద్ కేంద్రం నుండి కూడ వినవచ్చును.

శివరాత్రి ప్రత్యేక ప్రసారము

ఫిబ్రవరి 18 న ఉ॥ 6-40 గంటలకు భక్తిరంజనిలో శివ స్తుతి ఉంటుంది. సాయంత్రం 6-15 గంటలకు హైద్రాబాద్ ఎ నుండి "శివరాత్రి" ప్రత్యేక ప్రసారముంటుంది.

ఓంకారస్వామి ఉత్సవాలు

హైద్రాబాద్, ఫిబ్ర 11

ఫిబ్రవరి 13 నుండి ఓంకారస్వామి దేవాలయమున అసఫ్‌నగర్ లో ప్రతి సంవత్సరముజరుపబడు మహాశివరాత్రి ఉత్సవము ఈక్రిందఉదహరింపబడినవిధముగా కార్యక్రమములు జరుపబడును.

ఫిబ్రవరి 13 నుండి 16 వరకు ప్రతిదినము ఉదయం 9గం॥నుంచి 12 గం॥ వరకు రుద్రాభిషేకము; ఉదయం 12 గం॥ నుంచి 1 గం॥ వరకు సహస్రనామార్చన, హారతి, మంత్రపుష్పము; సాయంత్రము 6 గం॥ నుంచి 8 గం॥ వరకు ప్రదోషపూజ హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాదములు తదుపరి భజనలు. రాత్రి 9-30 గం॥లకు శ్రీమాన్ కొమాండూరి పరాంకుశాచార్య భాగవతార్ గారిచే హరికథా కాలక్షేపము - లక్కబావ జరుగును. ఫిబ్రవరి 16 న 11-30 గంటలకు పార్వతీ కల్యాణము. రాత్రికి 9-30 నుండి శ్రీ రామాచారి భాగవతార్ గారిచే హరికథా కాలక్షేపము జరుపబడును. ఫిబ్రవరి 17న 11-30గం॥లకు హవనము జరుపబడును. భగవద్భక్తులెల్లరు ఈ కార్యక్రమాలలో పాల్గొని భగవత్ప్రసాదము స్వీకరించి కృతార్థత నొందవలెనని శ్రీఅయోధ్యరామయ్యగారు ఒక విజ్ఞప్తి చేశారు.

హైద్రాబాదు లోని పురాతన బ్యాంకింగ్ సంస్థ

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

ఆకర్షణీయమైన వడ్డీ రేట్లకు డిపాజిట్లు తీసుకోబడును.

సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2½%

స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2%

సంప్రదింపులపై ఫిక్స్‌డ్ మరియు కాల్ డిపాజిట్లకు ప్రత్యేకమైన రేట్లు ఇవ్వబడును.

సరసమైన కిరాయ పద్ధతులపై మీ విలువగల ఆభరణముల నిల్వచేయుటకు

సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ప్రపంచములో ఎచ్చటికయిన, సముద్రము విమానము మరియు రైలు ప్రయాణములు చేయుటకు మా ట్రావెల్ డిపార్టుమెంటు ఏర్పాట్లు చేయబడును.

సంప్రదించండి:— టెలిఫోన్ నెం. 4658.

పూర్తి వివరములకు సంప్రదించండి: ఎ. సీతారామయ్య సెక్రెటరీ. టెలిఫోన్: 4040 & 4041.

1961 లో మీ అదృష్టము!

మీ అడ్రసుతో ఒక పుష్పము పేరు వ్రాసి పోస్టుకార్డు పంపేయెడల మేము మీకు రు. 1-25 లకు మీ అదృష్టమును తెల్పగలము. పోస్టేజి అదనము దీనితో 12 మాసములకు పూర్తి వివరములు ఇతర వివరము, వ్యాపారములో లాభనష్టములు, ఉద్యోగాభివృద్ధి, సర్వీసులో మార్పులు, పుట్టుక, వివాహము మరియు దుష్టగ్రహములనుండి రక్షణకు తగిన మార్గములు కూడా తెలుపబడును. ఒక పర్యాయము చూచిన మీకే తెలియును.

Pt. DEVDUTT SHASTRI,

Royal Astrologer (G. P. H), Jullundnr City.

18 వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్సు వారి

కనకదుర్గ పూజా మహిమ

విజయలక్ష్మి-అమీర్‌పేట్.

నేడు 8 ఆటలు: 2-30, 6-0), 9-30.

రేపు 4 ఆటలు: 2-30, 6-00, 9-30 మరియు 1-00 రాత్రి.

5 వ వారము ప్రభాత్-నిజామాబాద్.

8 వ వారము: భవానీ టాకీస్- భువనగిరి.

2 వ వారము: తీరందాజ్-సిర్పూర్. సిటీ-రాయ్‌చూర్.

—పూర్ణా విడుదల.

నల్గొండ జిల్లాలో వివిధ రంగాలందు తగు ప్రగతి

సాధింపబడినదని కలెక్టర్ ప్రకటన

నల్గొండ, ఫిబ్రవరి 11

ద్వితీయ పంచవర్షప్రణాళికా పథకాల నమలు పరచుటచే నల్లగొండ జిల్లా మంచి ప్రగతిని సాధించుచున్నదని నల్గొండజిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ నిన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నల్లగొండ జిల్లా 6,985 చదరపు మైళ్ళ విస్తీర్ణము, 12 52 లక్షలజనాభా కలిగి యుంది. ద్వితీయ ప్రణాళికలో జిల్లాకై రు. 4 56 కోట్లు ప్రత్యేకించబడినవి. వాటిలో రు. 3.69 కోట్లు గత డిసెంబర్ మాసాంతంవరకుఖర్చు చేయబడినవి. అంటే ప్రత్యేకించబడిన మొత్తములో 81 శాతము ఖర్చుచేయబడినదన్నమాట

గ్రామస్థాయిలో ప్రతి కుటుంబము అధికోత్పత్తిని సాధించుటకు వీలుగా హుజూర్‌నగర్ సమితియందలి 10 గ్రామాలలో పైలట్ పథకాలుప్రారంభించబడినవి. ఈ పైలట్ పథకాలు చిన్నతరహా వ్యవసాయదారులకుఆర్థిక సహాయమునకై ఉద్దేశింపబడినవి.

సమాజాభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వివరిస్తూ జిల్లా 19 బ్లాకులలోకి విభజింపబడినదని, ప్రస్తుతమువాటిలో 14 పనిచేయుచున్నవని, 1960 డిసెంబర్ మాసాంతమునకు నల్గొండ జిల్లాలో 8 స్టేజి I బ్లాకులు; 4 స్టేజి II బ్లాకులు; 2 ప్రి - ఎక్స్‌టెన్షియన్ బ్లాకులు 4175 చదరపు మైళ్ళ విస్తీర్ణమునకు వ్యాప్తి కలిగియుండినవని, ఈ ప్రాంతములో 9 55 లక్షల జనాభాగల 895 గ్రామాలున్నవని కలెక్టర్ పేర్కొన్నారు.

పంచాయత్ రాజ్ అరంభింప బడిన పటినుండి సమాజాభివృద్ధి కార్యక్రమాలు అతి చురుకుగా సాగుచున్నవి. రు. 17.59 లక్షల ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను జిల్లా పరిషత్తు సిద్ధం చేసింది. సమాజాభివృద్ధికై ప్రత్యేకింపబడిన రు. 72.87 లక్షలలో యింతవరకు రు 64.77 లక్షలు ఖర్చు పెట్టబడినవి.

దేవర్‌కొండ యందలి భీమన్‌పల్లి ప్రాజెక్టు, హుజూర్‌నగర్ నందలిచేమలూరు ప్రాజెక్టు రు. 8.12 లక్షలు మరియు రు. 10 లక్షల వ్యయముతో నిర్మించబడినవి. భీమన్‌పల్లి ప్రాజెక్టు 1850ఎకరాలకు చేమలూరుప్రాజెక్టు 3500 ఎకరాలకు నీటివసతికలిగించును.

సూర్యాపేట తాలూకాలో సోలీపేటసమీపమందు మూసీనదికడ్డముగా రు. 2.50 కోట్ల వ్యయంతో ఇంకొక ముఖ్యమయిన మధ్యరకం ప్రాజెక్టు నిర్మింపబడుచున్నది. 1961 జూన్ మాసాంతమునకు యీప్రాజెక్టు నిర్మాణము పూర్తికాగలదని కలెక్టర్ తెలిపారు. మూసీ ప్రాజెక్టుక్రింద 38.00 ఎకరాలు సాగులోకి తేబడగలదు. సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ తాలూకాలకు యీ ప్రాజెక్టు వలన నీరు లభించగలదు. తద్వారా 19000 టన్నుల అధికోత్పత్తి సాధించబడవచ్చు. గత సంవత్సరము మార్చి నెలాఖరునకు యీ ప్రాజెక్టు నిర్మాణమునకు రు. 185 86 లక్షలు వెచ్చింపబడినవని, ప్రస్తుత సంవత్సరములో 30 లక్షల రూపాయలు ప్రత్యేకించనైనవని, ఇంతవరకు యీప్రాజెక్టు క్రింద 6000 ఎకరములభూమి అభివృద్ధిలోకి తేబడినదని శ్రీ అల్లాయార్ ఖాన్ పై ప్రకటనలో తెలిపారు.

ఈప్రాజెక్టులేకాక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకూడ నల్గొండ జిల్లాలోనే నిర్మింపబడుచున్నది. ద్వితీయప్రణాళికా కాలములో దీనికై రు. 82కోట్లు ప్రత్యేకింపబడియుండెను.

పారిశ్రామిక రంగములోగ్రామోద్యోగ, లఘు పరిశ్రమలకు ప్రాముఖ్యత నీయబడినది. ద్వితీయప్రణాళికలో రు. 19.88 లక్షలు యీ పరిశ్రమలకై ప్రత్యేకింపబడినవి. 18 చేనేత సహకార సంఘాలతో సహా 100 సహకార సంఘాలు స్థాపింపబడినవి. నల్గొండలో ఒకపరిశ్రమల శిక్షణా శిబిరము కూడ నిర్వహింపబడుచున్నది.

సహకార ఉద్యమములోకూడతగు ప్రగతి సాధించబడినది. దాదాపు 280 ఋణసహకార సంఘాలు, 2 భూమి తనఖా బ్యాంకులు, 2 విక్రయ సహకార సంఘాలు, 3 సహకార సేద్య సంఘాలు ద్వితీయ ప్రణాళికా కార్యక్రమాల్లో అమల్లోకి తేబడినవి. ప్రాథమిక ఋణ సంఘాల సభ్యత్వము ద్వితీయ ప్రణాళికారంభమున ఒకలక్షయుండగా 1930 మార్చిఅంతమువరకు 2 62 లక్షలవరకు పెంచబడినది.

పల్లె ప్రాంతాలందు వైద్యాలయ సౌకర్యములు అధికము చేయబడినవి. భోస్గీర్, నకిరెకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, పెద్దవూరు, దేవర్‌కొండ, చౌటుప్పల్ సమితులందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాపించబడినవి నారాయణ్‌పూర్‌లో ఒక మొబైల్ వైద్య విభాగముకూడ స్థాపించబడినది. కుటుంబ నియంత్రణ పథకములను అమలుపరచు నుద్దేశంతో 7 కుటుంబ నియంత్రణ వైద్యాలయాలు, 2 కుటుంబ నియంత్రణ కేంద్రాలుస్థాపింప బడినవి.

విద్యారంగమునుగూర్చి వివరిస్తూ 1956 లో స్థాపింపబడిన నాగార్జున కళాశాలను ప్రభుత్వం చేపట్టిందని. 888 నూతన ప్రాథమిక పాఠశాలలు, 56 బేసిక్ పాఠశాలను, 2 నకలార్థ సాధకోన్నత పాఠశాలలు, 4 బేసిక్ శిక్షణాలయాలు ప్రారంభింపబడినవని కలెక్టర్ తెలిపారు.

నల్గొండ టౌన్‌కు మంచినీటి పథకం రు. 15 లక్షల వ్యయముతో చేపట్టబడినదని. యీ పథకము పని చురుకుగా సాగుచున్నదని జిల్లా యందని 22 గ్రామాలకు విద్యుత్తు కూడ సరఫరా చేయబడుచున్నదని కలెక్టర్ తమ ప్రకటనలో తెలియజేశారు.

బేగంపేటలో సచివాలయ భవనములు

నిపుణులచే ప్రణాళిక సిద్ధం చేయబడుచున్నట్లు ఒక అధికారి వెల్లడి

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

బేగంపేటలో నిర్మించబడనున్న సచివాలయ భవనాలకు రాష్ట్రసాంకేతిక నిపుణులు, గృహనిర్మాణ శాస్త్రజ్ఞులు ప్రణాళికలు, డిజైనులు సిద్ధము చేయుచున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన టౌన్ ప్లానర్ శ్రీ ఫయిజుద్దీన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వీర్‌నాథ్ రాయ్, రాష్ట్రభవన నిర్మాణ నిపుణుడు శ్రీ హష్మత్ రజా యీవిషయములో ఒక ప్రణాళికను సిద్ధముచేసి ప్రభుత్వమునకు సమర్పించారట కాని ఆ ప్రణాళిక ప్రభుత్వ అంగీకృతి నందకుండుటచే వారు వేరొక ప్రణాళికను సిద్ధము చేయుచున్నట్లు ఒక అధికారి తెలిపారు.

"భవనాలు నాలుగు అంతస్తులతో నిర్మింపబడుతాయి. ఇంకొక అంతస్తు నిర్మించుటకు అవకాశముండునట్లు ప్రణాళిక సిద్ధము చేయబడగలదు." భవనని ర్మాణ మొదటి దశకుదాదాపు ఒక కోటి రూపాయలు ఖర్చు కాగలదని ఆ అధికారి తెలిపారు.

4 వ సంయుక్త వారము

పంచదీప్ చిత్రా వారి

ఆంచల్

నటీనటులు: అశోక్ కుమార్, నిరూపరాయ్, నంబా, లలితా పావర్.

నిర్మాత, దర్శకుడు వసంత్ జోగ్లేకర్

మ్యూజిక్: సి. రామచంద్ర

రాయల్ హైదరాబాదు. మనోహర్ సికింద్రాబాద్

నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

రాయల్‌లో రేపు 4 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ మరియు రాత్రి 1-0 గం॥ ప్రత్యేక ఆట.

మరియు విజయటాకీస్—లాతూర్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

జీవితలక్ష్యములు: స్నేహము, సౌందర్యము

హైదరాబాదు దివ్యజ్ఞాన సమాజ సమావేశములో శ్రీ ఆచంట జానకిరామ్ ప్రసంగం

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

"పూర్వము, ధర్మార్థకామ మోక్షములు అనే చతుర్విధ పురుషార్థాలూ లక్ష్యములుగా ఉండేవి. కాని కాలక్రమేణా పరిస్థితులూ, సంఘ వ్యవస్థలూ మారి అలక్ష్యాలను మనము ఆ విధముగా పాటించడము మానివేశాము. వానికి బదులు మన చదువువల్లా, మనము అలవరచుకొన్న సంస్కారమువల్లా, మరకు కలిగిన అనుభవమువల్లా మరి వేరు లక్ష్యాలను పాటిస్తున్నాము. నామట్టుకు నేను, నా ఇన్నేళ్ల అనుభవముద్వారా నా జీవితములో అతి ముఖ్యమైనవి, అనుకుంటూన్నవి స్నేహమూ, సౌందర్యమూను. వీరితోపాటు మరిరెండు ఉన్నత లక్ష్యాలు: ముదితనము, నిజాయితీ"- అంటూ మొన్నశుక్రవారము సాయంత్రము హైదరాబాదు దివ్యజ్ఞాన సమాజమున జరిగిన సమావేశములో ఉపన్యసిస్తూ శ్రీ ఆచంట జానకిరామ్ (స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర ఉత్సవములు) అన్నారు. స్నేహనంపదను గురించి వివరిస్తూ జనులందరూ మాటి మాటికి "ఈశ్వరః సర్వభూతానాం" అనే ఉపనిషద్వాక్యాన్నివల్లె స్తారేగాని, నిత్యజీవితములో ఆ నిర్వచనను అనుష్ఠించడము లేదేమోనన్నారు. నిజముగా, తోటి మానవుని నేనుగా భావించగలశక్తి అలవరచుకుంటే, ఇక కావల్సిందేముంది? ఈ సర్వమానవ సమానత్వము మరింత అన్యోన్యమై, అంతరంగములు మరింత చేరువై తే, స్నేహము అంకురిస్తుంది.

సమాన అభిరుచులూ సమాన ఆశయాలూ సమాన అనుభవాలూ స్నేహకారణాలు. విభిన్న అభిరుచులు కలవారున్నూ ఎవరో కొందరు స్నేహితులవుతుంటారు. అప్పుడప్పుడు ఈ అభిరుచులలో వ్యత్యాసము అంతలోతు కాదన్నమాట ఈ వ్యత్యాసాన్ని మాటుపరచే విపరీతపు సానుభూతి ఉన్నదన్నమాట ఒకరికొకరికి, అందుకే వారిద్దరూ స్నేహితులవుతారు. అతిముఖ్యమైనది సానుభూతి. ఎటువంటి పరిస్థితులలోనైనా ఎదుటవారి చర్యలను-అవి ఎంతటి విపరీతపు చర్యలైనా, అర్థము చేసుకోగలశక్తి, ఇదే స్నేహలక్షణమూ స్నేహతత్వమూను.

స్నేహితులైనభార్యాభర్తల సంబంధమువంటి అందమైన వస్తువు మరొకటిలేదు. ఇద్దరిమధ్య వేరువేరు వ్యక్తిత్వాలు మాయమైనవి అన్నమాట. వారి దేహాలు వేరైనా వారి ఆత్మ ఒక్కటే! స్నేహము పరాకాష్ఠనొందుతుంది. ఈవీరి దాంపత్యములో!!" అని శ్రీ జానకిరామ్ అన్నారు.

సౌందర్య సంపదను గురించి ప్రసంగిస్తూ సృష్టి సౌందర్యమయమనీ, స్వతహాగా సృష్టిలో అందవిహారమైన వస్తువు లేనేలేదనీ, అందవిహారము తరువాత మానవుడు తన అజ్ఞానము వల్లా అజాగ్రత్తవల్ల కల్పించినదే అనీ అయన వివరపరిచారు. "మానవుడు ఇలా సృష్టిలోని అందాలను పాడు చేయకుండా ఉండటానికి ఉత్తమ సంస్కారము కావాలి. ఈ సంస్కారము కొంతవరకు విద్యవల్ల వస్తుంది. అతరువాత, ఒకరీతి క్రమశిక్షణవల్ల వస్తుంది. నిత్యజీవితములో ప్రతి విషయంలోనూ అందాన్ని పాటించాలి అనేది ఇంకా ఇంకా నేర్చుకోవాలి. ఏ పని చేసినా, అందముగా చేయాలి అని ఒక నియమము ఏర్పరుచుకోవాలి - మనము మనసారా ఆరాధించే ఆదిశక్తిమూర్తి భవించిన సౌందర్యపు రాశి కాబట్టి" అన్నారు.

మంచితనాన్ని గురించీ, నిజాయితీని గురించి కూడా విపులముగా ఆయన చెప్పారు. ఆ తరువాత "మనుష్యులు మారాలి" అంటూ ఉద్బోధిస్తూ భారతీయ సంస్కృతికి ముఖ్య లక్షణములైన త్యాగమూ, సానుభూతి, నిగ్రహము-వీనిని గురించి వివరించారు.

తరువాత శ్రీ జానకిరామ్ తమ "నవభావ కుసుమాలనే" అనే కవిత నుండి కొంత వినిపించారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.——

ప్రపంచ ఆరోగ్య సంస్థ

ఢిల్లీ సమావేశానికి బ్రిటిష్ ప్రతినిధులు

లండన్, ఫిబ్రవరి 11

ఢిల్లీలో ఈనెలలో జరిగే ప్రపంచ ఆరోగ్య సంస్థ 14వ సమావేశానికి బ్రిటిష్ ప్రతినిధివర్గము వాయకుడుగా బ్రిటిష్ ఆరోగ్యశాఖ ప్రధాన వైద్యాధికారి డాక్టరు జి.ఇ గ్రాడ్జర్ వస్తారు. మిగతా ప్రతినిధులు- వలసల శాఖ ప్రధాన వైద్యాధికారి డాక్టరు టి.సి. ఆర్. బుకానన్, స్కాట్లాండ్ ఆరోగ్య శాఖ ప్రధాన వైద్యశాఖాధికారి సర్ కెన్నత్ టేనన్, ఆరోగ్యశాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ హెచ్. ఎన్. రాఫీ, విదేశాంగశాఖకు చెందిన శ్రీ డేవిడ్ బరన్స్.

ఐహుమతి బాండుల రెండవ లాటరీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

1960 డిసెంబరు 1వ తేదిన జరిగిన బహుమతి బాండుల రెండవ త్రైమాసిక లాటరీలో రు. 9.44 లక్షల విలువైన 8088 బహుమతులను ప్రజలు గెలుచుకున్నారు. బహుమతి బాండులమ్మే హెడ్‌పోస్టాఫీసులకూ, బ్రాంచీలకూ, సబ్ పోస్టాఫీసులకు, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలకూ బహుమతులు పొందిన బాండులు గల వారి వద్దనుంచి బహుమతి మొత్తము కోసము క్లెయిము దరఖాస్తులు అందుతున్నాయి. ఆక్లెయిములను రిజర్వు బ్యాంకు ఆమోదించిన తరువాత బహుమతి మొత్తాన్ని పంపిణీ చేస్తున్నారు.

రు. 7,500 లకు పైబడిన బహుమతులు పొందిన ఇంతవరకూ క్లెయిములు ఆమోదించబడినవారి పేర్లివి:-

రు. 25,000 బహుమతి.

నేషనల్ ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్, 14/228 ఒవ్వన కారాస్ట్రీట్, కోయంబత్తూరు, శ్రీ అన్నడిలాల్ బసేథియా, ఎస్. డి. ఓ. (పి. డబ్ల్యు. డి.) 40/5 టి. టి. నగర్, భోపాల్ మధ్యప్రదేశ్ శ్రీ కపర్‌దేవ్ అగర్వాల్, 114-సి, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ-3

రు. 10 000 ల బహుమతి

శ్రీ గోవిందరామ్ గుర్తారా, క్లాత్ మర్చంటు, 52 సెంబరు సాపు, జేక్ సర్దార్ బజార్, మీరట్ కాంటోన్‌మెంట్, శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్, 84, నర్సధారోడ్, జబల్‌పూర్, శ్రీహరికిషన్ కల్లనీ, కల్లనీమోటార్ ట్రాన్స్‌పోర్టు, పి. ఓ. ఘామ్, డార్జిలింగ్. శ్రీఅలీచాలీ ఫిచాలీ లోఖండ్‌వాలా, పంజాబ్ మహాల్, ఛాబూ స్ట్రీటు, బొంబాయి-3. శ్రీ గిర్‌ధారీ పన్సారీ, శ్రీ మహావీర్ భండార్, పి-35, కాటన్ స్ట్రీటు, కలకత్తా-7. శ్రీ ఇసాక్ ఏడమ్, కేరాఫ్ ఇసాక్ బదర్సు, పూనా స్ట్రీట్, దాదా బందర్, బొంబాయి-9, శ్రీ రమణ్‌లాల్ దల్‌సుఖ్‌భాయి, కేరాఫ్ భగన్నిలాల్ కస్తూర్‌చంద్, లాల్సింగ్ బిల్డింగ్, లాహోర్ చావల్, బొంబాయి-2, శ్రీ మోతీలాల్ ఘన్‌శామ్ దాస్ సాబ్లానీ, 21, పరాశ్ లేన్, ధరంపాల్, బొంబాయి-4.

రు. 7,500 ల బహుమతి

శ్రీ లక్ష్మీనారాయణ్ దలాల్, హవున్ సెంబరు 175, గలీ రాయ్‌వాలీ, పెలీహారా, ఢిల్లీ. శ్రీ విష్ణు భీమ్‌రావ్ జలిశాన్, ప్లీడర్, గవాలీ ఘాట్, 4112/2 బెల్గాం, శ్రీ రామ్ నారాయణ్ చౌదరి, 19, ఇసామ్ మండల్ గార్డెన్ రోడ్డు, పి.ఓ. సాహాపూర్, కలకత్తా, కలకత్తా-38. శ్రీ పి.వి. కృష్ణన్ వారియర్, జేరియల్లి, ఉత్తరప్రదేశ్.

గద్వాల మాతా శిశు సంక్షేమ కేంద్రం

గద్వాల, ఫిబ్రవరి 11

ప్రభుత్వము యెన్నో విధముల ప్రజల సంక్షేమమునకై సౌకర్యములు కల్గించుటకు కృషిచేయుచున్నా అధికార వర్గాలలో అమానుషత్వమూ ఆర్థిక దాహమూ రోజురోజుకూ పెరగడం ఫలితంగా ప్రభుత్వం స్కీముల కొరకు ఖర్చు పెట్టే ద్రవ్యమంతా దుష్ప్రయోజనమే అగుచున్నది. ప్రజా ప్రాతినిధ్యపు పరిపాలన అయినప్పటికీ చీటికి మాటికి ప్రజలు తమ కావురాలూ కష్ట నిష్ఠూరాలూ వదలుకొని అధికార వర్గాలలోని అవినీతి నిరూపణోద్యమములకే కాలమూ, శ్రమా వ్యయపరస్తూ తిరుగుట ప్రతివానికీ సాధ్యంకాజాలదు. అయితే ప్రభుత్వ నిర్వాహకులు త్రికాలజ్ఞులు కారనుటకూడ సత్యమే కాని నిరూపణ అయిన సందర్భాలలో గట్టి శిక్షలు కలలోనైన జ్ఞాపకముండేలా వేస్తే, సిఫారసులకూ, పైరవీకారుల చమత్కార యుక్తి పూర్వక వాదనలకూ లొంగక మౌనపోకుండా వుంటే మిగతా అధికారులకు కాస్తయినా అంకూ గొంకూ బెదురూ వుండగలవు.

గద్వాలలోని మాతాశిశు సంక్షేమ కేంద్రం యీనాడు ప్రత్యక్షంగా మాతాశిశు సంక్షేమ కేంద్రమై కూర్చున్నది. ఈ కేంద్రంలోని పెల్టు విజిటర్‌ను గురించి నగరంలో బాధపడి చెప్పనివారేలేరు. ఈ కేంద్రానికి వచ్చే మందులు వగైరాలు యేమగుచున్నవో తెలియడంలేదు. కడకు పసిపిల్లలకుగాని కేటాయింపబడిన పాలుసైతం ఆమె ఆప్తస్నేహితుల ఆతిథ్యాల కుపయోగింపబడుచున్నట్లుగా ప్రజలనుండే కాక ఆ శాఖ సంబంధించినవారుకూ అంటున్నారు పరీక్షార్థము వెళ్ళే గర్భవతులనుండి డబ్బు సేకరించుమని నిబ్బందిని బలవంత పెట్టడము లాంటి సంఘటన లెన్నో ఉన్నవి. కేంద్రంలోనివారే కొందరు తమ కామెలో తలవాచి పోవుచున్నదనీ ప్రభుత్వం ఆమెను గద్వాలమండి తబాదిలా చేయకపోతే ఆడవాళ్ళు అక్కడికి వెళ్లుటకే అసహ్యా పడుచున్నారు అని మా విలేఖరితో మొగపెట్టుకొన్నారు. (మా.ని.)

ఉషా

మిషనుపై ఉల్లాసంగా కుట్టవచ్చును

ఇండియాలో ఉత్తమమైన కుట్టు మిషను

నగదు లేక వాయిదాల పద్ధతిపై పొందగలరు.

తయారుచేయువారు:-

ది హైదరాబాద్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., కలకత్తా.

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

-: డిస్ట్రిబ్యూటర్లు :-

—నథూలాల్ జి—

గన్‌ఫౌండ్రి. హైదరాబాద్ ఫోన్: 5118	రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6415.	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.	నిజాంపాహిరోడ్, హైద్రాబాద్

(A. A)

6 వ సంయుక్త వారము

దినదినము ప్రేక్షకులు క్రిక్కిరిసిపోవుచున్నారు.

ఆర్. ఆర్. పిక్చర్స్:

ఐంబికి దీపం ఇల్లాలే

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి.

సాగర్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్ — రామా వరంగల్

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

రేపు 4 ఆటలు: 2-15, 6-0 మరియు 9-30 మరియు రాత్రి 1-30 గం॥

(Trupix) —విజయ విడుదల.

28 వ మహత్తర వారము

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-45 గం॥

మరియు వాండేడ్, గుల్బర్గా, మహబూబ్‌నగర్, మరియు కరీంనగర్.

(Bahar) —తెమిసీ విడుదల.

10 వ సంయుక్త వారము

త్యాగంలో ఆనందముంది. కాని ఆ త్యాగం పది మందిని బతికిస్తే అందులో పరమార్థముంది. ఆ త్యాగమేమిటో మీరు.

అన్నపూర్ణా వారి

వెలుగునీడలు

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.

దీపక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్

ఆటలు: 2-15, 6-00, మరియు 9-30 గం॥

రేపు రాత్రి 1-0 గం॥ ప్రత్యేక ఆట.

(Nima) —నవయుగ రిలీజ్.

12-2-61 గొప్ప వేలం

అమ్మకం

(1) సోమాజిగూడలో. "లాల్ బంగ్లా" ఖాన్ మంజిల్ అని పిలువబడే ఒక అంతస్తు మరియు రెండంతస్తుల బంగ్లా. అధునాతన సౌకర్యము లన్నియు గలది. ఇందులో కొంత భాగమునకు రు. 400/- కిరాయ వచ్చు చున్నది. మిగతా పెద్దభాగంలో గృహాయజమాని నివసించుచున్నాడు. రిటైర్మెంట్ సమయమున స్వాధీనము చేయబడును. ఇది ఉ॥ 10-0 గంటలకు తుదివేలంలో అమ్మబడును.

(2) మాఅలీబండ మార్కెట్ వద్ద రెండంతస్తుల 8 మ ళీ లు నెం. 28-6-1018 నుండి 1025 వరకు రు. 20/- కిరాయ వచ్చుచున్నది. మిగతా భాగము ఖాళీగా యున్నది. అది సా॥ 8-0 గం. తుది వేలంలో అమ్మబడును.

వివరములకు సంప్రదించండి:
మహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ అక్షనీర్స్
ప్రొప్రయిటర్: మదీనా అక్షన్ హౌస్

రాకపోకలు

హైద్రాబాద్, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్ ఫిబ్రవరి 14 న పూనాకు వెళ్ళుతారు. వీరచట ఫిబ్రవరి 15 న జరుగనున్న పూనా పురపాలక సంఘ దినవ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు. తిరిగి ఫిబ్రవరి 16 న హైద్రాబాద్ నగరమునకు వస్తారు.

నానక్ రాం భగవాన్ దాస్ కళాశాల వార్షికోత్సవము ఫిబ్రవరి 14 న సాయంత్రం 4-45 గంటలకు నిర్వహింపబడును. లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ యీ సందర్భమున ఉపన్యసిస్తారు. శ్రీమతి కొండాలక్ష్మణ్ బహుమతి ప్రదానం చేస్తారు.

చూచుటకై
నిరీక్షించండి.

విశ్వగోళం మధ్యరంధ్ర మేర్పడుతున్నదా?

యావత్తు పదార్థమూ విస్తరిల్లుతున్నందుననే. యీ పరిణామమని ఆర్గురు శాస్త్రజ్ఞుల భావన

లండన్, ఫిబ్రవరి 11

ఈ ప్రపంచం అంతా విస్తరిల్లు తున్నదనీ, విశ్వగోళమంతా యథారీతిగానే ఉన్నదనే వాదం అసత్యమనీ నిన్న యిక్కడ ఆరుగురు యువ శాస్త్రజ్ఞులు తాము పరిశోధించి తేల్చిన అంశాలు ఆధారంగా చెబుతున్నామన్నారు

ఈ ఆర్గురు శాస్త్రజ్ఞులు కేంబ్రిడ్జి యూనివర్సిటీవారు. వీరిలో ఒక మహిళకూడా ఉంది. వారు తేల్చిన అంశాలు ఇవి:

(1) ఈ విశ్వం యావత్తూ విస్తరిల్లుతున్నది. (2) ఈ విశ్వగోళంలో భూమి చాలా చిన్నభాగం. యావత్తు విశ్వగోళ పదార్థము అంతరిక్షపు అంచుల్లోకి విస్తరిస్తున్నందువల్ల విశ్వం మధ్యభాగంలో రంధ్రం ఏర్పడుతున్నది. (3) మళ్ళీ సృష్టి ప్రారంభమౌతున్నట్లు గట్టిగా చెప్పవచ్చు. (4) ఈ విశ్వంఇంకెంతకాలమో నిలువదు.

షాద్ నగర్ లో లక్ష ఆస్తిని హరించిన ముఠా

నగర పోలీస్ నేర శాఖచే అరెస్టు చేయబడిన వైనం

హైదరాబాద్, ఫిబ్రవరి 11

షాద్ నగర్ తాలూకా కిషన్ నగర్ లో కోమటి ఆనందం గృహంలో దాదాపు ఒకలక్ష రూపాయల విలువగల ఆస్తిని అపహరించారని 4 గురు వడ్డార్ వాండ్లు ముఠాను హైద్రాబాద్ నగరపోలీస్ నేర శాఖ అరెస్టు చేసింది.

గతడిసెంబర్ 18న ఫతేనగర్ కుచెందిన బాబయ్యబాన్సవాడానివాసినరసింహా అనువాసు. యింకొక యిద్దరితోకూడి హైద్రాబాద్ నకు 33 మైళ్ళ దూరాన గల కిషన్ నగర్ నకు సైకిళ్ళపై వెళ్ళి ఆనందం దుకాణములో దోపిడి చేశారట. గృహములో అందరు నిద్రించిన అదనుకనిపెట్టి వీరు గోడలపై నుండి లోనికి ప్రవేశించి రు.450 0 రొక్కము రు. 10,000 విలువగలబంగారు, వెండి నగలు దాచబడిన తిజోరీని ఎత్తుకెళ్ళి గ్రామమునకు మైలు దూరాన పగులగొట్టి సొమ్మును కాజేశారట. ఈవిషయమై నేరశాఖ కొంతవరకు ప్రయత్నంచేసినా లాభంలేకపోయింది. తుదకు ఒక వడ్డారి సికింద్రాబాద్ నందలి జనరల్ బజారులో తునకలు చేయబడిన బంగారు గొలుసును అమ్మచూపుచున్నట్లు వార్తరాగా పోలీస్ అచటికివెళ్ళి బాబయ్యను నిర్బంధించింది. బాబయ్య ద్వారా విషయమును తెలుసుకొని నరసింహను కూడ అరెస్టుచేసి వారిదగ్గరనుండి రు.17000 విలువగల ఆస్తిని పోలీస్ వశపరచుకుంది. ఈ విషయమై పోలీస్ పరిశోధనలు యింకా కొనసాగుచున్నవి.

తెలంగాణ విద్యార్థి సంఘాన్ని గుర్తించాలని అభ్యర్థన

కరీంనగర్, ఫిబ్రవరి 11

అఖిల తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థిసంఘం ఇంతవరకు యే రాజకీయ, మతవర్గాలకు సంబంధించకుండా ఉంది. విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికొరకు కృషి చేయుచు విద్యా సమస్యలు, హక్కుల కొరకు శాంతియుతముగ పోరాటాన్ని సాగించుటకు ప్రభుత్వానుమతి ప్రకారము అజ్ఞలకు బద్ధులై ఉమావణపత్రాలు వ్రాసిచ్చారు. రాజకీయాలకు దూరముగా ఉన్నందుననే వివిధ ప్రదేశ్ పార్టీలు, ప్రజా సంస్థలు, పేరెంట్సు కమిటీలు హక్కుల పోరాటాన్ని సస్పెన్షన్ రద్దు చేయాలని తీర్మానించారు; అసోసియేషన్, సంఘం ఉద్యమము తెలంగాణా ప్రాంతీయ కమిటీతో చర్చలు జరుగుతున్నవి. సస్పెన్షన్ అయిన నాల్గు నెలలకు పాఠశాలలో చేర్చుకొనబడ్డారు. ప్రభుత్వం అజ్ఞప్రకారం ఉమావణపత్రాలువ్రాసియిస్తేకాని ఇంతవరకు సస్పెన్షన్ రోజుల్లోని హాజరు నివ్వలేదు. కొంత మంది బోర్డుపరీక్షలకు కూర్చోలేకుండా పోతుంది, తెలంగాణా నాయకులు హాజరు సరిచేయించి పరీక్ష ఫీసు గడువుదాటినా చెల్లించవలెను కల్పిస్తామన్నారు. కావున వెంటనే సస్పెన్షన్ విద్యార్థుల హాజరి సరిచేయాలి.

ఉస్మానియా యూనివర్సిటీలోని మొత్తం కాలేజీలు (తెలంగాణా) కల్గి ఒకసంఘంగా "అదినేషనల్ స్టూడెంట్సు యూనియన్" గా ప్రభుత్వ పక్షంలో ఎన్నికలు జరిపించినట్లే ఈ తెలంగాణా హైస్కూలు విద్యార్థిసంఘాన్ని ప్రభుత్వం గుర్తించి మొత్తం తెలంగాణా హైస్కూలు యూనియన్ ఎన్నికలు ప్రభుత్వ పక్షంలో జరిపించాలని సస్పెండు విద్యార్థులను తిరిగి చేర్చుకొన్నందుకు తన హర్షాన్ని తెలియజేస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.వి. నరసింహారెడ్డి ఒక ప్రకటన చేశారు.

మధ్యప్రదేశ్ అంతటా ప్రశాంతత

అన్ని నగరాలలో పోలీస్ బందోబస్తు

భోపాల్, ఫిబ్ర 11

మధ్యప్రదేశ్ రాష్ట్రమునందు మతపాటిక అల్లరులు చెలరేగిన అన్ని నగరాలలో శాంతిసెలకొనినట్లు అధికారికార్యా నేడిచటికి తెలియవచ్చింది. గతరాత్రి ఏనగరములో కూడ అల్లరులు జరుగలేదని, అంతటా ప్రశాంతతగం డినదని, నిన్న సాయంత్రం సౌతర్ లో మరో యిద్దరు వ్యక్తులు హత్యచేయబడినారని, పగలు కర్ఫ్యూ సడలింపబడినదని, అయితే రాత్రికి మళ్ళీ కర్ఫ్యూ విధింపబడునని, కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు అన్ని నగరాలలో యుండనికూడ సమాచారమందినది.

జబల్ పూరులో కర్ఫ్యూ సడలింపు

జబల్ పూర్ నగరంలో కర్ఫ్యూ సడలింప బడినది. 24 గంటల కర్ఫ్యూ నేటి ఉదయం 6గంటలకు అంతమయినది. కాని మళ్ళీ సాయంత్రం 5 గంటలనుండి ప్రవేశపెట్టి రేపు ఉదయం 6 గంటలవరకు అమలుపరచ బడుతుంది. ఎట్టి సంఘటనలు లేకుండా గతరాత్రి నగరమంతా ప్రశాంతత యుండిందని అధికారికార్యా తెలిసింది. దుస్సంఘటనలు జరిగిన ప్రాంతములందు రాత్రంతయు పోలీసు కాపలా కాసింది. కర్ఫ్యూ సడలించబడిన వెంటనే గత మూడు రోజులనుండి నగర వీధులందు చెత్త చెదారమును పురపాలక సంఘ పారిశుధ్యకార్మికులు తీయుట ప్రారంభించారు.

నగరమునందలి బ్యాంకులు, కార్యాలయాలు చాలా మట్టుకు నేడు తెరువబడినవి. రోడ్లపై వాహనములు కూడ యథారీతి నడచుట కారంభించినవి. పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ శ్రీ రుస్తోంజీ, డి. ఐ. జి. శ్రీ నాగూ, పండిత్ కె. ఎల్. దూబే (మధ్యప్రదేశ్ శాసనసభ స్పీకర్) దుస్సంఘటనలకు గురియైన ప్రాంతాలను పాదచారులయి దర్శించారు. నిన్న పోలీస్ పగలు గృహాలపై దాడి జరిపి మందుగుండును, ఇతర ఆయుధాలను వశపరచుకుంది. నగర పోలీస్ సూపరింటెండెంటు శ్రీ చతుర్వేది, నగర నాయాధికారి శ్రీ గుప్తా పరిశోధనలు జరిపిన పోలీసు జట్టుకు నాయకత్వం వహించారు.

పెద్దవేముల సర్పంచ్ గా శ్రీ శ్రీరాములు ఎన్నిక

శాంపూర్, ఫిబ్రవరి 11

పెద్దవేముల, కందనెల్లి మరియు మంబాపూర్ గ్రామ పంచాయతుల సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఎన్నికలు క్రింది విధానముగా కలవి యీ మధ్య నిర్వహింపబడినవి.

పెద్దవేములలో శ్రీ శ్రీరాములు, శ్రీ రాంచంద్రారెడ్డి (దేశ్ ముఖ్) సర్పంచ్ పదవికి పోటీచేయగా శ్రీ శ్రీరాములుకు నాల్గు ఓట్లు, శ్రీ రాంచంద్రారెడ్డికి మూడు ఓట్లువచ్చాయి. ఉపసర్పంచ్ పదవికి శ్రీ లక్ష్మయ్య, చింతకింది శంకరయ్య పోటీచేయగా శ్రీ లక్ష్మయ్య ఒక్క ఓటు మెజారిటీతో గెలిచినాడు.

కందనెల్లి పంచాయత్ కమిటికి శ్రీ లాల్ రెడ్డి సర్పంచ్ గాను మరియు శ్రీ బుచ్చిరెడ్డి ఉప సర్పంచ్ గాను, మంబాపూర్ పంచాయతీనకు శ్రీ హనన్ సాబు సర్పంచ్ గాను, శ్రీ రాంరెడ్డి ఉపసర్పంచ్ గాను ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

ఉత్తర భారత ప్రసిద్ధ ఋషి శ్రీరాం సుఖ్ దాస్ జి మహారాజ్

ఫిబ్రవరి 12 నుండి 5 రోజుల వరకు ఉపన్యాసము లిస్తారు. ఫిబ్రవరి 12న చార్కమాన్ నందలి హరిభవన్ లో మధ్యాహ్నం 2 నుండి 4గంటలవరకు మరియు రాత్రి 8-30 నుండి ఉపన్యసిస్తారు. అచటే ఫిబ్రవరి 13 నుండి 16వరకు ఉదయం 7-30 నుండి 9 గంటలవరకు ఉపన్యాసములనిస్తారు. అదే తేదీలందు సాయంత్రం 2 నుండి 4 గంటలవరకు, మరియు రాత్రి 8-30 నుండి బేగంబజార్ నందలి సనాతన్ ధర్మసభా భవనంలో ఉపన్యసిస్తారు.

కాంగ్రెస్ వజ్రోత్సవం

మహబూబు నగరంలో బహిరంగసభ

మహబూబ్ నగర్, ఫిబ్ర 11

భారత జాతీయ కాంగ్రెసు వజ్రోత్సవాల సందర్భంగా స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయములో ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 8 గంటలకు కార్యాలయము ముందు జండా వందనము గావింపబడినది. సాయంకాలము అయిదుగంటలకు కార్యాలయము నుండి ఊరేగింపు బయలుదేరి ముఖ్య వీధులగుండా ఊరేగిన తర్వాత మున్సిపల్ గ్రౌండులో కాంగ్రెసు బహిరంగసభ జరుపబడినది. ఈ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులగు కె. శిద్ధిలింగప్పగారు అధ్యక్షత వహించారు. వందేమాతరం గీతముతో సభా కార్యక్రమము ప్రారంభమయినది. వల్లెర్ల హనుమంతరావు (ఎం. పి) గారు ప్రసంగిస్తూ 75 సంవత్సరముల నుండి కాంగ్రెసు గావించిన కృషిని ప్రజలు స్మరించి భవిష్యత్తు, తగిన వాతావరణము సిద్ధపరచవలయును. స్వాతంత్ర్యమునకయి పోరాడిన నాటి పట్టుదల ఈ నాడు ప్రణాళికల నిర్వహణ పట్టుకూడా ప్రజలు శ్రద్ధచూపి తమ అభివృద్ధికయి పాటుపడ వలయునని తెలిపిరి తర్వాత తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షులగు కె. అచ్యుతారెడ్డిగారు మాట్లాడుతూ మనదేశములో కాంగ్రెసుఅంటే ప్రజలు ప్రజలంటె కాంగ్రెస్ కావున గతచరిత్రలో కాంగ్రెస్ పీఠాన్ని అధిష్ఠించిన మహానుభావులను వారిత్యాగాన్ని ప్రజలు దృష్టియందుంచుకొని సాధించిన స్వాతంత్ర్యమును రక్షించుకొని దేశదారిద్ర్యాన్ని పోగొట్టుటకై కృషి సలుపవలయునని తెలుపుతూ ఈనాడు ప్రజలదేరాజ్యము కావున దేశహిత కార్యములన్ని నిర్వహించుటలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని వివరించిరి. శ్రీ రాంరావు వకీలుగారు ప్రసంగిస్తూ ప్రజాస్వామిక తత్వముతో కాంగ్రెస్ పురోగమించుచున్నది రాజ్యాంగనిర్మాణముతోను ఆదర్శవంతమైనకృషిగావించి సామాజికవ్యవస్థలోకూడా ఆర్థికసమానతకై కృషి సలుపుచున్నదని తెలిపిరి. శ్రీ ఏగూరి చిన్నప్ప (ఎం.ఎల్.ఎ)గారి ఉపన్యాసానంతరము అధ్యక్షపీఠము నుండి కె. శిద్ధిలింగప్పగారు మాట్లాడుతూ మహబూబునగరం జిల్లాలో కాంగ్రెస్ గావించినకృషిని వివరిస్తూ ఈజిల్లాలో కాంగ్రెస్ తప్ప ఇతర రాజకీయ పక్షాలకు స్థానములేదు అంటూ జిల్లామొత్తములో జరిగిన పంచాయత్ ఎన్నికలలో అంతా కాంగ్రెస్ వారే వచ్చువారంటూ తెలుపుతూ ఇకముందు కూడా జిల్లాప్రజలు కాంగ్రెస్ నే బలపరచగలరని ఉద్దేకంగా ఉపన్యసించారు. కృతజ్ఞతారాహిత్యము జనగణమన గీతముతో సభాకార్యక్రమము ముగింపబడినది. (మా. వి.)

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

సమీకృత పాఠ్యప్రణాళిక ననుసరించి (1) చిత్రలేఖనం, (2) శుద్ధుపని, కసిదావని, (3) భారతీయసంగీతం, నృత్యములలో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలను హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ సాంకేతికవిద్య, శిక్షణ రాష్ట్ర బోర్డు కార్యదర్శి 1961 ఏప్రిల్ 24వ తేదీ నుంచి జరిపిస్తారు. పైన తెలిపిన విషయాలలో ప్రభుత్వ సాంకేతిక పరీక్షకు మొట్టమొదటిసారిగా కూర్చునే అభ్యర్థులు మాత్రమే యీ పరీక్షలకు ప్రవేశానుమతికి దరఖాస్తులు పెట్టడానికి అర్హులు. పరీక్షలకు హాజరు కాదలచిన వారు నిర్ణీత ఫారములపై దరఖాస్తులు వ్రాసి హైద్రాబాదులోని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో 1961 మార్చి 6 వ తేదీ వరకు దాఖలు చేయాలి. ఈ కార్యాలయానికి దరఖాస్తు ఫారం కొరకు వ్రాసేవారు, ఫారం ఖరీదు క్రింద 25 న. పై. లను స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాదులో గానీ లేదా రాష్ట్రంలోని ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో గానీ సబ్ ట్రెజరీలో గానీ XXVI విద్య. డి. స్పెషల్-సాంకేతిక పాఠశాలలు-ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు-దరఖాస్తు ఫారముల సరఫరాకు ఫీజు-ఏప్రిల్ 1961 అనే పద్దుకు జమకట్టి చలాను తీసుకొని దానిని తమ లేఖతో జతపరచాలి. ప్రవేశ నిబంధనలు, పరీక్షా కేంద్రాలు, టైమ్ టేబిల్ తదితర విషయాలను గూర్చిన పూర్తి వివరాలు ఆంధ్రప్రదేశ్ గెజెటులో త్వరలోనే ప్రచురింపబడనున్న ప్రకటనలో ఇవ్వబడుతాయి.

ఉత్తర ప్రదేశ్ ప్రణాళికా, కార్మిక మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలాని

ఫిబ్రవరి 12 న సాయంత్రం 5-30 గంటలకు గాంధీ భవన మందలి గాంధీ జ్ఞానమందిరములో ఒక సభలో ఉపన్యసిస్తారు.

అగ్నిప్రమాద నిరోధ సప్తాహోత్సవం

నగరంలో పలు ప్రచార కార్యక్రమాలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

అగ్ని ప్రమాద నిరోధ సప్తాహ సందర్భంగా గతవారం రోజులోనూ నగరంలో ఫైర్ సర్వీసు విభాగానికి చెందిన అలంకృత శకటాల ఊరేగింపులు, ప్రదర్శనలు, ఉపన్యాసాలు, రేడియో ప్రసంగాలు సాగాయి. రేపటితో యీసప్తాహోత్సవంముగుస్తుంది.

ఈ వేళ హైద్రాబాదునగర వీధుల్లో ఫైర్ సర్వీసు శకటాల ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో ఉత్తమ అలంకృత శకట బహూకృతి మిలిటరీ శకటాల డిపో వారి శకటానికి లభించింది. రెండో బహుమతి చారుస్సులాం ఫైర్ స్టేషనుకు వచ్చింది.

ఈ సందర్భంగా నేటి మధ్యాహ్నం ఫతేమైదాన్ లోని పోలీసు కంట్రోలు రూమ్ వద్ద ఉత్సవం జరుపబడింది. పోలీసు ఫైర్ సర్వీసు శాఖల ఉన్నతాధికారులంతా హాజరయ్యారు. అలంకృత శకటాలన్నీ ఊరేగింపుగా అక్కడికి వచ్చాయి. ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అదనపు ఐ. జి. పి. అగు శ్రీ శేషకుమార్ లాల్, ఫైర్ సర్వీస్ అడిషనల్ డైరెక్టర్ సయ్యద్ హసన్, ప్రాంతీయ ఫైర్ సర్వీసు అధికారి శ్రీ ఎ. వి. ఆర్. శర్మ, మేజర్ హెచ్.ఎస్. బిస్టు, కెప్టెన్ ఐ.శాడ్సన్, ఐ. జి. పి. శ్రీ నంబియార్, పోలీసు కమిషనర్ శ్రీ కల్యాణరావు యితర అధికారులు వచ్చారు అల్పాహార విందుతో ఉత్సవం ముగిసింది. (మా. వి.)

అగ్నిప్రమాద నిరోధనకు జాగ్రత్త-చర్యలు

అగ్నివలన మనకు ఎంతఉపకారం కలుగుతున్నదో దానిని పదిలపరచడంలో మనం ఏమాత్రం ఏమరుపాటు వహించిన అంతకు ఎన్నోరెట్లు ఉపద్రవం అది మనకు కలిగిస్తుంది. ఈసంగతి మనలో ప్రతిఒక్కరికీ బాగా తెలుసు. అయినా శాల్పిన సిగ్రెటు పీకలను చల్లార్చకుండా గిరాటెయ్యడం, చలిమంటలు వేసుకొని నిప్పుపూర్తిగా చల్లార్చకుండానే నిర్లక్ష్యంగా వెళ్ళిపోవడం, నివాసగృహాలకు చేరువలోనే గడ్డివాములు పేర్చడం వంటి పనులను మనలో ఎంతమంది చెయ్యడంలేదు?

పాశ్చాత్యదేశాలలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా వుండడానికి జాగ్రత్తచర్యలద్వారా ఏటేటా కొన్ని లక్షలడాలర్లు ఖర్చుచేస్తున్నారు. అయినప్పటికీ కొందరి నిర్లక్ష్యాలమూలంగా అక్కడ కొన్ని అగ్నిప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి.

ఒక పాశ్చాత్యదేశంలోనిఒకానొక హోటలులో ప్రవేశంద్వారంవద్ద ఒక వింతప్రకటనవ్రాసి తగిలించారు. హాయిగా పక్కలలో పడుకుని కులాసాగా సిగార్లు కాల్చేవారిని ఉద్దేశించి వ్రాసిన ఆప్రకటనలో ఇలావుంది:

1. మే జీవితభీమా పాలసీ ఈసారి వాయిదా డబ్బు చెల్లించారా?
2. మీవారసులచిరుసామాను దయచేసి కౌంటరువద్ద వున్న ఉద్యోగికి వ్రాసిఇవ్వండి.
3. మీరు బసచేసివున్న హోటలు నుంచి పిలువువస్తే అదుకోవడానికి సిద్ధంగావుండమని ఇక్కడికిసమీపంలో నున్నఅగ్నినిర్వాపకకేంద్రానికితెలియజేయండి.
4. ఈహోటలులో మీతోపాటు బసచేస్తున్న వారికిమీరు వారికిప్రాణాపాయం కలిగించబోతున్నట్లు హెచ్చరిక చేయండి.

పక్కలో పడుకుని సిగ్రెట్టు కాల్చుటం, కాల్చినసిగ్రెట్లను, అగ్గిపుల్లలను చల్లార్చకుండానే నిర్లక్ష్యంగా విసిరిపుచ్చడం అగ్నిప్రమాదాలకుహేతువు అని పైసంగతివల్ల స్పష్టపడుతున్నది.

ఇటువంటి చిన్న చిన్న విషయాలలో కూడా ప్రజలునిర్లక్ష్యం, అశ్రద్ధ చూపడం వల్ల ప్రమాదాలు సంభవించడం జరుగుతూనేవున్న అగ్ని ప్రమాదాల నిరోధనకు తీసుకొనదగు జాగ్రత్తలను గూర్చి ప్రజలకు తెలియజెప్పడానికై కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల సహకారంతో శీఘ్రంగా కృషి చేస్తున్నది. ఈ సందర్భములో ఏటా అగ్ని ప్రమాదాల నిరోధన వారోత్సవాలు జరుపబడుతున్నవి.

పాఠశాలలలో బోధన

అగ్ని ప్రమాదాల నిరోధనకు తీసుకోవలసిన జాగ్రత్త - చర్యల గూర్చి పాఠశాలలలో చిన్న చిన్న పిల్లలకు బోధించడం చాలా ఉపయోగకరం. అందువల్ల తమ ఉణమే సత్ఫలితాలు కలుగకున్నా భావిలో యీ ప్రమాదాలను నిరోధించడానికి చక్కని అవకాశం ఉంటుంది.

గ్రామీణులు దిగువ విషయాలను పాటించటం ద్వారా అగ్ని ప్రమాదాల నిరోధనకు తోడ్పడవచ్చు.

1. గడ్డివాములను నివాస గృహాలకు దూరంగా వుంచాలి.
2. పొయ్యిలోని బూడిదను పారబోయడానికి పూర్వం నిప్పు రవ్వలను పూర్తిగా చల్లార్చాలి.
3. నూనె, వంట చెరుకు, బొగ్గు మొదలైన వాటిని పొయ్యి దగ్గర వుంచకూడదు.
4. నిప్పుతో అవసరం తీరగానే వెంటనే చల్లార్చాలి.
5. చిమ్నీలు లేకుండా సాధ్యమైనంతవరకు దీపాలు ఉపయోగించకద్దు.
6. పిల్లలచేతికి అగ్గిపెట్టెలు ఇవ్వవద్దు.

ప్రజలు పూర్తిగా సహకరించనిదే అగ్ని ప్రమాదాలను నిరోధించడం సాధ్యపడదు. ప్రతి వ్యక్తీ, ఏటేటా మన దేశంలో అగ్ని ప్రమాదాల మూలముగా సంభవిస్తున్న విపరీతమైన ధన, ప్రాణ నష్టాలను దృష్టిలో పెట్టుకొనగలిగినప్పుడే అతడు తన సహకారాన్ని అందజేస్తాడు. కాబట్టి యీ విషయంపై ప్రజా దృష్టిని కేంద్రీకరింప జేయడానికి కేవలం యీ వారోత్సవాల సందర్భంలోనే కాకుండా ఇతర సమయాలలో కూడ శాయశక్తులా కృషిచేయడం అగ్ని నిర్వాపక శాఖకుచెందిన ప్రతి ఉద్యోగి కర్తవ్యం.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వమార్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజెంట్
ఉస్మాన్ గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఫిబ్రవరి11
(క్వింటల్ ధరలు)

నానకరాంలు	52-00 54-50
గర్కులు	47-00 50-00
పాలకుర్లు	52-00 55-00
24 నంబర్లు	62-00 66-00
బంగారుతీగెలు	64-00 68-00
గుజ్జలు	54 00 55-50
గొప్పెబియ్యం	45-00 49-00
కుసుమబియ్యం	58-10 58-50
దొడ్డబియ్యం	51-00 53-00
నెంబర్లు కో॥	54-00 58-00
పాంబర్లు	65-00 68-00
కొత్తపాంబర్లు	58-00 63-00
మాకలు	32-00 40-00
వరంగల్ సాం. పా॥	74-00 74-50
బన్సీ గోధుమలు	48-00 55-00
కుస్సుబులు	53-00 57-00
కందులు పెద్దవి	86-00 88-00
కందులు చిన్నవి	82 00 84-50
నువులు	50-00 54-00
పెసలు	45-00 47-00
తెల్లం కో॥	82-00 88-00
పెసళ్ళు కో॥	51-00 53-50
తొన్నలు	36-00 40-00
తొన్నలు	31-00 32-05
మిరపకాయలు	90-00 140-00
పసుపు	92 00 97-00
ఉల్లిగడ్డ కో॥	13-00 16-00
చింతపండు కో॥	53-00 75-00
నల్ల వులువలు	31-00 32-00
తెల్లనువ్వులు	125-00 142-00
నడ్డలు	40 00 42 25
పెద్ద కందిపప్పు	54-00 55-00
చిన్న కందిపప్పు	48-00 50-00
సెనగపప్పు	55-00 57-00
పెసరపప్పు	66-00 68-00
మినుపపప్పు	69-00 71-00
ఆముదాలు	31-00 33-00
లంకపిండి	41-00 42 50
ఇలాతిదాన చి॥ 1 కి	74-00 78-00
యెర్రనువ్వులు	115-00 120-00
యెర్ర బొబ్బర్లు	49-00 52-00
అల్లం	45-00 55-00
యెల్లిగడ్డ	40-00 55-00
పల్లుకూనె	190-00
ధనియాలు	85 00 93-00
పల్లికాయలు	64-000-006
శర్కరిగోదుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 43-00

వెండి, బంగారుధరలు

సముచ్చాల రామపులు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, ఫిబ్రవరి 11	
బంగారం	141 24
ఆర్నోర్ చిపులు	141-75
నవరన్	93-0
వెండి 1 కి॥తు.	224-0
చిల్లర	2-47

మహబూబ్ నగర్ జిల్లాలో రాబీ ఉద్యమం

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 11

1958 – 59 రాబీ ఉద్యమములో మహబూబ్ నగర్ జిల్లా 67 శాతము ఉత్పత్తిని సాధించింది. గత మూడు సంవత్సరాలలో ఆహారఉత్పత్తియందు సరాసరి 15 శాతము అధికమయింది. 81 శాతము ఉత్పత్తినిసాధించి రు. 500 విలువగల వెండి ట్రాఫీ (రాజ్యకలశము)ని పొందిన కృష్ణా జిల్లా తరువాత యీ జిల్లా ద్వితీయస్థానమాక్రమించింది భారత ప్రభుత్వము రు. 10,000 విలువ చేయునట్టి వ్యవసాయ పరికరాలు, రేడియో సెట్లు రైతులకు బహూకరించింది.

10 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-0, 5-45, 9-30.
రేపు 4 ఆటలు: 2-30, 5-45 9-30
రాత్రి 1-00 గం॥
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
అశోక్ - నిజామాబాద్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

21వ విజయవంతమైన వారం
రిపబ్లిక్ ఫిల్మ్స్ కార్పొరేషన్స్
కోహినూర్
శా॥ దిలీప్ కుమార్, మీనాకుమారి
జీవన్, కుమ్ కుమ్.
అశోక్ హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥
మరియు రమేష్- నిజామాబాద్
విజయ టాకీస్- హన్నకొండ.
భగవాన్ దాస్ లక్ష్మీచంద్, సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
"రాక్ ఎన్ రోల్" నృత్యములతో ప్రేక్షకుల కవ్వించి నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.
ప్రభాత్ ఫిల్మ్స్
ఏక్ ఫూల్ - చార్ కాంటె
శా॥ సునీల్ దత్, వహీదా రెహమాన్,
ధుమల్; డేవిడ్,
రషీద్ ఖాన్ & జానీవాకర్.
★
దర్శకత్వం:
భప్పీసోని.
సంగీతం:
శంకర్ జైకిషన్.
లిబర్టి బషీర్ బాగ్.
ప్రకాష్ మంగల్ హాట్.
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30 మరియు 9-30.
రెండు థియేటర్లలోను రేపు 5 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30 మరియు 9-30 రాత్రి 12-30.
ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
తదుపరి మార్పు: ప్యారడైజ్- సికింద్రాబాద్.
—శ్రీ బాలాజీ పిక విడుదల.

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషను
ముషీరాబాద్ స్టోర్స్ వద్ద 12-3-61 ఆదివారం ఉ॥ 9-00 గం॥
వేలం అమ్మకము

వేలాది రకముల పైర్లు 900×20, 825×20 సైజులవి, ఫ్లాప్స్, ట్యూబులు, ఖాళీపీపాలు, ఉపయోగించబడిన ఇంజన్ ఆయిల్, బ్యాటరీస్ స్క్రాప్, 6×12 వోల్టు, అల్యూమినమ్ స్క్రాప్ టన్నులలో, బ్రాస్ మరియు అల్యూమినం బోరింగ్, పాత మోటారు భాగములు, బ్రేక్ డ్రమ్స్, వీల్స్ షాఫ్టు, జాజిచెక్కపొడి, రద్దీ కాగితము, గోనెసంచులు మున్నగు అనేకరకముల వస్తువులు.

8-3-1961 నుండి తనిఖీ.
జె. మూసా అండ్ సన్స్,
అక్షనీర్స్, దివాన్ దేవిడి, హైద్రాబాదు (ఆం ప్ర) ఫోన్ నెం: 5111.

10 వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్స్. సాంఘిక చిత్రము
బిందా (హిందీ)
ప్రభాత్- హైద్రాబాద్.
అలంకార్- సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.
శివరాత్రి సందర్భమున
రేపు అర్ధరాత్రి 1-30 గం॥
ప్రత్యేక ఆట.
(Bahar) —కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publication